కా వే రి చ రి త్ర ము

శ్రీరస్తు.

కావేరీచరిత్రము.

పీఠిక.

శా. శ్రీరాధామధురాధరాధికసుధాసేవాపరస్వాంతుఁడై
సారాచారత సొంపుమీరు శిఖిపింఛం బూని క్రేపల్లెలో
నా రామామణులెల్లఁ గన్గొనఁగ నాట్యం బాడు కృష్ణుండు సు
బ్బారాయాఖ్యుని వాడదేవకులజాం బాలించి రక్షించుతన్. ౧.

చ. కలువలరేనితోఁడు, గిరికన్యకసోడు, రతీశునమ్మ, త
మ్ముల నివసించుకొమ్మ, కడుముద్దులు గుల్కఁగఁ బాలవెల్లిలో
వెలసిన ముద్దరాలు, కటివేలుపు నా, లిలనేలుమేటి, య
క్కలుములబోటి, పేర్మిఁ గనుఁ గావుత మెప్పొడు సుబ్బరాయనిన్. ౨.

ఉ. కొండలరాచపూఁబొదర, సమంచితసత్వ, నటించుఁ దిల్లమై
యుండుటకో! కుచంబుల మహోన్నతియుం గతిసత్వమూనిపో
వండజయాన, నే గిరిశరాసనుఁడం జామియంచుఁ గేరుచున్
ఛండికఁ గోరుశంకరుఁ బజ్రముఁ బ్రోచుత సుబ్బరాయనిన్. ౩.

చ. వనితలఁ బారిఁ జిక్కమగవారుగలారని విందుఁగాని మి
మ్మునబలె వేషధారియగు పూరుషుఁ గన్గొని మోహమంటి వెం
టను బడువారిఁ గాన నెచటన్ భళిరా! నలరాయుఁడాయ నా
దని శివుఁ గేరుశాంకరి దయం గనుఁ గావుత సుబ్బరాయనిన్. ౪.

చ. పులుగుపలుమాయి నెక్కుదొర పొక్కిలి తామర నాల్గుమోముల
న్వెలసి కడాని బొజ్జఁగొని నిక్కము లోకమునందు జాగువా
మలవలె నిల్చి లోకముల మానుగఁ జేయు విరించి పేర్కఁ జే
ర్పడ్డు దయ సుబ్బరాయునిఁ జిరాయురుపేతునిఁ జేయుఁ గావుతన్. ౫.

సీ. పాలునీరేర్పఱుపఁజాలిన వెలిరెక్కపక్కి యేదేవత యెక్కిరింత
చక్కరమ్మెక్కియుఁ గ్రక్కిన చదువులపులుఁ గేపాలంతికిఁ బలుకుతోడఁ

వెన్నెలల్వెదజల్లు చిన్నిజాబిల్లి యేచెలియకుఁ బాపట చేఱుచుక్క
కలిగించు మగనిమేల్ నలుతలవాకిళ్లు మెచ్చునే సకియకు నచ్చుపట్టు
లట్టి సైకతసుశ్రోణి, నజునిరాణిఁ, బరమకళ్యాణి, ఘనవేణిఁ బద్మపాణి
సిద్ధనిశ్రేణి, నవితసచ్ఛ్రేణి, వాణి, వంచితాఖిల గీర్వాణివాణిఁ గొలుతు. ౬

సీ. పటికంపుఱాలడా లటమటింపఁగఁ జాలు నిద్దంపు తెలిమేని నిగ్గులెసఁగ
సూర్యచంద్రాగ్నుల సొంపొందు మూఁడేసి కనులదొవంచ మొగంబు లలరఁ
బాపట సుతనేపు చూపులే జాబిల్లి చేఱుచుక్కవలె వ్రేలి చెన్నుమీర
నైదైదుచేతుల నబ్జత్రిశూలాది పరికరంబులు మహా ప్రతిభఁ దెలుప
నెల్ల వేదములకుఁ గన్నతల్లియగుచు, నెన్న మూర్తిత్రయంబునకన్న నున్న
తముగ వర్తించి నిజభక్తసమితిఁ గాఁచు, నఖిల విద్యావిధాత్రి గాయత్రిఁ గొలుతు. ౭

చ. అరుణశరీరకాంతి దెస లంతరమింతయు లేక నిండుకోఁ
గరముల నాల్గిటంగశయుఁ గంజముఁ బుస్తక మక్షమాలయుం
బరఁగ శివాంకసంస్థయయి బాలికవైఖరి భక్తకోటులన్
సురుచిరలీల నేల్త్రిపురసుందరి డెందమునం దలంచెదన్. ౮

క. శాంతు, మునీంద్రస్వాంతని, శాంతున్, భక్తాంతరాయచయపరిశాంతున్
కాంతానంతనుతమహో, దంతు, న్మతిమంతు, నేకదంతుఁ, దలంతున్. ౯

క. తొలిదొల్త నెవని, రసనాం, చలమునఁ గవితావధూటిసమ్యఙ్నరీ
తుల నాట్యమాడె నక్కవి, తిలకున్ వాల్మీకిమౌనిఁ దిలకింతు మదిన్. ౧౦

క. ఆదిం బ్రోవగు నాలుగు, వేదంబులు నేరుపఱచి పిదపఁ బురాణా
ష్టాదశకం బొనరించిన, వేదవ్యాసుని నుతింతు విశ్రుతఫణితిన్. ౧౧

క. ఘనువాగను శాసను, ది, క్కన, నెఱ్ఱాప్రగడ, నాంధ్రకవితాజుని, నూ
తనదండి, సహజపండితు, వినుతింతుం బాండురంగవిభు, శ్రీనాథున్. ౧౨

ఆ. కావ్యశాస్త్రిగురుని ఘనునాగ లింగార్య, వర్యు, స్మార్తగురుని బ్రహ్మయజ్వ
పరము శ్రౌతగురుని వాజపేయాన్వయు, పాప సోమయాజిఁ బ్రస్తుతింతు. ౧౩

క. వినుతింతుఁ గవితగురువుల, ననంతు, నన్నయ, నధర్వణాచార్యుని, భీ
మన, రంగరాజుఁ దిమ్మఘు, నుని, దాతంబట్టు, గాకు నూర్యప్పకవిన్. ౧౪

సీ. పాపాంబికా ప్రియభర్తసర్వేశ్వర దైవజ్ఞుఁ డెవ్వాని తాతతాత
నరసాంబికా ప్రాణనాథ వేంకటసూరి తల్లజుఁ డెవ్వాని తాతతండ్రి

కామాంబికా ప్రియస్వామి సుబ్రహ్మణ్య తత్త్వజ్ఞుఁ డెవ్వాని తండ్రితండ్రి
వేంకట సుబ్బాంబ ప్రియుఁడు వేంకటసోమయాజి యెవ్వానిఁ గన్నట్టితండ్రి
అట్టి సీరామకృష్ణున కగ్రజుండు, శ్రోత్రి, నవధానవిద్యావిశారదుండు
గౌతమీ మహాత్మ్యాది సద్గ్రంథకర్త, గృతి విశదకీర్తి, శ్రీపాద-కృష్ణమూర్తి. ౧౫.

తే. ఆంధ్ర గీర్వాణభాషల నభ్యసించి, గురుకటాక్షంబునను నేర్చి కొలఁది నీశ్వ
రార్పణంబుగ నే త్రిసహస్రప్రబంధ, మల్లఁ బూనితి దయఁ జూడరయ్య కవులు. ౧౬.

చ. అరసియుఁ జేసెదం గృతిసహస్రమైనఁ బ్రమాద మదెంతవారికే
నిరవగుఁ గాన నిం దెచట నేని యొకానొక తప్పుగల్గినన్
నిరసనమాడినం దగదు నీతియకాదు కవీంద్రులార, నే
ర్పరి వడిగట్టినం బెఱుకుపానకమందున నల్కలుండవే. ౧౭.

క. భువిలక్షణవతియగు మ, త్కవితాకన్యకరసజ్ఞతతిమాత్రము మె
చ్చు వెలుఁగు నెడమాఁగల మదిఁ, దవులక గీతంబుజనరదా! తలపోయన్. ౧౮.

ఆ. కరుణ నస్మదీయ కవితార్ణవంబునఁ, దప్పునొప్పు నరసి తప్పువిడిచి
యొప్పులను నానుఁడో బుధవరులార, వినము విడిచి సుధను మెసవు కరణి. ౧౯.

మ. ప్రకటింపంబడు మంచిచెడ్డలనుచు న్వాగ్రచ్చి చర్చింప న
ట్లకలంకంబగు కబ్బముం గనుచు దోషాపాదనల్ సేయు న
క్కుకవుల్ గ్రొందఱు గల్గఁ బట్టి కవికిం గొల్లాటయౌఁ గీర్తి త
క్కుక నల్లాట నుపాహావకారులని వేడ్కం జూచెదన్ వారలన్. ౨౦.

వ. అని యిష్టదేవతాప్రార్థనాదికం బొనరించి మించినవేడ్క నొక్క మహాప్రబంధం
బొనరింపం దలంచియున్న యవసరంబున. ౨౧.

సీ. ఆసేతు సీతాచలావృతంబగు యశం బార్జించె నే దాతయన్వయంబు
దేశపాండ్యాలయి దేశంబులేలిన ప్రభువులే మంత్రీంద్రు వంశభవులు
వైదికాచారసంపత్తి సంస్తుత్యులై యిరవొందు సీతాఖ్యవరుని యింట
రాజసంస్థాన విరాజమానాభిఖ్యుఁడగు కృష్ణరాజే గుణాఢ్యుతండ్రి
అతఁడు పెంపొందు సూర్యనారాయణావ, రజుఁడు గ్రంథావలోకనరతుఁడు సుకవి
హితుఁడు నవనీతమృదుతర హృదయుఁడఖిల, మాన్యగుణపాళి సుబ్బాయమంత్రిమౌళి.

వ. అట్టి డొక్కనాఁడు భృత్యసహితుండై నిజమాన్యక్షేత్రంబు లరయం బయలువెడలి
గోదావరీమండలంబునందలి మా గ్రామంబున కరుగుదెంచి మాయింటన విడియించి
రాత్రి భోజనానంతరంబున సుఖాసీనుండై నావృత్తాంతంబంతయు నంతకుమున్న విన్న

వాఁడు గావున నన్ను రావించి మన్నించి చెంతం గూరుచుండంబెట్టుకొని వినయంబు
నం బొగడుచు నిట్లనియె. ౨౩.

చ. మును నినుఁ గూర్చి నీకవితయుం గురియించియు నీమహావధా
ననిపుణతం గురించియు ఘనంబుగఁ బెక్కుసభాస్థలంబులన్
వినివిని నీలసత్కృతులనేఁ బఠియించి పఠించిలో నినుం
గనుఁగొన సంభ్రమం పడి తగం జను దెంచితి నీదు చెంతకున్. ౨౪.

క. అవధానగతు లనేకము, లవు చాతుర్విద్యకవితమవు నీవశమై
కవిరాజ బిరుదమందఁగ, భువి నిప్పుడు నీక చెల్లుబో! కవిచంద్రా. ౨౫.

క. భావముకలిమి నతిరస, స్రావంబై నీదు కవిత ద్రాక్షాపాకం
బై విన రుచియించుఁ జుమీ, శ్రీవేంకటసోమయాజికృష్ణకవీంద్రా. ౨౬.

తే. తరుతటాకాది సప్తసంతతులలోన, ఖిలములేక ప్రశస్తిమైఁ జెలఁగునట్టి
యది కృతియకాన నొక కృతియ స్మదంకి, తంబుగాఁ జేయు మాశీఃపరంబుగాఁగ.

వ. అని సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలాంబరంబు లొసంగిన నంగీకారంబునం
బుచ్చుకొని ముదమంది ముందు మంగళాచరణంబుగా నస్మంత్రివరుని వంశావతారం
బభివర్ణించెద. ౨౭.

సీ. శ్రీరమణీమణీ జీవితేశ్వరునాభి సరసిజమే స్వామిజన్మభూమి
తలవాకిలుల మెల్లఁగలిగి లోకము లేలుతరళాక్షి యేవేల్పు ధర్మపత్ని
క్షీరనీరవిభాగమారసి చేసెడు పక్కియే దేవర యెక్కిరింత
దేవ మునీంద్ర దేదీప్యమా నిక్కంపుజగమే మహాత్ముని తగినటెంకి
అతఁడు నలువొందు శ్రీకాయజాగ్రజుండు, బ్రదుకు పొద్దులనుదిటిపై వ్రాయువేల్పు
వేల్పులకుఁ బెద్ద వెలిదమ్మి వెలుఁగుమేటి, పలుకుతోఁడు దొసఁగుగాలి చిలువ, నలువ.

శా. ధన్యాత్ముండగు నప్పితామహునకుం దర్కించుమాత్రంబునన్
సన్యస్తాఖిల దోషుఁ డూర్జితయశస్సంపాదకుండున్ జగ
న్మాన్యుం డీశ్వరభక్తి తత్పరుఁడు శ్రీమౌద్గల్యనాముండు లో
కాన్యుం డొప్పు మునీశ్వరుండు ఘనుఁడై యాలోమనఃపుత్త్రుఁడై. 30.

తే. ఆ మునీంద్రునిగోత్ర రత్నాకరమున, లచ్చితోఁబుట్టువులు సత్కళానిధులు వి
బుధులు సర్వజ్ఞమౌళులు పూర్ణయశులు, వెలసి పెక్కండ్రు ద్విజరాజులలరి యుర్వి. ౩౧.

చ. ధరణి సమానవృత్తులముదంపడు బ్రాహ్మణులెల్లఁ గారణాం
తరమున మాటిరెన్న ద్వివిధంబుగ నందునఁ బెక్కు రొప్పి నా

ధరతరవైదికంబున నియోగమునం దగి రాఱు వేలుభూ
సురులది గాన నత్తెగకుఁ జొప్పడెఁ బేరవుడాఱు వేలువాన్. 3౨.

తే. అల్లమాద్గల్యగోత్రజులందుఁ గొంద, ఱాఱు వేల నియోగులయందుఁ గలసి
యోడయాడురేవునను మున్నుంటఁ జేసి, యోడరేవువారను పేరనొప్పుచుండ్రు. 33.

క. ఆలయోడ రేవుకులభవు, లలఘు గుణాన్వితులు శంకరారాధన చి
త్తులు భూరిదానకల్పు, ద్రుములు సత్యపరాయణులు విధూతాఘచయుల్. 3౪.

తే. వారిలోపలఁ బెక్కంద్రు వరుసఁ జనిన, యవలసోమమంత్రి యనంగనయ్యె నొక్కఁ
డతఁడు బాల్యమునం దొకయాపగా ప్రవాహమందునఁ బడె దైవవశముఁ జేసి.

క. ఇట్టులు వెల్లువలోఁ బడి, కొట్టుకొనుచు పోవువానిఁ గూనను గని యా
పట్టునఁ దపస్వియొక్కఁడు, గట్టునకుం గొంచువచ్చెఁ గరుణాళుండై. 3౬.

వ. ఇట్లు కొనితెచ్చి తనయుటజంబునం బెట్టికొని పెంచి పెద్దవానిం గావించి కులకర్తం
జేసి తాను గులగురుం డయ్యె. అదిమొదలాకులంబు వారు ప్రబోధానందతీర్థస్వామి
యను నాపరమహంస పీటికనిం గొలుచుచుందురు. ఆ సోమమంత్రి కవ్వలఁ గొంద
ఱమాత్యశేఖరుల యనంతరంబ. 3౭.

తే. ధైర్యఖని కృష్ణయాఖ్యుఁ డవార్యశౌర్య, ధుర్యుఁ డర్థార్థికల్పకంబార్య నుతుఁడు
సకల సత్కవీశ్వరలోక సన్నుతుండు, వెలసి పేరు ప్రతిష్ఠయుఁ జెలఁగఁ బరఁగె.

ఆ. అతఁడు బాపనమ్మయను సతీతిలకంబు, నందుఁ గనియె సీతనాఖ్యపుత్త్రి
యుగముఁ జెలమయాఖ్యు నొకనిఁ ద్రిమూర్తుల, నత్రిమానికన్న యట్లమున్ను. 3౯.

క. అందుఁ జెలమయాఖ్యుఁడు జను, లందఱు వినుతింప శాశ్వతైశ్వర్యములం
బొంది యనఘ ఘనుఁడై తగెఁ, బొందుగ శ్రీపసలపూడిపురవరమందున్. ౪౦.

సీ. తన ధనద్రవ్యమంత ధర్మకార్యంబులయందు నేకాని వెచ్చించు లేదు
తనయసత్త్వంబంత మునిప్రాణరక్షణమందు నేకాని వెచ్చించు లేదు
తనయసహాయ్యంబంతయును బాపకర్ములయందు నేకాని వెచ్చించు లేదు
తనదూషణంబంతయును బురోభాగులయందు నేకాని వెచ్చించు లేదు
తన దురాలోచనంబంత తద్దయుఁ బర, దారగమనం బొనర్చెడు క్రూరజనుల
యందు నేకానిమఱియును వెచ్చించులేదు, సాఁగఁబొగడొంది చెలమయనాముఁడతఁడు.

చ. అరయధనాఢ్యుఁడౌ చెలమయాహ్వయుఁడు త్తరుఁ దచ్చమాంబయన్
గరితఁ గులాంగనామణిగఁ గైకొని వేంకటరాయఁ గృష్ణయు

స్వరమతి సుబ్బరాయుని ఘనంబగు వేడుకఁగూర్చు మువ్వురన్
వరసుతులం గనెం గవులు వర్ణనచేసెడు వైభవంబునన్. ౪౨.

ఆ. అల్ల సోదరత్రయంబు త్రేతాగ్నులు, నాత్రిమూర్తులనఁ ద్రినేత్రములనఁ
ద్రిభువనంబులనఁగఁ ద్రిగుణమ్ములనఁగఁ ద్రి, సంధ్యలనఁగ జగతి వినుతిఁ గోనియె. ౪౩.

క. ఆమువ్వురు మంత్రివరుల, లోమహిమంగృష్ణరాజలోకోత్తర స
న్నాముఁడు సన్నుతసుగుణ, స్తోమఁడు దనరారు సుకవిశుభవర్ణితుఁడై. ౪౪.

సీ. ఎవ్వాని దాతృత్వమిలలోనశిబికర్ణముఖ్యుల కీర్తినిఁ బుడికికొనియె
నెవ్వాని ధైర్యంబు హిమశైలభర్తతో నెదిరించి లోకమం దెనకమునఁగు
నెవ్వాని గాంభీర్యమెన్నఁ బారావారములఁ గలగించి పెంపును వహించు
నెవ్వాని శేముషి యింద్రాది సురగురువరునితో నెదిరించి పరఁగుచుండు
నతఁడు నలువొందు వాడరేవన్వవాయ, కలశసాగరపూర్ణ రాకానిశాక
రుండు, పరమపావన విగ్రహుండు, చలమ, యాత్మజుఁడు, చినకృష్ణరాజాహ్వయుండు.

సీ. ధరదధీచిని దాతదాతయంటయె కాని దొమ్మింద్రునకు నీయ నింతడొంకె
ధైర్యంబునను హిమధరము నెన్నెదెకాని విఱిగి నీరగు భావమెఱుఁగనయ్యె
గాంభీర్యమున నొప్పఁ గలశాబ్ధియనెకాని మున్నీటి కమ్మాట పొసఁగియున్నె
మతిచమత్కృతి బృహస్పతి నెన్ననోఁ గాని చెడిపె పెండ్లాముచేఁ జెడి మొఱపడె
గాన నొక్కొకగుణమందు ఘనతఁ గాంచి, యుండు వారికైనఁ గొఱంతలుండుఁగాని
సకలసద్గుణములను బ్రశక్తిగాంచి, కొమరు మిగులు కృష్ణున కెందుఁ గొఱత లేదు

క. ఆతనికిం జాయామణి, యై తగ వేంకటరమణమయనెడు పరమసా
ధ్వీతిలకమలికలోచనుఁ, జేతోమోదమునఁ జేరు చెలియబుధుడుగన్. ౪౭.

సీ. చాపలంబునఁ బెర జనుఁ జేర నొల్లని మంగళదేవి యీమంగళాంగి
బలురాగయై నోళ్లఁ బడి రచ్చలెక్కని మంజులవాణి యీమంజువాణి
మగనిసామేను వ్రేఁకెగి గద్దరింపని మృగరాజగమన యీమృగధరాక్షి
పాటిఁ జెప్పినఁ గాని మాటాడఁ దలఁపని విబుధేంద్రదేవి యీవిబుధదేవి
అనుచు నెల్లరుఁ గొనియాడఁ బ్రాణనాథు, నెదవసించియు వాక్ష్రాన మెలమిఁగొనియుఁ
గలసియును ననువర్తనముల నిలిచియుఁ, గొలుచు వేంకటరమణాంబ, గుణకదంబ.

మ. అలశ్రీకృష్ణమరాజమంత్రిరమణాంబాబ్జాక్షి సుద్వాహమై
జలధిప్రోద్భవఁ గూడిమాడి సుఖతన్ జానొందు కృష్ణుండు నాఁ

తెలుఁగం గోర్కులు గాంచెఁ బుత్త్రియుగముల్ శ్రీసూర్యనారాయణుల్
విలసత్కాయుని సుబ్బరాయుని జగద్విఖ్యాతి సంధిల్లఁగన్. ౪౯.

వ. మఱియు నావాడరేవు చినకృష్ణమరాజమంత్రిరత్నంబా వేంకటరమణాంబాసతీరత్నం
బునందు, రత్నమ, అచ్చమ, అమ్మన, వేంకమ, శేషమ, బాలాత్రిపురసుందరి, సూరమ,
అను పుత్త్రికారత్నంబులనుం గాంచి తనుగని పాడిపంటలం బరఁగు సిరితోఁ దులఁ
దూఁగుచుం గులకర్తయై దేవేంద్రవైభవంబునం దేజరిల్లె ఆ స్త్రీపురుషసంతానం
బాయురారోగ్యైశ్వర్య పుత్త్రపౌత్త్రాభివృద్ధిం బరఁగుచు నాచంద్రతారార్కస్థాయి
యగుఁ గాతమందు. ౫౦.

స్రగ్విణి. సూర్యనారాయణస్తోత్రపారాయణుం
డార్యపూజారతుండర్థిరాశ్రయుఁడై
శ్వర్యదేవేంద్రుఁడాశ్చర్యధీసాంద్రుఁడా
సూర్యనారాయణక్షోణిదేవుండగున్.

చ. అతఁడు విభాకరుండు తమమాఁతయడంచి వెలుంగు మిత్త్రుఁడై
యితఁడు ప్రభాకరుండు తనుమంతయడంచి వెలంగు మిత్త్రుఁడై
యతఁ డితఁ డొండొరుల్ ప్రతిపనందిన సూర్యులు పోల్పవారి యు
న్నతి నుతియింప శక్యమగునా! మనుఁ బోటి కవీంద్రకోటికిన్. ౫౨.

ఆ. సూర్యతేజుఁడల్ల సూర్యనారాయణ, మూర్తికవరజుండు, కీర్తనీయ
పుణ్యమూర్తికృష్ణమూర్తిమిత్త్రుండొప్పు, రాజమాన్యసుబ్బరాయమంత్రి. ౫౩.

సీ. ఎవ్వాని నోటిలో నెపుడు సరస్వతి నాట్యంబు లాడెడు నలువుమీర
నెవ్వాని బొజ్జలో నిమిడి సద్గుణజాల మావాసమొనరించు ననుదినంబు
నెవ్వాని చేతిలో నెల్లకాలంబును దాతృత్వము వసించి ఖ్యాతిగాంచు
నెవ్వాని కన్నుల నిరవొందు నితరుల సిరిఁజూచి తగసంతసించు గుణము
అతఁడు నలువొందు నభినవప్రౌఢభృతి మృదుతర, విమల నవనీత సమచిత్తుఁ, డమరగురుస
మానసమధికమతి, యభిమాన, ఘనుఁడు, రాజరాజమాన్యుఁడు సుబ్బరాయమంత్రి.

క. క్షితి సుకలుండగు నాతం, డతులిత కరుణాసముద్రుఁడని యెల్లరకున్
సతతము విదితవిషయమా, వితమేనన విన్నదాని వినిపించుటయే. ౫౫.

సీ. ఎంతకాలంబు దిగ్దంతిసంతతి మోడఁ దిరమై వసుంధర బరఁగుచుండు
నెంతకాలంబు తారేశదినేశాది ముఖ్యగ్రహంబులు మొనయుచుండు

నెంతకాలము ప్రజాసృష్టిచేయుచుఁ బరమేష్ఠి నిశ్చలతమై మెలఁగుచుండు
నెంతకాలంబు దేవేంద్రాది దేవతావారంబు నిచ్చమై వరలుచుండు
అంతకాలంబు వాడరేవన్వవాయ, సుబ్బరాయుఁడు సత్కవిస్తోమ గేయుఁ
డాయురారోగ్య పుత్త్రపౌత్త్రాభివృద్ధిఁ, దనరుచుండెడుఁ గాత భూతలమునందు.

షష్ఠ్యంతములు.

క. ఏతాదృగ్వైభవ వి, ఖ్యాతమహీసురవరాన్వయారాకా
సీతఘృణికి, రమణాంబా, పూతోదరశుక్తిసక్తముక్తామణికిన్. ౫౭

క. పౌత్త్రునకుం జినకృష్ణను, పుత్త్రునకున్ సర్వదేశబుధమిత్త్రునకున్
సూత్రజ్ఞానవినిర్జిత, శత్త్రునకున్ సూరివినుతచారిత్త్రునకున్. ౫౮

క. ధీరజనవిధేయునకున్, ప్రారంభితదానవిజిత రాధేయునకున్
సారాంచితకాయునకు న, శ్రీరాజద్వాడరేవుసుబ్రాయునకున్. ౫౯

వ. అభ్యుదయపరంపరాభివృద్ధి యగునట్లీకావేరీచరిత్రం బాశీఃపూర్వముగ కృతిగా నొసఁ
గఁబడి సఫలీకరింపఁబడియె. ౬౦

శ్రీ

కావేరీచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీయుక్తైవియునాద్యనైప్రకృతి తంజేరం ద్రిమూర్త్యాత్మకుం
డై యీరేడు జగంబులం గలిగి నిజప్రాప్తిం ప్రజాలోదనో
పాయప్రక్రియఁ బెంచఁ ద్రుంచఁ గలిగింపన్ గర్తయై సర్వత
స్స్వాఖ్యాతత్తేజమున న్బ్రకాశిలెడు నా సర్వేశ్వరుం గొల్చెదన్. ౧.

కథాప్రారంభము.

అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన కావేరీచరిత్రంబను మహాపురాణంబునకుం గథాక్రమం బెట్టిదనిన; నైమిశారణ్యపుణ్యక్షేత్రనివాసులగు శౌనకాది మహర్షులు హర్షోత్కర్షంబున ద్వాదశవార్షికోత్తమసత్రయాగంబున సమాసీనులై యుండఁగ సూతునర్చించి, తన్ముఖంబున గంగామాహాత్మ్యముఖ్యానేకానవద్యపురాతన పురాణేతిహాసంబుల నాకర్ణించుచు, నొక్కనాఁడు కావేరీమాహాత్మ్యశ్రవణకుతూహలాయత్తచిత్తులై విన్నవించిన నక్కథయందు స్కాందపురాణంబునం బ్రబలి, యుమామహేశ్వరసంవాదాత్మకంబై, కలికలుషనాశనంబై, భుక్తిముక్తిప్రదాయకంబగు నక్కథ యిట్లని చెప్పందొడంగె. ౨.

శ్రీరమణీయమై సుగతిఁ జేర్పఁగఁ జేర్పడుమంచిదారి, పా
పాపుల మొక్కుమారి, పరమామలసహ్యకుమారి, సింధుదే
వేరి, సమాత్తశౌరి, జనవిశ్రుతనిర్మలపుణ్యవారి, కా
వేరి, వసుంధరం బొలుచు వేగతులం గవివర్ణనీయమై. ౩.

గంగ, గౌతమి, యమున, సరయువు, గండకి, నర్మద, తుంగభద్ర, కృష్ణవేణి, యఘనాశని, వేత్రవతి, చంద్రభాగ, కపిల, తాపిని, దేవ, సుప్రభ, సీత, తామ్రపర్ణి, మలాపహ, హేమావతి, వేగవతి, వరణ, ఫల్గుని, యసి, లోనగు పాపాపహంబులగు నదులన్నియు నీకావేరీనదికి సరిరావనిన, సంశయాయత్తచిత్తులై మునిసత్తము లిట్లనిరి. ౪.

చ. నదులకు నెల్ల మేటియయి నల్వగుగంగయటంచు నెంచి ము
న్విదితముగాఁగ నీసురఁడు నీవునుఁ జెప్పఁగ వింటి మిష్టహా!
యిదియధికంబటంచనుటయెట్టిది? యియ్యెడసందియంబు మా
మదులను బుట్టెదాని నెటు మాన్పెదొ మాన్పవె సూత! నావుడున్. ౫.
తే. రౌమహర్షణి యిట్లను నోమునీంద్రు । లార, మీసంశయచ్ఛేదకారణం, బు
మామహేశ్వరసంవాద, మామయాప । హము, పురాతనమితిహాసమలరు వినుడి.
మ. మునుఁ గైలాసనగంబునందమరసంపూజ్యున్, దయాప్రాజ్యుని,
న్వినతాజున్, ధ్రుతరాజు, రాజితతనున్, సింహాసనాసీనునిన్
సనకాద్యుత్తమసేవ్యమాను, శివునిన్, వామాంకపీఠస్థయై
కని కేల్మోడిచి, సర్వమంగళయనుం గౌతూహలం బొప్పఁగన్. ౬.

పార్వతీపర్వమేశ్వరసంవాదము.

క. విననిచ్చవచ్చె శంకర, వినిపింపు కవేరజానువృత్తాంతంబున్
ఘనతీర్థవైభవంబుల, ననవుడు నతఁడిట్టులనియె నతికుతుకమునన్. ౭.
వ. దేవీ, కావేరీమాహాత్మ్యం బత్యంతపాపాపహంబు చెప్పెద దత్తావధానవై యా
కర్ణింపుము. ౮.
సీ. కలదవాగ్దిగ్భూమితలమున దివికండ సహ్యమనే పేరఁటఁ జెనెడుకొండ
వఱలుఁ దచ్ఛృంగంబు వరబ్రహ్మగిరినాఁగ బ్రహ్మర్షిలేద్వారు ప్రబలియుంటఁ
బొలుచునగ్గిరిపార్శ్వమున యంబుఁ గావేరి మూర్తిత్రయాంచితపుణ్యవారి
కడఁగునచ్చటఁ గనకానది గడుఁ జేర్చికదలుఁ గావేరిసంగమముఁ గూర్చి
కడఁగునెచ్చట నానందకందుఁడగుచు, స్కందుఁడనురక్తి నెలుగొందు సంతతంబు
నానదులయంతరాళంబునందు స్కంద, వనమనఁగ నొక్క క్షేత్రంబు ఘనతరంబు. ౧౦.
తే. మనసుమారుని మెప్పించె ఘనతపంబు, నొనరిచి భగండుఁడని యెడు నొక్కమౌని
యచటఁ జేసినదింతయేనంతయగుచుఁ, బ్రబలునల స్కందశిష్యులవరు సగరిత. ౧౧.
వ. పూర్వాపరసముద్రగాములగు గంగాదిపుణ్యనదు లీకావేరీప్రభావంబున గతకల్మషలై
వర్ధిల్లుచున్నవనిన విని భవాని భవున కిట్లనియె. ౧౨.
ఉ. ఘనుఁడు భగీరథుండతఁ డఖండతపం బొనరింప ధాత్రికిం
జనిమునిశాపదగ్ధులగు సాగరులం దనరించి, పుణ్యముల్
జనులకు నించి, సర్వమునిసన్నుతయయ్యెనె సంగుగంగతోఁ
జను నెనమానముగ్గొలుప? శంకర! తక్కునలంతివాఁకలన్. ౧౩.

సీ. నివసించు నెచ్చట ద్రవరూపమున సర్వగతుఁడై జనార్దనుం డతులితముగ
దీపించు నెచ్చటఁ దీర్థరాజంబయి నట్టి ప్రయాగంబు నజునితోడ
వెలుగొందు నెచ్చట విశ్వేశ్వరాస్పదమై చచ్చువారికి మోక్షమిచ్చు కాశి
పోలుపొందు నెచ్చటఁ బుష్కరాదులు పుణ్యమైన తీర్థములు కోటానకోటు
లట్టి గంగానదికి సాటి యెట్టు వచ్చు, వరుణ కావేరియును సరస్వతియు యమున
లోనినదులెల్ల నలతులం జేసువింటి, సవసవగ మీరు వినిపింపఁ జంద్రమకుట. ౧౪.

ఇదియునుంగాక మున్ను మీరు నాకెఱింగించిన యర్థంబొండుం డె నది యెట్టిదనిన; సత్యలోకంబున హిరణ్యగర్భుని వామాంకస్థితయగు సరస్వతి గరువంబున సర్వశుభ లక్షణలక్షితయగు జాహ్నవిం దిరస్కరించుటయు నామె కోపంబు పురస్కరించుకొని, వైశారద్యంబున శారదం జూచి సోపాలంభనంబుగా నిట్లనియె. ౧౫.

గంగ సరస్వతిం దిరస్కరించుట.

విడుమి మనంబులోనవివేకము గర్వము సూసరస్వతీ!
చెడెదు హిరణ్యగర్భు నెడఁ జేరితి నంచును విఱ్ఱవీఁగకె
య్యెడకును నన్నుఁ జూఁచి కలహింపకు నాకును నీకు హెచ్చు కుం
దడరెడు స్త్రీలయందు నదులందు నముఖ్యవు నీవు చూడఁగన్. ౧౬.

కోమలి! నేను మేశ్వరునకుం గడుఁగూరుచుదాన, వాకలం
గోమలులంగడుం దనరు కోమలదేహ, యశోవిరాజితన్,
భూమి సమస్తధస్థలముఁ బూర్ణధనం బిడి పుణ్యలోకముల్
ప్రేమనొసంగు దాన ననుఁ బేర్కొనఁగాఁ దగ నీవు పొమ్మిఁకన్. ౧౭.

సతి, యాత్మస్తుతి యలిగ, ర్హితమగుఁగా వున వచింప నెగ్గగుటనుయూ
నితిఁగా ని నాకుఁ జాలిన, సతి యొక్కతి జగము నందుఁ జను నే? చెపుమా. ౧౮.

ఎఱుఁగమె నిన్ను మున్ను గుణహీనత మానిసిఁ గూడి మాడుటల్?
చుఱచుఱమందుఁ గోపమునఁ జూఁచి విరించి శపించె నందునన్
దెఱలయశంబు దృశ్యవు నదృశ్యవునై నది వై చెలంగవే?
మఱచితె పూర్వవృత్తమును? మానిని! సిగ్గది యెందుఁ బోయెనే? ౧౯.

మగఁడు చతుర్ముఖుండను చుమాను మదన్న రుపంబు సంపదన్
దగుమగవాడు కాముడు నదాదుల నేనియుఁ బత్నులట్లయిం
బగు నెడ వేడిఁ జూడ్డ రోశప్పడుఁ బత్నుల నేనిదాదుల
త్లగఱఁగ నింపువిడెద రిజేమియు నీమది నెంచి చూడవూ? ౨౦.

మ. పురుషుల్ కృత్రిమబద్ధసఖ్యులుమనంబుం జూఁచిమాటాఁడరె
త్తఱిఁ గాపట్యముతోడలేనిదయలందర్శించుచున్వేఁడిక
క్కుఱితుల్దీరినవెన్కవారువిదలన్గోరంతయుండల్పరీ
గరువంబింతటిదానికింతతగునే? కాంతా! విచారింపవే? ౨౧.

తే. లాలనముచేసి కాంతలనోలిఁగూడి, తారవిడుతురు నిమిషమాత్రంబులోన
నన్యకాంతలఁగోరెదరవనియందు, నమ్మరాదమ్మ! మగవారినైజగుణము. ౨౨.

వ. అని దూఱనాడి యనుగ్రహంబున. ౨౩

చ. కినుకకుమాఱు నాకుఁగలిగెందయనీపయి, నేను సర్వపూ
జ్యను, గిరిశోత్తమాంగకలితాశ్రయ, నాశ్రితభక్తలోకహృ
ద్వనరుహసంకటాపహ, నివారితకల్మష, లోకపావనీ
జనని, సందియంపడకనన్నిదవేఁడువరంబులిచ్చెదన్. ౨౪.

వ. అనిన గంగమాటలువిని తేటమోమువడి సరస్వతి పితామహుని దిక్కు మొగంబై యిట్లనియె. ౨౫.

ఉ. వింటివె? ప్రాణనాథ యిదె, వేయుఁదెఱంగులఁబొంగిగంగనన్
గెంటసమాఁడెనీయెదుట నిండినయీసభలోననెల్లఱున్
గంటకమావహించివినఁగా వినినీవునదేమొ మౌనమి
ట్లంటఁగనూరకుంటివిదిన్యాయమె? నాయెడనెగ్గుదోఁచెనే? ౨౬.

చ. అనుడుఁజతుర్ముఖుండనునహో! సుర? దీర్ఘికయింతయొప్పునే?
తనుఁదెగనాఁడునీకువరదానముసేయఁగనుండెనద్దిరా!
మనముననెన్నినీనదికిమాఱుగనేరులుగిరులొప్పునే?
వనితరో! సిగ్గువో వరము వారక కోరు శుభప్రదంబుగన్. ౨౭.

వ. అనిన నాపె కోపలజ్జాకులచిత్తయై మగనిందెగడి, కొలువుకూటంబుఁదొలఁగవిడిచి తానెట కేనియుం బోయెనని వింటి. దీనంజేసి నదీశ్రేష్ఠయగు సరస్వతికన్న గంగ ఘనంబని తేలుచున్నయది. దాని కాకావేరియెట్లుసరివచ్చుంజెప్పుఁడనిన నప్పరమే రుం డిట్లనియె. ౨౮.

తే. ముదితరో, సరస్వత్యాదినదులకెల్ల, గంగశ్రేష్ఠంబునతభక్తకల్పకంబు
దానికెనయైననదియొండుధరణిలేదు, పట్టియాలోచనముసేయఁబనియులేదు. ౨౯.

వ. అది యట్లుండనిమ్మాయాదిమాయయగు కావేరి లోకనాథప్రార్థితయై యతనికిఁ బుత్రిత్వంబును, మదంశసంభూతుండగు నగస్త్యునకుఁ బత్నీత్వంబునుం బొందె. శ్రీర

రావారమధ్యంబునందుంబలె శ్రీరంగశాయియందుం బొందుగ నధివసించు. మదీయ దివ్యలింగచిహ్నితంబులగు పరమక్షేత్రంబులును బ్రిపుష్కరాదులు తీర్థంబు లుభయ తీరంబుల ననేకశతసహస్రంబులు దేదీప్యమానంబులగుం గావునం గవేరతనయ సర్వోత్కృష్టయని, నిస్సంశయంబుగం గొనియాడంబడునని వెండియు. ౩౦.

దేవీ, నానుడివమ్ము సత్యము విధాతృబ్రహ్మ విష్ణ్వాదిస
ద్దేవౌఘంబున నేను, శ్రీప్రముఖసద్భక్తిసమూహంబునం
దీవుం జాహ్నవిలోనిదివ్యనదులన్ వీక్షించి పోలింపంగాం
గావేరీనది యొప్పలేదు పనిసల్కం తేనిం జర్చింపఁగన్. ౩౧.

అనవిని సంతసించి, జగదంబ త్రిలోచనుం జూచి, బద్ధస
న్మునిజనమైన స్కందవనము న్మరి సహ్యము ద్రష్టుకామనై
వినయముం జూపశంభుం డనవి సపర్యారసమావహిల్లన
ట్లనెయని పార్వతీసహితుండై చనం గామతిం జేసినంతటన్. ౩౨.

పార్వతీపరమేశ్వరులు సహ్యాద్రికినచ్చుట.

శ్వేతచ్ఛత్రము పట్టె శౌరి, విధియున్వింజామరల్ వీచెసం
ప్రీతుండై పురుహూతుండాభరణము ల్విట్టె న్మునుల్వేడం బెన్
భూతంబుల్దనచుట్టువారవృషభంబుం గాంత తోనెక్కియా
భూతేశుండు ప్రయాణమయ్యెం గోడుకుల్ మ్రోలం బ్రవర్తింపఁగన్. ౩౩.

ఇట్లఖండవైభవంబునం బయనంబై కదలి, శంకరుండు సహ్యాద్రికరిగి, యట నొక యశోకతరుపార్శ్వంబున నానందీశ్వరు నవరోహణంబు చేసి, పార్వతికప్పరమేశ్వరుం డప్పర్వతవిశేషంబులం గరాంగుళీసంజ్ఞం జూపుచు నిట్లనియె. ౩౪.

ఇదిమదీయము పుణ్యపదము క్షీదముమూలస్థానమీక్షింతె ! లలన, నీవు
ఇదిస్కందవనమిందుం బాదలు స్కందుండు పుణ్యప్రదుం డీక్షింతె ! యువతి, నీవు
ఇది యగస్త్యాశ్రమ మిది శ్రీభగండేశము త్తమమీక్షింతె ! యువిదనీవు
ఇది తక్షకవనంబు నిది యుప్రేతారణ్యమనవొప్పనీక్షింతె ? వనితనీవు
ఇది హంతాశనపర్వతమిది యేకవక, యిది యొసప్తర్షిజనపదమిది యొ సహ్య
నిర్ఝరి కావేరి యిది కవేరేష్టభూమి, యిది యొబ్రహ్మాద్రి వీక్షింతె ! సుదతి, నీవు. ౩౫.

అని మఱియు ననేక పుణ్యాశ్రమంబులం జూపి, కావేరీమాహాత్మ్యం బభివర్ణించుచు వెండియు. ౩౬.

శా. కాంతా, సహ్యనగంబునుండిడిగునికావేరివీక్షింతె? శ్రీ
కాంతుండింపుననాణిముత్తెములతోఁగట్టంబ్రకాశించుపే
రింతెంతౌనురమందుఁదాల్చెననఁగానిప్పట్టునందోఁచినా
కెంతోసంతసమయ్యెనుల్లమునసీకెట్లొప్పెనో? చెప్పుమా? ౩౭.

చ. అవవుడునార్యయిట్లనియెనార్య, గిరీంద్రముచుట్టిపాఱునీ
ధునిగననయ్యెభూవనితతోరఁపునీలముమధ్యఁజేర్చికూ
ర్చిననునుసోగహారమునుఁజెలువ్వనిచిత్తముపల్లవింపఁజే
యనుధరియించెనో? యనెడునట్టివిధంబుననయ్యెనియ్యెడన్. ౩౮.

వ. అనంతరంబ శంకరుండు. ౩౯.

తే. కలికి, కావేరితోఁగనకాస్రవంతి, కలసినట్టిచోఁదీర్థంబుగలిగెదివ్య
మల్లగంగయుయమునయునదుకుచోటి, కన్నశతకోటిగుణపుణ్యమెన్నఁనిడుచు. ౪౦.

క. ఇలలోస్కందవనంబున, కలరెభగండప్రదేశమనుపేరిపుడో
జలరుహగంధీ, వినుమీ, స్థలమునసీరాముఁవాఁడుసద్గతినడయున్. ౪౧.

వ. అనినం బార్వతి యిట్లనియె నోప్రాణేశ్వరా! స్కందవనంబునకు భగండక్షేత్రమను పేరెట్లుత్పన్నంబయ్యె? కావేరి యెవ్వనికూఁతు? ఎవ్వనిదేవేరి? యేల నిచ్చటికి విచ్చె? కనకానదీవిధంబెట్టియది? యదియంతయు సవిస్తారంబుగా నెఱింగించుమనిన నష్టహాత్ముండు. ౪౨.

భగండక్షేత్ర వృత్తాంతము.

చ. కలఁడుభగండుడన్మునిశిఖామణి, ధర్మపరాయణుండు, ని
శ్చలమతిపూర్ణుఁడుం, బరమశాంతుఁడు, భూతహితుండు, సత్యవా
క్కలితుఁడు, నైష్ఠికుండు, గతకాముఁడు. ధర్మరతుండు, వేదపు
ష్కలుఁ, డనమాయుఁడు, స్వజనసమ్మతుఁ, డొక్కఁడుమున్వసుంధరన్. ౪౩.

క. ధాత్రీగ్రామాధిపుహరి, ధాత్రీసురుఁడతఁడుగొల్చితగవిజ్ఞాన
క్షేత్రంబనుస్తోత్రంబుల, ధాత్రీస్థలిఁబేరుపొందితద్దయుఁదనరన్. ౪౪.

వ. అంతనతండు కొంతకాలంబున కీస్కందవనంబున కఱుగుదెంచి, దృఢవ్రతుండై, చి[illegible] కాలంబు తీవ్రతపంబొనరించె. అత్తపంబునకు నమందానందకందళిత హృదయార[illegible] యుండై, స్కందుండనుగ్రహించి, తదనుమతిం దనపవనంబతనికొసంగ, నదిమొదలు మునులాబాహుళేయారణ్యంబునకు భగండక్షేత్రంబను పేరంకించి, సంకీర్తనంబుగా[illegible]

చిరి. భగండుండును గుమారానుగ్రహంబున గతకల్మషుండై, యిటశివలింగప్రతిష్ఠ గావించి, ప్రవర్తించె. ఎప్పటికి నే నిందు నింద్రాది బృందారకబృందంబులతో నివసించియుందు. ఇందువదనా, సర్వపుణ్యఫలప్రదంబగు నీక్షేత్రంబు మదీయంబింకఁ గావేరీవృత్తాంబు వినుమని వెండియును. ౪౫.

కావేరీవృత్తాంతము.

తే. ధరణిమున్ను కవేరుఁ డనుతపసియొకఁడు, సర్వశాస్త్రార్థకుశలుండు, సర్వభూత
హితరతుండు, మహాసురుఁ, డిష్టబుద్ధి, పరగుఁబ్రౌరబ్ధమునననపత్యుఁడగుచు. ౪౬.

ఉ. ఆతఁడపత్యకాంక్ష మెయి నాలినిఁగూడి, యొకానొకప్డువి
ఖ్యాతయశంబు సహ్యగిరికగ్మలివచ్చి, మహాతపంబొగిన్
ధాతగురించి నిశ్చలమనంబున దుష్కరదీక్షఁబూని, యు
త్యాతతదివ్యవత్సరసహస్రము లేఁగనొనర్చె నెంతయున్. ౪౭.

వ. ఇట్లేకాగ్రమానసంబున నత్యుగ్రతపంబు గావించునప్పుడు. ౪౮.

మ. ధరగంపించెఁబయోనిధుల్గలఁగెఁబాతాళంబు భేదిల్లె ది
క్కరులున్ స్రుగ్గనసంతుఁడున్ బడియుఁదిక్కుల్ రాలె భూమీధ్రముల్
దిరిగెన్ విష్ణుపదంబు పేలిపగిలె స్వేవెల్లు రే నెల్లనుం
దిరమేవంగతి దప్పి రెల్ల కడలన్ దీపించెఁ బెంబేలకటుల్. ౪౯.

శా. లోకాలోకవసుంధరాంబరములన్ లోకాళిగర్గోలుగాఁ
జీకాకుంబడ నెట్టికేలకు బుధిశ్రేష్ఠుల్సురశ్రేష్ఠులున్
ఏకీభూతమనస్కులై శరణమంచేతెంచి సత్యంబునన్
లోకేశుంగని మ్రొక్కియిట్లనిరి పల్కుల్ దొట్రిలన్ దీనులై. ౫౦.

మ. పరమేష్ఠీ, పరమేష్టిసృష్టికో అకింపారం గవేరుండుని
ర్భరనిష్ఠం దతమానిమాని నియుఁదాబ్రహ్మాద్రిబ్రహ్మాద్రినాఁ
ధిరుఁడై భీకరుఁడయ్యెనయ్యరయ! తదుద్రేకాగ్ని నిద్రాణమై
మఱిగెన్ గోమఱిగెన్ జగంబులవిరోధుమందిక్కనీ వేసుమీ. ౫౧.

వ. అని విన్నవించిన నాపన్నశరణ్యుం డన్నలువనిలువక నిఖిలసురగణపరివృతుండై మహామ్నాయయ గులోపాముద్రన్ వెంటఁబెట్టుకొని కదలి, కవేరునికడంబొడసూపి. ‹‹యిట్లధిక తపంబేల నధికరింతి పేను ప్రసన్నుండనైతి; నీకేమికావలయు నడుగు›› మనివ నక్కవేరుండిట్లనియె. ౫౨.

క. అనపత్యుఁడనగు నాకుం, దనయుని నొక్కని నొసంగితత్రిగి పంపెయీ
ఘనదుఃఖమనుడుపంచనఁ, గొనిచతురాననుఁడుపల్కెఁ గులుకఁ మొగి ముల౯. ౫౩.

తే. జగతిననపత్యుఁడైతివిసంచితమున, దానివిడనాడఁజాలు నేదైవమైన
ననుభవింపకతీరదేదైనఁగాని, కాననీకింకఁబుత్రులుగలుగఁబోరు. ౫౪.

వ. అయిన నీకొక్కయుపాయంబు సెప్పెద వినుము. «బ్రాహ్మణోత్తమా, ఇది మన్మానస పుత్రియగు కన్యారత్నము, లోపాముద్రయనునది, యొసంగెదం దీనిననపత్య దోష హరణార్థంబు కొమరెఁగాఁ గ్రహింపు»మని యాపెం జూపి యంగీకారంబు విన్న వించిన యాగృహమేథి కర్పించి, «సర్వలోకహితరతనై నదీరూపంబునం బ్రవర్తింపు» మనెడులోపాముద్ర కవ్వరంబనుగ్రహించి, చతుర్ముఖుండు సత్యలోకంబునకుంజనియె నంతఁగవేరుండునయ్యమ్మంగాంచి యిట్లని ప్రార్థించె. ౫౫.

క. జయసర్వజగజ్జననం, చయసంచితఘోరపాపసంహారిణి హే
ప్రియభక్తజనావనని, శ్చయదీక్షే, రక్షమాంలసన్మునిపక్షే. ౫౬.

క. జయజయలోపాముద్రే, జయ, భద్రే, జయనృశంససంభృతరౌద్రే,
జయజయభావితరుద్రే, జయముద్రే, జయమిళద్విశాలసముద్రే. ౫౭.

వ. అని ప్రస్తుతించినం బ్రసన్నయై లోపాముద్రయిట్లనియె. ౫౮.

సీ. నేనుగూలంకషనై నీరనిధిఁజేరన ర్మిలినటిగెదనయ్యతాత
నేనుశ్రీకావేరినానజపుత్రినా నాఖ్యలఁజెలఁగెదనయ్యతండ్రి
నేను బ్రహ్మఘ్నులకైనఘంబులనణుగంగసలిపెదనయ్యజనక
నేను స్మరించినమానవకోటికినారోగ్యమిచ్చెదనయ్యయయ్య
ఏఁడుననుఁజూడఁబయనమైమూఁడునాళ్లు, నడుగులఁణుగునొజన్మశతార్జితంబు
పాపరాసినడంచి, యవ్వాని నేను, పుణ్యపథమునఁబ్రోవంగఁబుత్తునయ్య. ౫౯.

క. గణ్యక్షేత్రకృతాఘము, పుణ్యక్షేత్రములయందుఁబొలిసినశించు౯
బుణ్యక్షేత్రకృతాఘము, పుణ్యాత్ముఁడనాదునీటఁబొలిసినశించు౯. ౬౦.

వ. అనిన నతండలరి తదనుగ్రహంబున మహామహుండై తదనుమతంబునం బ్రవర్తింపుచు సుఖంబుండె ననంతరంబ. ౬౧.

సహ్యాద్రికగస్త్యులువచ్చుట.

చ. ఒకదినమందగస్త్యుఁడనుసుత్తమమౌనియొకండుసత్కృదం
బకమునుశిష్యకోటియును వారకమూగికొగంద్రయాశిఖల్

ప్రకటముగాఁగ సహ్యగిరిప్రక్కనుఁ జేరె వసిష్ఠగర్గకౌ
శికముఖమౌనికల్పితవిశిష్టసపర్యలనందిపొందుగన్. ౬౨.

శా. ఆమౌనీశ్వరుఁడొక్క చక్కదియై యుత్పన్నతింబోల్చులో
పాముద్రంగనికౌతుకంబడర సంప్రార్థించి, భార్యార్థమా
హామాగ్ర్యానుమతిన్ గ్రహించికొనెనుద్వాహంబుగాంధర్వమై
ప్రేమంబ్రస్తుతికెక్కనట్టియెడనుర్వీచక్రమందంతటన్ ౬౩.

క. భార్యాశిష్యసమేతుం, డార్యుండతఁడగ్గిరీంద్రమందునఁ బెక్కేం
డ్లార్యాప్రాణేశ్వరునిస, పర్యారతినిలిచె మౌనివారముగొలువన్. ౬౪.

తే. అంతనొకనాఁడుశిష్యులనయ్యగస్త్యుఁ, డరసికనకాప్రవంతికేనరుగఁదలఁచి
నాఁడమత్సహధర్మిణి నీవిమీఁద, లరసిరక్షింత్రుగావుతమనుచుఁబలికి. ౬౫.

వ. ఆ పతివ్రతామణిఁ దనకమండలువునం జొనిపి, యంతేవాసునకొప్పజెప్పి, తాను కన
కాద్వారంబున కరిగె నంత. ౬౬.

ఉ. తన్నటుడించిపోయెమునితల్లజుఁడొంటినటంచుఁగిన్కమై
నన్నికొనంగ వేరపరమాత్మజ పెద్దపెఱింగి కుండికన్
భిన్నముచేసియొక్కెడకు వే జలరూపిణియై గభీరతా
ఖిన్నమతింగమించె మునికృత్రిమపుత్రులుతత్తరంపడన్. ౬౭.

మ. జలరూపంబుననట్లువారునవలా సవ్యాత్రుఁదీక్షించిచి
హ్వలపారిప్లవగాత్రులైమునిభయంబవ్వారిగానెంచుచున్
నిలువంజేగియువేగమూగిరపుడానిర్నిద్రతేజుండుని
శ్చలచిత్తాబ్జుఁడగస్త్యమౌనికడునిచ్చన్వచ్చెనచ్చోటికిన్. ౬౮.

వ. వచ్చినిర్వర్తితనిత్యకృత్యుండిల్వలారిలోపాముద్రకిట్లనియె. ౬౯.

తే. చేడియా, యేలనన్విడనాఁడిచనెద, వేటి? కేడకుఁబోయెదీ? పొంటికినుక
దొఱఁగి యెప్పటియట్లనన్నంటఁగియుండు, మనుడుఁగావేరినాథునకనియెనిట్లు. ౭౦.

తే. నాథ, క్షమియింపుమీయపరాధమేఁగ, వేరపుత్రికఁగానఁగా వేరియనఁగఁ
బరఁగి, భూతహితార్థమైధరణిఁదిర్ష, రూపముననిట్లువర్తింతునేపుమీఱ. ౭౧.

తే. వల్లమునకోడిగిత్లైదునీళ్లఁగార్య, నిశ్చయమ్మనను న్నట్టి నెమ్మనమ్ము
నాథునే పురుషుండొఁపునధిప, నన్ను, నాఁపకిదిబ్రహ్మనిర్మితమైనయదియ. ౭౨.

ఉ. అనుటయునట్లకౌశేయనియమ్మునియిట్లనునట్లయేనినీ
కనువగుమార్గమేఁదెలియనానతియిచ్చెదవైభవంబునం

దనరుభగండునాశ్రమముదారినిగంగలురెండుఁగన్చుఁబే
ర్మినిఁజనుచంద్రపుష్కరిణిమీదుగసంద్రముఁజేరుముగ్మలీ. ౨౩.

వ. నేను భవద్రక్షణార్థం బుభయతీరంబులఁ బ్రతియోజనంబున నొక్కొకశివలింగంబుఁ బ్రతిష్ఠించెద ననుడు నక్కావేరికదలి మొదలాభగండాశ్రమంబుసేరి, తదుక్తమార్గంబున సముద్రంబునకు నిర్గమించె. అగస్త్యుండు నబ్భగండక్షేత్రంబున నొక్క శుభదినంబునఁ దనకమండలువున నొక్కలింగంబు బ్రతిష్ఠించి, తన చెప్పినచొప్పున నామడ కొక శివలింగంబుగా నిలుపుచుఁ గమలాలయంబునకుఁ గృతగమనుండయ్యెనని శంకరుండు వెండియు. ౨౪.

మ. సతిసంక్షేపముగావచించితినదీజన్మంబుతద్వృత్తము
న్వితతంబొప్పనొనర్తువిస్మితొలుతన్ శ్రీకృష్ణునిన్ రుక్మిణీ
సతికావేరిమహత్వమెట్టిదియదియో? సర్వంబువాకి, మ్మనన్
గతశంకుండతఁడిట్లువల్కెజలముగ్గంభీరవాగ్గుంభనన్. ౨౫.

శ్రీకృష్ణుఁడు రుక్మిణికెఱింగించిన కావేరికథ.

సీ. మునుబాలవెల్లిఁద్రచ్చినఁబుట్టినమృతంబసురులదివంచించిసురలకిడమి
నపుడుమదంశమహామోహయునుయుష్మదంశలోపాముద్రయనునదియును
జనియించిదేవారులనుమహామోహార్ణవనిమగ్నచిత్తులుగనొనరించి
వరసుధాకలశంబుహరియించిదేవాధినాథునకొసఁగిరినలువుమీరఁ
అంతనమ్మహామోహసహ్యాద్రికరిగి, వాళిసింహాచలకగ్రామమందుదేవ
దేవుదాపలవాయవ్యదిక్కునందు, నిప్పటికినిల్చియుండెనోయిందువదన. ౨౬.

చ. కనుఁగొనసర్వలోకహితకాంక్షిణియవ్వరశక్తితాజగ
జ్జననియనంగదేవునిప్రసాదమునన్వెలుగొందె, దానిస
న్నిజశరాంతరంబువలనన్వెలికెవ్వఁడువచ్చువానికిన్
జననమునృత్యువున్ దొలఁగుసత్యముసత్యమునమ్ముపైదలీ. ౨౭.

వ. అపుడు నేనా సర్వసౌభ్యభాగ్య లక్షణలక్షితయగు లోపాముద్రలోకేశున కొసగితి నతండు నమ్మానసపుత్రిక సహ్యగిరి నపత్యావాప్తి కత్యుగ్రతపంబు సేయుచున్న కవేరునకొసంగె. అత్తపస్వియు నద్దత్తపుత్రికాప్రసాదంబున నధికకీర్తియుతుండై పరబ్రహ్మసాయుజ్యంబునొందె. ఆలోపాముద్రయు నాలోనన్నారాధించుచు నాబ్రహ్మగిరి నధివసించె. అపుడగస్త్యుండను మునిసురదీర్ఘికం దీర్థమాడి, కుండికజలంబున

నిండించుకొని, సకలతీర్థయాత్రాచరణశీలుండై వియద్గమనంబున దక్షిణాశాపథంబు పట్టి కదలిపోవుచు సహ్యాచలంబున నవతరించి, పరిభ్రమించుచు నొక్కచోఁ గావేరింగని కామించి, తదనుమతంబున దేవేరిగాఁగొని, తత్కృతోపచారంబుల కలరి, వరంబడుగుమనిన లోపాముద్ర లోకోపకారిణిత్వం బభిలషించె. మైత్రావరుణియు నెఱింగి వంచితుండై యట్లయగుంగాత యోతన్వి, యీ క్షేత్రంబునఁ బవిత్రంబగు మణికర్ణికతో నుండుమని కుండికం బెట్టె నాసతియుం గుపితయై సన్నుపేక్షించినయెడలఁ గడలిముట్టెదననుఁ గోపంబడి కుంభసంభవుఁడచ్చోట నయ్యంభోరుహపత్రనేత్రతోఁ గృతముఖుండై సుఖంబుండి యొక్కనాఁడు కుండిక శిష్యులకరంబులం బెట్టి కనకాద్వారంబున కరిగె. అదిరయుటెఱింగి యయ్యంగన గంగాజలంబులతో నుప్పొంగి తూరుపుమొగంబువట్టె నట్టియెడ ముని యేగుదెంచి రాఁగా, యీయాగడంబేల! ఆఁగుమాఁగుమనిన నమ్మహాభాగ యిట్లనియె. ౨౮.

ఉ. మునివర, ప్రాక్తనంబగుచుఁబొల్చునిబంధన మేదియిట్లయో
ననువిడనాడిపోయితది న్యాయము గాదని తోఁచదుండెనే
మనమునఁజింత సేయు మిటుమానుమటంట యధర్మనిర్తతిన్
వననిధిఁజేరు దాసనిఁకవమ్మగుమాటలు వేయునేఁటికిన్. ౨౯.

తే. అనుచుభాషించునంతలోనచటివిప్రు
లదివినికవేరసుతపత్నిమాత్రయించి
సమయమును దాఁటియితఁడొంటిజనియెఁగాన
సమయమునదాఁటియిదియొంటఁజనకయున్నె. ౩౦.

క. అనితగవుపలైపలుకుచుఁ, బనివినునమ్మత్స్యదేశవాసులనెల్లన్
మునివృత్తిహీనులైపొం, డనిమీసతులసతులగుదురనిశపియించెన్. ౩౧.

వ. ఇటులశపించియమ్మునికులేశ్వరుఁడో హృదయేశ్వరి, భవ
త్పటుతరగాత్రమిద్యొడవిభక్తముసేయఁగనొనటంచుఁదాఁ
దటుకునఁబళ్ళెమంబుగను దారిప్రచేతసుతో వచించియుం
తటమలయాద్రికేఁగెవిబుధప్రకరంబులువిస్మయించుటన్. ౩౨.

అపుడులోపాముద్రకృపస్తవిప్రులకైశ్వర్యచిరజీవితాదులొసఁగి,
యవ్వింధ్యగర్వాపహారిశాసనమునఁదానిరుదెఱఁగులఁదనరమాతి
యొకభాగమువిదయ్యెదయొప్పిలోపాముద్రయనగస్త్యమునీంద్రునాశ్రయించె
మిగిలినభాగంబుతగునదియయ్యెదయొప్పికావేరియనఁగూర్వకడలిఁగలసె,

గడగి కావేరిమణికర్ణికయునుఁ గలిగి, కుండికాతీర్థమాద్యమై కొమరుమిగిలె
నటకు దేవమునీశ్వరులంటినడువఁ, బ్రత్యహము వచ్చి జలమాడుఁ బద్మభవుఁడు. ౮౩.

తే. ఆశ్రమక్షేత్రతీర్థములా పగలును, సురలు భూతపిశాచము ల్తరులతాళి
లాల్పతృణగుల్మరూపములానియుండుఁ, గనక కావేరియునుఁ గూఢికొనినచోటు. ౮౪.

ఉ. ఓసతి, వింటివే? కనకయుం బొలుపారు కవేరజాతయుక్
భాసిలుచున్నచో సలిసి స్నానములిక్కలికాలమందనా
యాసము గాద్విజఘ్నులగునట్టిన రాధములు న్మహోఘముం
బాసి సురాలయంబునను బాయకయుందురు పుణ్యమూర్తులై. ౮౫.

వ. అక్కనకాసంగమంబునఁ బుణ్యాదంబు లనేకశతసహస్రతీర్థంబు లుత్పన్నంబులయ్యె. అందు శంఖతీర్థ, చక్రతీర్థ, నాగతీర్థ, బ్రహ్మతీర్థ, విష్ణుతీర్థ, మహేశ్వరతీర్థ, స్కాండతీర్థ, చంద్రతీర్థ, దుర్గాతీర్థ, నృసింహతీర్థ, బభ్రుతీర్థ, యజ్ఞతీర్థ, వామనతీర్థ, వరాహతీర్థ, గారుడతీర్థ, వినాయకతీర్థ, శార్ఙ్గతీర్థ, పాశవిమోచనతీర్థ, కపాలమోచనతీర్థ, మత్స్యతీర్థ, అనంతతీర్థ, పావనతీర్థంబులు, ప్రధానంబులు. ౮౬.

క. కలికల్మషనాశని యై, వెలసిన కావేరిఁ జూడ వెగడందెడు నే
తులువ యతఁడెల్లకాలము, నిలనీచక్షేత్రజనుల నెత్తి తపించుక్. ౮౭.

వ. తత్కనకవనప్రేతవనంబులనొప్పు సహ్యపర్వతంబునఁ గుండికాతీర్థం బాద్యంబై హృద్యం బగు. అవ్వల ననుక్రమముగా నొక్కొక యోజనంబునకుఁ గనకాసంగమంబును, బలంపురియుఁ, గపిలాసంగమంబును, జంద్రపుష్కరిణియుఁ, గుంభఘోణంబును, జంబుకేశ్వరంబును, మధ్యార్జునంబును, అంభోధిసంగమంబును, దివ్యతీర్థంబులై భుక్తిముక్తిప్రదంబులై కావేరీనదిం గలిసియుండె నని వాసుదేవుండానతిచ్చిన రుక్మిణీదేవి పరమానందంబునం బొందెననిన విని సర్వమంగళ సర్వజ్ఞునకిట్లనియె. ౮౮.

చ. అలరఁగ వేరజావర కథామృతసార మొకింత కర్ణశ
ష్కులులపుటంబులందుఁ గొని జుర్రియు నామది బాటసారి, తాఁ
దలఁగక తృప్తిలేమి నిను దాతను వేడ్కొని రమ్మటంచు నె
చ్చెలియగు వాక్కునుం గదిసి చెప్పచు నువ్విళులూరు చుండెడుక్. ౮౯.

మ. మది నాయాసము నాకనుగ్రహమున న్మాబోఁటిదీనాళులం
బొదలింపందగునన్న శంకరుఁడు సమ్మోదంబునం జూచి యిం
పొదవం బల్కెఁ దలోదరీ, వినుము నీయుత్సాహముం దర్చ నీ
నదిమాహాత్మ్యముఁ గూర్చి నొక్కకత విన్నాణంబుగుం జెప్పెదక్. ౯౦.

గంగాకావేరీ సంవాదము.

మ. ఒకనాఁ డాపగలుం బ్రసన్నలు తనుస్నానించి సేవింపఁ బోం
దికన్ జాహ్నవి బ్రహ్మలోకమునఁ బుట్టి మర్త్యమార్గమునం జన్నతిం
బ్రకటీభూతమహాప్రవృత్తి ప్రవాహగు నట్టి రంజిల్లు కావేరిఁ గా
తుకమొప్పం గని నాగసంతతియునుం జేసి సఖ్యం బొగిన్. ౯౧.

వ. ఇట్లు చెల్మిపాటించి, యన్నదులు రెండును స్త్రీరూపంబు లంగీకరించి, విబుధలోకా
భరణాయమానంబును, శుక పిక బక బలాక కేకి కోకాద్యనేక శకుంత సంతాన కలకల
రవాలంకృత వికసిత ఫలిత లలిత రసాల సాల తమాల హింతాలాది నానాసాలసమా
కీర్ణంబును, అప్పుడ ప్రఫుల్ల సూనాను లాలస్యత పూరిత సరిత్తటాకాది జలాశయ సమంచి
తంబును, సురగరుడోరగ యక్షరాక్షస సిద్ధసాధ్య విద్యాధరాది దేవతావిహార యో
గ్యంబును, సర్వలోకాభిరామంబును నగు నందనవనంబు పరియం జొచ్చి, యందొ
క్కకల్పవృక్షచ్ఛాయ నధివసించి యన్యోన్యవిహారంబు సలుపుచున్న యవసరంబున.

మ. మునుపుం బద్మభవుండు పల్కులను సంపూర్ణుండ యేలం దనా?
ఘనశైలాంకము మూర్తిసంభవమునా? నెమ్మిం దేవతేభంబు తెం
పున విచ్చేయునా? ధ్రువాంశుఁడం సప్తాపంబునం బొల్చునా?
యన పల్కం గలహాననుం బాటుపుఁ దానై నిర్వాయించు మన్. ౯౩.

వ. వచ్చి తత్క్రతుకృతుం డుద్ధ యుంతరంగంబున నీ దక్షిణోత్తరగంగల తారతమ్యంబు
హరిహరాదులనుం దక్కఁ దక్కవారి కగోచరంబు. ౯౪.

తే. ఏన నాపంటివారి తే రెండు నదుదు, పట్టియభిమానమున విక్క విఱ్ఱవీఁగు
నీరి నడుగడఁ బోర ఫుట్టి పోవుచుడఁగఁ, బలు పెవరటంచుఁగన్నుల కలవు దీర. ౯౫.

తే. అని తిరోహితుఁడగు ముని యంతలోన, వృద్ధవిప్రునిభూమిక వెలయ వచ్చి
పేర్క నదులను సేవించి విశ్రమించి, యుపత మీలోన ఘనత వహింపుఁ జెపుడ. ౯౬.

శా. నాఁ గావేరి వచించు గంగఁగని కాంతా, సూర్యపుత్రీసుసం
యోగంబుం గాని నీవు పుణ్యగములం దోహా? యునం బొల్చె దా
బాగీనీవలె నన్యసంగమమునం బ్రఖ్యాతినిం దాల్పనూ
హా! గాథాధిక మేల? నీసమత నే నొందం జామీ! జాహ్నవీ. ౯౭.

తే. ఉవిద, తనకుఁ దా నగుకీర్తి యుత్తమంబు, మఱియుఁ బైతృకమగుకీర్తి మధ్యమంబు
అన్యసంప్రాప్తమగుకీర్తి యధమ మర్వి, నట్టివారల నట్టిరే యభినుతింత్రు. ౯౮.

క. త్వన్నీరంబుల దగయె, మన్నీరంబులను దగయు మరి నాఁకలియున్
ఖిన్నతయుఁ దొలఁగి పోయెడు, నెన్నంగాఁదగునె నీకు నేఁ బుసఁ బనుచున్.

చ. తలఁచిన నే నఘంబులను దగ్ధము చేసెద రేవ చూఁచినన్
సలిలము లంటినన్ యమున జాహ్నవి, నీవు త్రిరాత్రము ల్కుడుం
గొలిచినఁ గాని భక్తు దయకుం దగువాఁడన విట్టినీవు మా
కెలన నటింపఁగాఁ దగుదె? కేవలగర్వము లింక నేటికిన్. ౧౦౦.

వ. అని మర్మభేదంబుగాఁ బలికిన నలుక యడంచుకొని జాహ్నవి యిట్లనియె. ౧౦౧.

క. మనతారతమ్యనిర్ణయ, మొనరింపఁగఁ దత్త్వవేత్త యొకఁ డిట లేమిన్
జనపలయు నజునికడ కట, నిను నేనో? నన్ను నీవొ? నెగడఁగఁ గలుగున్. ౧౦౨

వ. ఆసమయంబునందు. ౧౦౩.

మ. నదులీరెంటికిఁ బెద్దవాదు పడియె న్నాకింపుసంపాదనం
బొదవెన్ దైవము తోడునీడయగు నోహో! యిప్పు డంచెంతయున్
మది సంతోషము నొంది పొంగుచు విన న్నానైప్రకాశంబుగా
నిది యానా నని శాంబరీద్విజవరుం డేగెం విధిస్థానమున్. ౧౦౪.

వ. నారదుండు సత్యలోకంబున కరిగిన వెనుక గంగ, కావేరిదిక్కు మొగంబై యిట్లనియె.

సీ. కావేరి, విను నేనుఁ గమలనాభునిపదాబ్జమునందు బిడ్డనై పరగితి నమ
కావేరి, విను నేనుఁ గమలాసనుని కమండలువునఁ దల్లినై చెలఁగితి నప
కావేరి, విను నేను దేవేరినై జగదీశుని మకుటాగ్ర మెక్కితినప
కావేరి, విను నేనుఁ గ్రతుభుగాళికి సుఖప్రదనై నభంబున వరలితినక
యలభగీరథుఁ డర్థింప నతని వెంట, ధరణికరుదెంచి మునిశాపదగ్ధులైన
సాగరుల కెల్లఁ బుణ్యంబు సంతరించి, భువనముఁ బవిత్రముగఁ జేసి పొసఁగుదు నమ.

ఉ. ముప్పదిమూఁడుకోట్లు సురముఖ్యులకు న్నిపుఁ డట్లులోకమం
దొప్పెడు నెల్లవాకలకు నుత్తమ నే నని నమ్ము నారయెడన్
అప్పరమేష్ఠినిర్మితములై మహిమండగి పుణ్యదంబులై
ముప్పదిమూఁడుకోట్లలకు ముఖ్యతరంబులు తీర్థరాజముల్. ౧౦౭

సీ. సకియరో, తీర్థరాజమ్ము ప్రయోగమ్ము నెమ్మినాయందు నిలిచియుండుఁ
దరుణిరో, వరహరిద్వారమన్ దీర్థంబు నెమ్మినాయందు నిలిచియుండుఁ
గలికిరో, మణికర్ణికావరతీర్థంబు నెమ్మి నాయందు నిలిచియుండు
వనితరో, పుణ్యవర్ధనమను తీర్థంబు నెమ్మి నాయందు నిలిచియుండు

మరిదశాశ్వమేధాదులు, గురితపోగసము, లసులతీర్థములతిపుణ్యాదములు, వరద
ములును, ముప్పదికోటులు మునుంచుకొన్లు, నెన్నిగదురంగ నాయుంప నిలిచియుండ
దురిత లతాలవిత్రములు, దుష్టజన గాఢతమిస్రమిత్రము ౭.
పరమపవిత్రము, సుజనసన్నుతలంపటయున్నానసూత్రము, ౮
గురుతరమోక్షసత్రము, కోరికలెల్లను బెందు క్షేత్రము, ౯.
పరగెడు కాశికాపురము సన్నిభ సెన్నుటకే కతంబునూ! ౧౦౯.
మునుపక విశ్వనాథుండును, మాధవుండు, నివసి, వాసవాదులున్
నిరతముతప్పసంగమున నే! సొలుపొందుచు నుండ్రు వేదవి
ద్ధరణిసుర వృషోత్తములు సిద్ధిక నద్దతి ముక్తిరాజ్యములో
నరయంగ నీవు నాసిం బునంచెయుగ నేయునసంతు కేనియున్. ౧౧౦.
కావున నీవింక గిరోస్విష్టలం బులిక సూరసుందసు మనిస నిందుక నగి కావేరి యిట్లు
నియె. ౧౧౧.
నీయావచ్చినయునున్నిమునునను నన్నిపు నవసమ్మాసగ
ల్నాయందు నివులస్సు నే సఖిక నానానిమ్ము గాతోటిలో
నీయాదేడునగంబులలు పసము నసించిండి యుండిన గం
గాయీ, నెన్నినపుంగును నీడుపుమీ గర్వంబు సర్వంబునున్. ౧౧౨.
పరవేదాంతవిదుండును, సర్వజ్ఞమసప్రఖ్యాతనాముండును, స
త్యరతుం, సార్వగుణుం, తపోగననయుం దంగుష్ఠమాత్రుండును, స
త్పురుషుం, డెవ్వం డతండుదుర్మతుల పంపుం జల్వం గుంభంబునం
ధరలోం బుట్టి వశిష్ఠుసన్నుతుగు మున్ సాక్షిచ్చినవుండే నుమీ. ౧౧౩.
ఎవ్వాండు వాతాపి నిల్వలుం దగ్రుంగి నిష్కంటకము చేసి నిఖిలధరణి
నెవ్వాండు దివినుండి నిల నల్లనహుషునిం బడద్రొబ్బి సన్మునిప్రతతిం గాంచె
నెవ్వాండు బ్రహ్మాండ మూటిముంగం బెరిగిన వింధ్యగర్వ మడంచి వినుతిం గాంచె
నెవ్వాండు మున్నీటి నెల్ల నాపోశన మొనరించి ప్రఖ్యాతి నొందె జగతి
నమ్మహాత్ముండు సద్యోకాంక్షినుతుండు, అలఘుం డనురహితార్థియై మలయనగము
నందుం బొందుగ నిప్పటి కధివసించు, నతిని కే సహధర్మిణివై చరింతు. ౧౧౪.
బహ్మయానసపుత్రికవై స్వచ్ఛందసముశంబునం జనునాడు నేలోకంబున నెవ్వతెయు
సాటిరాదు యమునానదిమహానదీసంగమంబునం జేసి వాసికెక్కిన నీ వేటిసాటి పో
వామ్ము. ౧౧౫.

గంగా కావేరులు సత్యలోకమునకుట.

అనుచు నొండొరుఁ గడవంగ నాడుకొనుచు, నారదుఁడుమున్ను పోయినదారివట్టి
చ. గంగ, కావేరియును, గోపకలితస్ఫూర్జయ, లగుచు సత్యలోకమునకు నరిగి రపుడు.

౧. అరిగి సభాసదులగు దేవర్షిగణంబులు సావధానులై వినుచుండఁ దమవాదు దెలిపి తారతమ్యంబు నిరూపింపుఁ డని ప్రార్థించుటయును. ౧౧౭.

మ. అలలోకేశసభాంగణంబునను బ్రఖ్యాతిం బ్రవర్తించు పూ
నులు జేజేలు మహామహు ల్మది దగన్ న్యూనాధికం బెన్న లే
కలసంగన్నులు మోడ్చి లోఁ గనుచు మే నట్టిట్టునుం డ్రిప్ప కా
దలల న్వంచియు సాలభంజికలనం దల్కొ_త్తి రప్పట్టునన్. ౧౧౮.

వ. ఇట్లుండి కొంతవడికి గంగ నుద్దేశించి తమలోఁ దా రిట్లని ప్రసంగించిరి. ౧౧౯.

మ. పరగం దొల్త హిరణ్యగర్భుని శుభవ్యాపారపాత్రంబున
న్వరనీరంబయి పిమ్మట న్హరికి సత్పాదోదకంబై యనం
తర మీశానుని శీర్షభూషణమునై తర్వాత శ్రీజహ్నుస
ద్వరకన్యామణియై ప్రవర్తిలెదు నీభాగీరథీగంగయే. ౧౨౦.

సీ. ఇది గదా! మున్ బరమేష్ఠికమండలూదర మున్కిఁపట్టు గాఁ బరగుగంగ
యిది గదా! మున్బరమేష్ఠిచే వామనుపదముల నిడఁబడు పరమగంగ
యిది గదా! మున్ జగదీశుదేవేరియై శిర మాటపట్టు గాఁ జెలఁగు గంగ
యిది గదా! మున్ జగతీశుని వెనువెంట ధరణికి వేంచేసి తనరు గంగ
యిది గదా! సర్వపుణ్యము లిచ్చుగంగ, యిదిగదా! సర్వలోకము లేలుగంగ
యిదిగదా! సర్వమును భరియించుగంగ, యిదిగదా! సర్వమయమునై యొసఁగుగంగ.

వ. అంతఁగావేరి నుద్దేశించి. ౧౨౧.

మ. తనరం దొల్తట శౌరిఁజేరినదియై తర్వాత శ్రీభారతీ
శునకు న్మానసపుత్త్రియై పిదప సంశుద్ధుండు రుద్రాంశచే
జనితుండైనయగస్త్యమౌని కెలమిన్ సంధించు దేవేరియై
కన నామీఁదఁ గవేరపుత్త్రికయు నై కన్పట్టు నీగంగయే. ౧౨౨.

సీ. ఇది చూడుఁడీ! లక్ష్మ్యంశ నెసఁగి కృష్ణానుసంధానంబునను బొంది తనరుగంగ.
యిదిచూడుఁడీ! మునుఁబరమేష్ఠిమానసపుత్త్రియై ప్రవర్తిల్లెడు నదులగంగ
యిదిచూడుఁడీ! రుద్రాంశ నెసఁగునగస్త్యున కుత్తమజాయయై యొప్పుగంగ

యిది చూడుఁడీ! సహస్రముఖ నాదముల వేయుచు గానంబునందిని ద్రుమనగంగ
యిదిచూడుఁడీ! సర్వపుణ్యము నిద్భగంగ, యిదిచూడుఁడీ! సర్వలోకము తెలుగంగ
యిది చూడుఁడీ! సర్వమును ఫలముగంగ, యిదిచూడుఁడీ! సర్వమయము నై యొప్పుగంగ.

వ. అనుచు నాసభ్యులెల్లను విస్మయంబుఁ బొందిరి, యోగిపుంగవులందుస దేశంబునఁ బ్రజాపతిం
ప్రార్థించి యడుగుచుండిరి. ౧-౨౫.

బ్రహ్మ గంగామాహాత్మ్యము చెప్పుట.

చ. నదులకు మేటి గంగ యని నారదముఖ్యులు చెప్పుచున్న నే
విదితముగా వచించితిని వింతఁడము గంగ యిప్పుడు నీకుఁ జె
ప్పెద విను దివ్యమాన ప్రతిపత్తి సమాన మనోజ్ఞ మంగళ నే
జిరుప ననంతమై యమర సంగతి సౌందర్యము నిండి యుండుగన్. ౧-౨౬.

శా. ఈయాకాశమునందు గంగ ప్రవహించెను సంగమమై భూమి గా
మ్నాయఖ్యాతి యగు మహానదులు యగు నీ నాకగంగాసరిత్
ప్రాయశ్చిత్తముగా నీవు సేవించు నీ పవిత్రతరంగంబుల
స్నాయాతీతవిశుద్ధి సిద్ధియగు సర్వపాపనిర్ముక్తులు. ౧-౨౮.

తే. పరమపావని యీగంగ సరసు మొదలు, స్వర్గమందు సమరావతి చుట్టుదిరుగు
దేవతాస్త్రీపురుష సేవ్యమై వెలుగు, నాకమందాకినీ సమాఖ్యను వహించి. ౧-౨౯.

తే. మేరుపృష్ఠంబుపైని విస్తారమైన, నలుదిక్కుల నవతరించి నిలచును సీత,
యలక, నంద, భద్ర యను నామములను గంగ, యనఁగ సర్వపాపాపహ యగుచుఁ దనరి.

వ. ఇది భగీరథుఁడు తపస్సున సంపాదించి పుడమినుండి హిమవంతుకడను బడయఁ
బడి నేలఁ బెకలించి పాతాళమును జేరి నలిని బుద్బుదముల వెలయుచుండె
సాగరు లఱుపదివేగురు భస్మమై యుండఁగ యముని నాకపదవిఁ గనిరి
శాపదగ్ధుల కెల్లఁ బాపము లెల్లను నిశింపఁజేసి యొక్కొక్క పాదము నందు
నిండు చెన్నయిడుఁదీర్థము లెసఁగ మ్రోఁగుచు, గాశియుఁ బ్రయాగమును దీనికడన వెలఁగుఁ
బుష్కరంబులు మూఁడును బుణ్యనదులు, యమున లోనగునవి యిందు వలరుచుండు.
విదే దేవాలయముల నైన, దివిసున్నదిఁ దీర్థమాఁడి దరికేగి యుటుల
దర్శించు నతఁడు కృష్ణ, ప్రశస్తయుక్త శివ మూలిఁ జనియెడుబలముకు. ౧౩౧.
యతఁ డంతదనుక స్వర్గతి నొందు నిందుండునుక చెవ్వనియొమ్ము లూనరుచుండు
నతఁడు నాకును వందనీయుఁడై శివరూపుఁడై చెత్తటమునందు చెవ్వఁ దిల్లు

నతఁడు సవితృగోళమందుండు నెవడిందు సావిత్రి జపియించి సంధ్య వార్చు
నతఁడు పితృప్రీతి నమరత్వమునఁ బొందు నిందుఁ బిండము లెవ్వఁ డిడునొ పితను
నిందు వారాణసీక్షేత్రమందు మరణ
మంద నెంతు రింద్రుండొట్టి యమరు లెల్ల
మూఁడుకన్నులు నైదుమోములును బొంది
చిలువపేరులు నెలసగ ల్చెలఁగ గిత్త
తత్తమల నెక్కి నడయాఁడఁ దలఁతు రెపుడు. ౧౩౨.

వ. కావున నీగంగానది కేనదియును సరిరా దనిపలికి కావేరి నుద్దేశించి గంగదిక్కు
మొగంబై యిట్లని ప్రశంసించె. ౧౩౩.

బ్రహ్మ గంగతోఁ గావేరిమహిమ చెప్పుట.

శా. దేవీ, నీయెడఁ బోల్చు క్షేత్రములునుం దీర్థంబులుక్ సర్వ మి
క్కావేరీనదియందుఁ బోల్చు నిది ముఖ్యంబై జగజ్జాలముక్
బ్రావీణ్యంబున సృష్టిచేసి పొదలింపం ద్రుంపఁగాఁ గర్త్రియై
తా వెల్గొందెడు నాదిలక్ష్మియ సుమీ! తర్కించి యూహించినక్. ౧౩౪.

చ. ఇలఁ గలయెల్లవాఁకలకు నీవధికత్వము నొంది కీర్తిని
స్థ్మెలఁగెద విక్కవేరసుత నీకును నాకును నెల్లవారికిక్
దలఁపఁగ మేటి యంచు మునుఁ దామరసేక్షణుఁ డానతిచ్చె న
ప్పలుకులు విశ్వసింపఁదగుఁ బంకజలోచన, యెల్లవారలుక్. ౧౩౫.

వ. మఱియు నొక్కవిశేషంబు గల దేనొక్కనాఁడు, ఆదిలక్ష్మి ననేకవిధంబులఁ బ్రార్థిం
చినం బ్రసన్నయై జగన్మోహనాకారంబునం బొడసూపి, వరంబడుగుమనిన నెప్పుడు
నీ వీరూపంబున మానసపుత్రికవై నాకడ మెలంగుమని వేఁడి, యొడంబఱిచి, సృష్టిస్థితి
లయకారిణియు, సచ్చిదానందస్వరూపిణియు నగునా పెకు లోపాముద్రయను సార్థక
నామంబు వెట్టి, నాయింటం బెట్టుకొంటి నంతఁ గొంతకాలంబునకుఁ గవేరుండు దేవే
రితో నన్నుఁ గూఱిచి పుత్రార్థియై తపంబు సేయుచుండ నే నీలోపాముద్రాసహితుం
డనై తదంతికంబున కరిఁగి, నీ కౌరసంబగుస్త్రీపురుషసంతతి లేదు. అయిన నొక్క
విధంబున స్త్రీసంతతి గలుగఁజేయుదు నని మఱియును. ౧౩౬.

చ. ధరణిని సహత్యమందునఁ బ్రధానము కన్యక యే! తలంప న
త్తరుణి కులత్రయంబును విధాయకియై తగ నుద్ధరించి, యే

నిరయము లెస్స్వతుం గలుగనీక సుఖింపఁగాఁగూర్చు దానితో
సరిపడు పుణ్య మింకొకటి సర్వవ్రత సామ్యత లేదు సత్తమా. ౧౩౮.

తే. తండ్రికుల సంభవుల నేఁబదియుఁగురుల, దల్లికుల సంభవుల నేఁడు తరములఁకును
ధవునికుల సంభవుల నేఁబదియుఁగురును, గూడ నిరయంబునుండి సముద్ధరించు.

క. జగతీదేవ, యుపుత్రా, ఖ్యగతి ర్నాస్తి యను వాక్య ఘన సంతతికిఁ
దగుఁ గాని కొడుకుపుట్టుట, కనుఁ గూతుల కట్టముగున ఘని తలఁపకుమీ. ౧౩౯.

వ. అనంతశక్త్యాది మహాసహస్రనామంబులను, గంగాది మహానదులును, లోకమాత్రాది దేవులును, సర్వంసహాదియు, ముదలగు సర్వంబును స్త్రీప్రధానంబు; పురుషజన్మంబునకును స్త్రీ కారణంబు; కావున స్త్రీజన్మం బుత్తమోత్తమంబు, కన్యాదానంబు తక్కిన దానంబుల కన్న నధికఫలప్రదంబు, తద్వృత్తాంతంబు తెలుపెడు నొక్క యితిహాసంబుగల దాకర్ణింపుము. ౧౪౦.

శాస్త్రాలుఁడు కన్యాదానము చేసినకథ.

చ. గుణరత్నాకర, చక్రవర్తి సగరుం బూర్వంబు పాలుఁడై
ఘనరాహిత్యుఁడు పూర్వజన్మమున నే పుణ్యంబున గాంగేయ ని
ర్ఘృణవృత్తి న్విహరించి పాపవిముక్తుఁడై, కన్యాసము
ర్పణముం జేసిన కారణంబునఁ గుమీ! దింపల్లె నాలించునన్. ౧౪౧.

చ. అనుడుఁ గవేరుఁ డిట్లనియె సమ్మ్య, మహాద్భుత మిట్టిచిత్రము
లెక్కనివిని నేనెయుంగఁ బరగం బులికం బులికాని, యుట్లుఁడై
మనుజుఁడు వచ్చునా? వినుమా? విన పూర్వగ దానపాత్రుఁడై
మనుజుఁడై కాక యుండఁ డెకుఁడు మాన్యుఁడు గల్గునె? చెప్పవే! దయన్. ౧౪౨.

అని పలుకుటయు నతండు నిట్లనియె. ౧౪౩.

సీ. అలరెడు మధ్యదేశమున నాఁబఁగతుంది పురంబునందునన్
సలలితకీర్తిసాంద్రుఁడు, విశాలగుణుండు, సుధామనాముభూ
స్థలపతి, తా సమానకులజన్ శుభలక్షణఁ బెండ్లియాఁడి, య
ప్పొలఁతుకయందుఁ గాంచె నొక పుత్త్రిక నవ్వది యెండ్లయీడునన్. ౧౪౪.

వ. ఆసమయంబున. ౧౪౫.

సీ. జ్యోతిశ్శాస్త్రవిదుల్, నృపాశ్రితులు, శ్రేష్ఠుల్, సత్యసాముద్రికా
ఖ్యాతప్రజ్ఞులు, భూమిదేవవరులుగ్రం బైనమూలార్క్ష సం

జాతన్ రాజవరాత్మజాత, విని, తజ్జన్మర్క్షలగ్నాదులం
జేతస్స్ఫూర్తిఁ బరీక్షచేసి, నృపతిశ్రేష్ఠంబుతో నిట్లనెన్. ౧౪౬.

చ. వెఱవక మీసుతన్ గుఱించి విన్నది చెప్పఁగ నిష్టు మీరు రా
దెఱిఁగిన యర్థముం దెలుప కే మిటు లూరక యుంట పాడిగా
దెఱుకగలారి పై నెపుడు నేలిక లల్గర, యల్గరేని యు
త్తఱిన యనుగ్రహింతురు గదా! ధరణిన్ ధరణీంద్రచంద్రమా, ౧౪౭.

వ. అని తదనుజ్ఞ వడసి కార్తాంతికులు వెండియును. ౧౪౮.

క. పరమంత్రశక్తిఁ బరగెడు, నరవర, నీతనయ దుష్టనక్షత్రమునన్
ధరపై జన్మించెను గ్రహ, పరిశాంతి యొనర్చినను శుభము వొసఁగదిలన్. ౧౪౯.

ఉ. తల్లియుఁ, దండ్రి, యన్నలును, దమ్ములు, నక్కలు, నత్తమామలుం
జెల్లెడు నెల్లచుట్టములుఁ, జేలును, జెట్టులుఁ, బాఁడిపంటలుం
దెల్లముగా నశించు జగతీవర, నీదుకుమారి జవ్వనం
బెల్ల నడంగు దాఁక భవదీయగృహంబున నుండెనేనియున్. ౧౫౦.

తే. కాన దీనిని విడువుమీ? కానలోన, నూఱిపాలికి నీకును నుర్వికెల్లఁ
గుశలమును గోరితేని నీకూర్మి విడిచి, యురగదష్టుఁడు తనవ్రేలు నఱుకునట్లు. ౧౫౧.

వ. అనిన విని వగరుచున్న యినునకుం దగ్గరి ప్రస్తుత లిట్లనిరి. ౧౫౨.

మ. నడుమధ్యం దులసీమహావనమున న్గంజాయిచెట్టట్లు పే
ర్వడ నింపొందగఁజాలవాఁడలి గణింపం గాజాలా యట్లు మే
ల్మడుగుంజీరకు నల్లమచ్చగతి నిర్మాలిన్య మానీదువం
గడమందుం జనియించెఁగూతు రరయం గా సర్వముం బాడుగన్. ౧౫౩.

తే. కన్నకడుపన్న మోహంబు కడకుఁద్రోచి, సకలజనులను రక్షింప సమ్మతంబ
యేని విషవల్లితో నెన యైననీదు, కన్య నడవులపా ల్సేయఁగడఁగు మిపుడు. ౧౫౪

చ. అవనిఁగడిందిదుష్టుఁడగు నాతని నొక్కనిఁ దున్మి సర్వసా
ధువులకు సౌఖ్యసంపదలు తోడ్పడురీతినిఁ జేత పున్నియం
బవునో? సమస్తసాధువుల కాపద లిచ్చెడువానిఁ బ్రోచుటల్
చివరకుఁ బున్నియంబగునో? చిత్తమునం దలపోసి చూఁడుమా. ౧౫౫

తే. కులము రక్షింప నొక్కని విడువ వలయు
కులము విడువంగదఁ దగు గ్రామ మలరుకొఱకు

గ్రామము న్విడఁ దగు జనపదములో ఆకు
ననుచు భగవంతుఁ డను మునువాక్యమిచ్చె. ౧౫౮.

తే. శిష్టపరిపాలనంబును, దుష్టనిగ్రహంబు, మహీపతులకు ధర్మమై కడంగు
దుష్టయగు నీసుకన్యక గ్రోలిచ్చినను, బాల్య మనుఁ గాని పాపంబు పొసఁగ దిచట.

వ. అనిన మంత్రులమాటల కనుమతించి, పరమధార్మికుండగు నారాజచంద్రుండు, కన్నుఁగవ నీరునించుచు, ననిరాశ్శీలితంబగు నాకన్యకను శస్త్రమంత్రంబులఁగూడ నుంచి, సుకుమారంబులం గప్పి, అస్పృశ్యసింహశార్దూలనాగాది దుష్టసత్త్వభయంకరంబగు నొక్కమహారణ్యంబున విడిచి రండని కిరాతుల కొసవెట్టుటయు వారును జెప్పినచొప్పునం జేసి వచ్చి రనంతరంబ. ౧౫౯.

క. అలకాబుటవిగ్రోల్లపాలు, లలనాక్ష లక్షలును గోటు లప్పుడములు నై
లలి మెలఁగెదు వానికి దె, బ్బలి గనుక్కొం డొడఁబడఁ దగుచుఁబొగడొందుఁగదుక్.

క. సోబతు నాగులు వ్యాఘ్రము, లాహాలవ మిస్త్ర్యదృష్ట మనితఘుఁగొలువం
గాఁబరగుచుండి రొయికనాఁ, డాబెబ్బులి యుల్లసిలుకు నాస్త్రీయులకుక్. ౧౬౦.

చ. మన మొకకొన్ని జంతువుల మాయము చేసి భుజించు చుండఁగా
మనలను గొన్ని జంతువులు మాయము చేసి భుజించు చుండుటల్
గనుఁగొను చుంటిమే కద! జగంబున నాయువు శాశ్వతంబె హా!
మనబ్రతు కింతలోనిది సుమా! తనుసుం దదయుండు చూడఁగన్. ౧౬౧.

ఉ. కావున మీరు నానుడి ప్రకారమున స్థుడువుండి యుంక నే
జీవుల బాధ పెట్టనుడి పెట్టల నేనియు గిట్టఁబోకుఁడీ
స్త్రీవల నానలం జనసఁజీవనము న్విడనాఁడి, దానునే
సేవగ నైన నాకపను నేఁకటఁ దప్పగ గాక నెప్పమై. ౧౬౨.

శార్దూల మడవిలో రాజకన్యం బెంచుట.

వ. అని యాజ్ఞాపించిన శార్దూలవారంబు నిరాకరితఘోరకృత్యంబులై సాధుమార్గంబున ప్రవర్తించుచుండె. అంత నొక్కనాఁడొక్కయెకోసం దెలుగు నాపులిబలగం బొక్కచక్కని రాకన్నియను జూఁచి, చేరఁ బోయి, తమరాజునకు నివేదించుటయు, నతండనపత్యుండు గాన, గడుఁగారవంబున నక్కుమారి నక్కునం జేర్చికొని, ముద్దుమనొద్దనున్న తనముద్దుబిడ్డను జూపి యిట్లనియె. ౧౬౩.

మ. కలికిన్ముద్దుల మాటగట్టుఁజూమి! యుక్కన్యావతంసంబు భూ
తలనాథాత్మజ యంచుఁ దోఁచె నిటు లేతఃకర్కశదుర్గాటవి

న్నిలుపం గారణ మేమియో? కడుదయ నీక్షించి విశ్వేశ్వరుం
డలరించె న్మన కాత్మజాతఁజనుఁబా లర్పించి పోషింపవే. ౧౬౪.

వ. అనుచు వ్యాఘ్రియు నట్లయగుం గాతమని తనచన్నుఁగుడిపి పోషింపుచుండె. అంత నబ్బాలికాజనచూళికారత్నంబు శుక్లపక్షక్షపాకరుని చందంబున దినదిన ప్రవర్ధమానయై. ౧౬౫.

సీ. చిడిముడినడకల చిన్నెలన్నియు నేర్చెఁ బ్రోదిరాయంచల పొంగువలన
జిలిబిలిపలుకుల తళుకులన్నియు నేర్చెఁ బెనుచురాచిలుకల సిందువలన
నడరెడుపాటల హనువు లన్నియు నేర్చెఁ బొదల నల్లాఁడు తుమ్మెదలవలనఁ
జిటిచిటినటనల సిరు లన్నియును నేర్చెఁదడికాఱునెమ్మల దళమువలన
నిట్టు లారాజకన్యక పుట్టి నేర్చె, నొక్కొ? పుట్టక నేర్చె నొక్కొ? యనంగ
నడవి మానుషధర్మము లన్ని నేర్చెఁ, బులుల పెంపుడయ్యును బూర్వపుణ్యమునను.

చ. పులిచనుఁబాలుద్రావుటను బోల్తుకయుం బులిరీతి మెల్గుచుక్
బలము జవంబునుం గలిగి పర్వతముల్ నదులుక్ జరీలునం
జులకన దాఁటి సింగముల జుంజుఱుఁజేకొని యీడ్చిపుచ్చు నే
న్గులకరము ల్కరంబులను గొంచొగి గిఱ్ఱునఁద్రిప్పి వైచెడుక్. ౧౬౭.

క. ఇటు లతిమానుషకర్మల, దిటపడి, క్రోల్పులులఁగూడి, దినదినము మహో
త్కటశౌర్యంబును జూఁపుచుఁ, బటుశక్తిం బరగుచుండె బాలిక యడవిక్. ౧౬౮

తే. ఘనుఁడు ప్రత్యగ్రుఁ డగునధికారి యలతిఁ, బ్రతనుఁబరివృఢుఁగెలిచి తద్వాసమైన
పదవి నాక్రమించె నన నాసుదతిదేహ, మునను బాల్యంబు జాఱి యౌవనము మీఱె.

క. నవయౌవనంబు చేతను, సువిభక్తం బగుమ్ర గాత్రిసుందరదేహం
బు విభాకరకరవికసిత, మవు వనరుహ మట్లుతనరె నతికోమల మై. ౧౭౦.

సీ. పాలితచమరీ సువాలంబు వాలంబు రాజితశ్రీనిజ ప్రతులు శ్రుతులు
సదమలశశిబింబ సదనంబు వదనంబు చారుసుధారసస్రావి మోవి
వరశరచ్చంద్రికావాసంబు హాసంబు గాంగేయసూన వికాస నాస
సన్నుతశతపత్ర జైత్రము లేత్రము ల్వాని.ను.చందురునితో నెదురు నుదుటు
జలరుహ మనోహరాకరములు కరములు, స్వర్ణసరిదగ్రవీచికావళులు వళులు
పూతమందార మకరందముక్కు వాక్కు, పరమశంపాలతాభానువర్తి మూర్తి. ౧౭౧.

ఉ. కంబగు కంధరంబు, కనకంబగుఁజెన్నలరారు మేను, నా
కంబగు దేహమధ్య, మలికంబగు పెన్నెరు, లొప్పుచున్నకో

కంబగుఁ గుల్కుచన్నవ, శుకంబగుఁదియ్యనిపల్కు, చంద్రపా
కంబగు నెమ్మొగంబు, ఫలకంబగు పెన్నుదు రవ్వధూటికిన్. ౧౭౨.

ఉ. గిల్లినఁబాలుగాఱు ననఁగీర్తి గన్న యపరంజిచాయలన్
మొల్లము గ్రుమ్మరించు మొయిఁబోలిచి పెట్టనిసొమ్ము జవ్వనం
బల్లన నావరించ నప్పు డాపాదశీర్షము మృగంబులం
బల్లవపాణుల న్గొనుచు వచ్చుననాఁడు సుందరంబునన్. ౧౭౩.

వ. ఇట్లు మువ్వమునకు జవ్వనంబున నివ్వటిలు నవ్వనితారత్నంబు మదనదేవతా మోహన మంత్రశక్తియునుఁబోలె యువకుల మనంబులఁజూఱలాడుచుండె. అయ్యవసరంబున సింహళదేశాధినేత పుష్యకేతుండనువాఁడు చతురంగబలోపేతుండై, మృగయాసక్తి మదవికరుఁడై వెడలి, ధీరాకారహరికొండలు వాదిత్రంబుల వనంబుఁదోలించిన నకోలాహలంబున కోహటించి, యచటి శుక, పిక, బక, బలాక, కేకి, కోక, కాక, ఘూక, కంక, గృధ్ర, కారండవ, కపోత, ప్రముఖనానావిహంగమంబు వెఱఁగుపడి చప్పుడుం గకావికలై నాకంబునకెగిరిపోయెన్. గజ, గవయ, గండ, భేరుండ, సింహ, శార్దూల, శరభ, సాళ్వ, వరాహ, వాహ, రాసభ, కాసరాదిమృగవారంబులు నాలుపులు నింగి ముట్టఁజెట్టెక్కుచుఁగఁజెల్లచెదురై యూడనిం బోవఁజొచ్చె. అప్పుడప్పుహోసంకులంబు విని, యిది యేమియో? యని యుపరిపడి, శార్దూలంబు నిజపరివారంబుతో రాజపరివారంబుకడకేగు చుండుటగాంచి యూఁకలు పీఁకొనుచుపడి, భయసంభ్రమంబుల నిర్వారఁజేష్టలం బక్కనిలిచి చూచుచుండె. అప్పుడు రాజు మృగరాజవిరాజమానయగు నా రాజయువతిని గని, మోహించి, యిదియెవతె? యని కొంతదనుకఁ దర్కించి, వెనుకఁజనమువుస్సంక్రమణంబునంబట్టి రాజకన్యకఁగా రాద్ధాంతీకరించి, తన సేనం బురికొల్పి, యీయుల్లుమృగంబులం జంపి యాచంపకగంధిం గొనిరం డనుడు మృగయులు మృగంబులఁగవియ నవియుఁగఁబలింపనున్న నివారించి, పరేంగితజ్ఞానిపుణుఁడును, సర్వభాషాకుశలుండు నగు మృగరాజు నిజహస్తంబెత్తి మనుష్యవాక్యంబుల మనుష్యభాషను నిట్లనియె. ౧౭౪.

మృగరాజు రాజునకు రాజనీతి చెప్పుట.

గీ. బుద్ధిబలమున నెల్లఁగుఁబోనరవలయు, సందుఁబృథివీపతుల కవశ్యంబు మఱియు
రాజధర్మంబు గహనంబు రాజచంద్ర, యెఱుఁగఁజెప్పెద విను మది హితము గదుర.

సీ. ఇంద్రియబంధంబు నిష్టధీసచివవాక్యప్రవర్తనమును, విప్రహితము,
పురదుర్గరక్షణంబును, ప్రజారామపాలనంబును, మహీపాలజయము

కాలోచితవ్యయ, మాలమునందిచ్చు, మతరక్షణంబును, మనుజహితము
నశ్వేభయానంబు, నస్త్రశస్త్రకలాపపరిచయంబును, గవిబుధులమైత్రి
మఱియునవరోధజనరక్ష, మంత్రగుప్తి, కొడుకులకు నేనిస్వాతంత్ర్యమిడకయుంట
నెఱిఁగికొనరాజధర్మంబులివియసుమ్మి, వీనిఁదవిలినరాజభివృద్ధిఁజెందు. ౧౭౬.

వ. ఈచెప్పినధర్మంబులకు వైపరీత్యంబుగఁబ్రవర్తించుచు బ్రాహ్మణావజ్ఞతయు, బలవద్వైరంబును, దుర్మంత్రిసంగతియు, అలభ్యార్థాభిలాషయు, భూతహింసయు, ద్యూతచౌర్యమద్యంబులును, వేశ్యాగమనంబును, వేఁటయు నెవ్వండు సేయు నవ్వాఁడు నిజరాజ్యపదభ్రష్టుం డగు నని వెండియు. ౧౭౭.

గీ. మృగయ శాస్త్రాంతరంబులఁదగును బుణ్య, మనుచుఁజెప్పెడు నది నెమ్మి నరసి చూడ
శిష్టజనరక్షకొఱకును దుష్టశిక్ష, కొఱకుఁగాని జంతుహరంబుకొఱకుఁగాదు. ౧౭౮.

వ. అని మఱియును. ౧౭౯.

ఉ. నాకులమందునం బొడమి, నాకులకే నవిజేయమై దృఢా
నాకులశక్తిమై నలరు, నాకులగోత్రజులన్ మృగేంద్రులన్
నాకులభక్తితో నెపుడు, నాకులసన్నుతి నొప్పువాని నా
నా! కులకించి త్రుంపఁదగునా? కులధర్మము లేద? నీకిటన్. ౧౮౦.

చ. నరవర, యిప్డు క్రొల్పులులు నానుడి నాఁదలఁదాల్చి, యేవనాం
తరమున కేగ కిందణఁగి, దాయలజోలికి నేనిఁబోక యే
చొరుగునకో క్షుధం గడపుచు న్మునివృత్తి వసించుచుండు నె
త్తఱి నపకారమున్ సయిచి తాల్చెదు సైరణ చెల్లియుండియున్. ౧౮౧.

చ. తెలిసి మదాజ్ఞ యొప్పమను వీనిని వీనిబలంబు సంద్రముం
జెలియలికట్టవోలె నిలఁజేసెదుఁగానిసుమంత సన్నయీఁ
జెలఁగి త్వదీయసేనల నశింపఁగఁ జేయుట కిన్నియేల? యొ
క్కలఁతియ చాలు శస్త్రములు నస్త్రములుం గణియింప వింతయున్. ౧౮౨.

శా. నామాటన్ వినకుంటివేని ధరణీనాథా, భవత్సేన యీ
భూమిం గాలిడ కేగు నెచ్చటికొ! నీభూరాజ్యముం జెల్లెడున్
నీమార్గం బరయంగ నొండుగతి గా నేనెంచితిం గాన నిం
కేమై యుద్ధము మాని నన్ను శరణం బేతెమ్మొగిన్ లగ్గగున్. ౧౮౩.

చ. నరవర, నీకుఁగావలసెనా? యిది నాసుత దాన మిచ్చెదన్
దురమునఁగెల్చి బల్మి మెయిఁ దోకొని పోదు మనంగరాద యీ

తరుణి యు బాలు నీబలముదర్పము నాఁగఁగ దుష్టహారార్తమం
దరయ జనించె నందు ననుగాథపుఁడిచ్చిన నేను బెంచితిన్. ౧౨౪.

వ. అనిన నత్యంత కుతూహలాయత్తచిత్తుండై పుష్యకేతుండు పులికి నమస్కరించి
యిట్లనియె. ౧౨౫.

ఉ. దూరాలోచనశీల, కేవలము శార్దూలంబునా నిన్ను నే
నేరీతి న్మదినమ్ము వాఁడె హరివో? యింద్రుండవో? బ్రహ్మవో?
కారుణ్యంబున నన్నుఁ బ్రోచుపనికై కన్పట్టు రుద్రుండవో?
యేరో? తెల్పు మనంగఁ గ్రోలుపులి దా నిట్లందుఁ దెల్పెన్ గృపన్. ౧౨౬.

శార్దూలంబు తనపూర్వవృత్తాంతము చెప్పుట.

మ. హరిగా నింద్రుఁడఁ గాను చంద్రుఁడను గా నస్మత్పురావృత్తమున్
ధరణీంద్రోత్తమ, చెప్పెద న్వినుము గంధర్వుండ నేనొక్కఁడన్
హరపూజాపరతంత్రమానసుఁడ నొక్కప్డెల్ల రేవానదీ
వరతీరంబున నేఁడు పంబొసరిచె నర్తించితిన్ భక్తిమై. ౧౨౭.

తే. నిత్యమును నేను వేకువ నిద్ర లేచి, నిత్యకృత్యంబులను దీర్చి, నియమవృత్తి
తోడ రేవానదీస్నానమాఁడి, భక్తి నలఁగ సంధ్యాద్యనుష్ఠానసమితి దీర్చి. ౧౨౮.

తే. అచట నొకచోట బద్ధపద్మాసనుండ, నయ్యు నిష్ఠాగరిష్ఠుండ నగుచుఁ గడిమి
నింద్రియంబుల నరికట్టి యంతరయేని, దనుకఁ బంచాక్షరి జపింతు ధరణినాథ. ౧౨౯.

వ. ఇట్లహరహంబు నియమవ్రతంబునఁ బ్రవర్తింపుచు నొక్కనాఁడు మలయమారుతాది
రాగంబులు జంత్రిగాత్రంబుల మేలగించి సుస్వరంబున శివగీతంబులు వాడుచుంటి
నయ్యవసరంబున. ౧౩౦.

మ. తలుకుంబంగరు డాలు జీలి డాకు మేల్దవాటి నెమ్మేనునన్
గులుకుంగుబ్బలు వాలుగన్నులును పిన్నంబోలుతేఁగొను సం
దడుబార్వేంద్రుక లిందుబింబముఁ గస న్నిందించు నెమ్మోమునుం
గలనారీమణి యొొక్కతె వచ్చెను బుతుస్నానార్థమై యాడకున్. ౧౩౧.

ఉ. వచ్చి జలంబు లాడి యలబోపన నాతుక తేఁత్రపాయపు
న్నచ్చట గాన నేనుడుపుమూర్ఛనలం దగురాగమాలికన్
బ్రుచ్చిలి తెచ్చి గాలి చెవిఁబోసిన పోలి మనోజఖిన్నయై
చెచ్చెరవచ్చు నాకడకుఁ జెన్నలు వన్నలు కొన్ని చూఁపుచున్. ౧౩౨.

ఉ. మత్తిలి నాతి రాగరసమగ్నుఁడనై తగునన్నుఁజూఁచి పే
 రెత్తినలజ్జ నిల్వక పయింబడి, బిగ్గరఁగౌఁగలించుచో
నత్తఱి రెండుమూఁడుపసు లాఁగుము కూడదు కూడ దన్న నా
జిత్తజుబారి నప్పనముఁజేసి రమించె వివస్త్రయై నృపా. ౧౯౩.

వ. అట్టియెడ దానిమగ డరుగుదెంచి, భోగులక్రియ నేకీభూతులమై భోగక్రియలం దేలు మమ్మిద్ద్వారం గాంచి, కోపించి, నన్ను శార్దూలంబవు కమ్మని శపించి, యమ్మగువ కిట్లనియె. ౧౯౪.

మ. కులటా, నన్నిటు కన్నొఱంగి యొరుతోఁగూటంబు వాటించి స
త్కులధర్మంబెడలింతు గాన శునివై కోలంబవై పిల్లివై
మలభుక్కీటమవై పిశాచమవునై మాతంగివై వేశ్యవై
కలకాలంబుగ నేఁడుబాములును బోకార్మంచుఁదిట్టెన్ గృహన్. ౧౯౫.

వ. నే నపుడతనియడుగులంబడి నిర్దోషుండ నరసి రక్షింపు మని ప్రార్థించిన ననుగ్రహించి నీవు వ్యాఘ్రింబ వయ్యును గన్యాదానప్రభావంబునం జేసి, పురుషవ్యాఘ్రింబవై ప్రకాశింపఁగలవని శాపమోక్షంబు పలికి యెటయేనియుం బోయె. దానం జేసి నా కిట్టిరూపంబు ప్రాప్తం బయ్యెఁగాని శివపూజాప్రభావంబున జాతిస్మృతి మాత్రంబు చెడ దయ్యె. ఇది నాశాపమోక్షకాలంబు. ఇపుడ నీకికన్నియ నొసంగెద నని విధిదృష్టవిధానంబునఁ గన్యాదానంబు చేసి గరితలకుం గఱపఁదగు బుద్ధులు పేనవే లెన్నియేఁగల వవి యన్నియునుం గూతునకుం గఱపి, జామాతతో నంపి పుచ్చుటయు నతండును సపరివారుండై పురంబరిగి సుఖంబుండె ననంతరంబ. ౧౯౬.

చ. పులియును దేహముందొఱఁగి, పొల్పుగ ప్రాక్తనదేహమంది, ని
శ్చలముగ స్వర్గ మేగి యట సౌఖ్యములం దులదూఁగుచుండియుఁ
సలిపినకన్నె నీగికతన నృగుండను చక్రవర్తియై
యిల జనియించి తొంటిస్మృతి నేదక భూతల మెల్ల నేలుచున్. ౧౯౭.

క. అతఁ డపుడటువది వేసుర, సుతలఁ బ్రసాదింపు మనుచు శుద్ధాత్ముండై
శితికంఠుఁగుఱిచి యొక్కపు, డతులితమఁగఁదపము సేసె నాసమయమునన్. ౧౯౮.

వ. ఇంద్రాదిదేవత లెల్లరు దానార్హలగు కన్య లఱువది వేవు రీతనికి లభియించిన మనకు మనికిపట్టుల నుండంబట్టదని గణపతి నాహ్వానంబు గావించి వానితో నిట్లనిరి. ౧౯౯.

శా. సప్తద్వీప సముద్రముద్రిత ధరాచక్రంబు సర్వంబు సం
ప్రాప్తంబయ్యెఁదలంప నీతనికిఁ గన్యాదాన మర్పించుటన్

దృప్తుండై శివుఁ డిన్నివేలసుతులం బ్రత్యక్షమై యం జేర్పుమ
దృష్టం బీసురలోక మాతనని చేతోవీథి నూహింపుమా. ౨౦౦.

వ. దేవా, నీ వెట్టిదీ నతని నడి నారంభింపుమిష్టుండవ పుత్త్రికలకు మాఱు పుత్త్రుల ననుమనిన నతం డట్లకాక యని యనుమతింబునం బ్రవర్తిల్లె. అంత నీశ్వరుండు సగరునకుం బొడసూపి వరంబు వేడు మనిన నఱువదివేల పుత్త్రుల నిడుమనుడు నట్ల యిచ్చితి నని శివుం డంతర్ధానంబు నొందె. తత్ప్రసాదంబున సగరుండు షష్టి సహస్రసంఖ్యాకంబగు పుత్త్రులం బడసి సుఖవస్తి నుండెయును. ౨౦౧.

చ. మనమున నాటుకో ల్పవతె! సుమారమహాత్త్వ మదంతయు చెప్పనీ
వ్వనరుహగంధి నా సుత కృపాంబుధి నీసుతగా సుసంగడం
గొనుమన నక్కవేరుఁడును గోరిక సేరిక లిచ్చె నాడిల
క్ష్మిని గ్రహించి యుంచి నాఁ డేటి సుతా! యని జహ్నుసుతావతంసమా. ౨౦౨.

బ్రహ్మాదులు కావేరికి వరంబు లిచ్చుట.

వ. మందాకినీ, అప్పు డేలోకపాముద్రి యున్నమాసమిం జేసితిసని పగవ నేనును తల్లీ, మా మార్తత్రితయం బెప్పను సన్నాహ్నియుంచి యుండు. నీవు లక్ష్మీలోపాముద్రాఖ్యల రెండు స్త్రీరూపంబులును, గావేరీ సలాఖ్యల రెండు నదీరూపంబులును, బొందఁగలవు. అందుఁగావేరీ నదియందు సాగరసంగమంబుదనుక నుభయతీరంబుల నగస్త్యుండు శివ లింగంబులఁ బ్రతిష్ఠించు. నీ తీరంబుల నున్న మనుష్యాదులకును మోక్షంబు సిద్ధించు. నీకడం గోటానకోటులు తీర్థంబులు క్షేత్రంబులు నొప్పుచుండు. అందు బ్రహ్మగిరియుఁ, బినాకివాసంబును, బ్రహ్మకుండంబును, భగండాశ్రమంబును, సప్తర్షితీర్థంబును, గనకాసంగమంబును, హంసపుష్కరిణియు, సూర్యపుష్కరిణియు, లక్ష్మణాసంగమంబును, హేమవతీసంగమంబును, శంఖతీర్థంబును, వశిష్ఠాశ్రమంబును, బశ్చిమవాహినియుఁ, గపిలాసంగమంబును, చంద్రపుష్కరిణియు, సింధుసంగమంబు, నను నీవదునైదునుం బ్రధానంబులు. ౨౦౩.

తే. మరణమునఁ గాశి ముక్తిక మాత్ర మగును, దెలఁగి నీ క్షేత్రముల సేవచేసి నేని
వాని కగు ముక్తియును భుక్తి గాన నీదు, క్షేత్రములు పెద్ద కాశికాక్షేత్రమునకు.

తే. తల్లి, కావేరి, నీజల ముల్లనల్లఁ, దాఁక వచ్చినవాయువు దాఁకె నేని
సకలజనులకు మోక్షంబు సంభవించు, నవ్విషయ మాను లెంతపుణ్యాత్ములొక్కొ?

వ. అపుడు విష్ణుండు కావేరి కిట్లనియె. దేవీ, నీవు నాదేవేరివగు నాదిలక్ష్మివి నేను నీ యాశ్లేషణసుఖం బభిలషించి శ్రీరంగంబున శేషశాయినై యుండెద. నీవును గుంభ

సంభవుననుమతంబునఁ గావేరియను నదిపై నీలశైలంబున మద్రూపుండగు కపిలునిచేఁ బ్రార్థింపంబడి కపిలయను పేరునుం బొందఁగలవు. అని దేవతలం జూఁచి యిట్లనియె.

చ. నదులకునెల్ల మేటి యయినల్వగు గంగయు నీక వేరజా
నదికిఁగొఱంత యౌ ననుచు నానుడి యిక్కడ వేర కూల్వఁగా
నదనగునా ? సమస్తమును నారయ మీక యొడందఁదోఁచు ని
య్యది కడుభుక్తిముక్తులు సమర్పణచేసెడు సేవకాళికిన్. ౨౦౭.

తే. ఎఱుఁగ కంటిన వహ్ని యెట్లెటియఁజేయు, నట్లు కావేరి యును జను లాత్మలందు
నెఱుఁగ కాడినఁబాపౌఘ మెటియఁజేయు, నిది యథార్థ మటంచు మీ రెటిఁగి కొనుడి.

చ. తరణి తులాగతుండయి ముదంపడు నన్నెలరోజులు, న్మనుల్,
సురలును, సర్వతీర్థములు, శూలియు, బ్రహ్మయు, నేను, వృశ్చికం
బరయఁగ వచ్చుదాఁక ముదితాత్ముల మయ్యుఁగ వేరజానదీ
వరతటమందు నిల్తుము ధృవంబుగ నష్ట, ఫలంబు పెంపగున్. ౨౦౯.

తే. భూమిఁ గావేర్యరణి సంప్రభూత పుణ్య, సారవహ్ని తులామాస మాసతంబు
వలనఁ బ్రేరేఁచి నిట్టపర్వతమువంటి, పాపతూలంబు దహియించు నేఁపుమీఱి. ౨౧౦.

తే. భానుఁడల్ల తులాగతుం డైనయపుడు, గంగ, తనతల్లి, కావేరి, రంగశాయి
తండ్రి, యని భక్తిఁదలఁచు మఁదరలివచ్చి, నెలయు నన్నది నివసించి తొలఁగి పోవు.

సీ. శ్రీదేవి పరమేష్ఠి కాదఁబ్రత్యక్షమై మెలఁగు రేవత్యష్టమీదినమున
నదిరూపమును బొంది నల్వగు చైత్రమాసాది గతచతుర్దశీ దినమున
నంబుధితో సంగమంబొందు వైశాఖశుక్లతృతీయాఖ్య శుభదినమున
సహ్యశైలముఁ జేరి చనునల్ల పుష్యమాసమునందుఁబుష్య నక్షత్రమందు
మఱియుఁబుష్యార్క యోగ, జన్మర్క్ష, గ్రహణ, పాత, సంక్రమ, ణాదిత్యవార, పూర్ణి
మా, దినత్రయ, దర్శ, యుగాది ముఖ్య, పుణ్యతిథులందుఁ గావేరి పుణ్య మిచ్చు.

చ. తనరుక వేరజానది ముదంబున నన్నము వెట్టి విప్రునిం
దనియఁగఁ జేసినంత వసుధాతల మెల్లఁగడంగి దాన మి
చ్చినఫల మబ్బి వాఁడు నివసించు వికుంఠమునందుఁ గల్పముల్
చనియెడునంతదాఁక నని క్ష్మాసతి మున్ను వచించె ధర్మజున్. ౨౧౧.

క. కావున గంగాదులలోఁ, గావేరియ మేటి యనుచుఁ గ్రతుభుజు లెల్లన్
భావించి సేవసేయుం, గావలయును భక్తి సర్వకాలములందున్. ౨౧౨.

వ. అని నారాయణుండు దానతిచ్చెం గావునం గావేరి సర్వోత్కృష్టయనిన నెల్లరు సన్నుతిం ప్రశంసించిరి. గంగయుం దనగర్వంబు సర్వంబునుం దిగంద్రావి మాతృభావంబునం గావేరితో సఖ్యంబు వాటించి యథాగతకృతగమన యయ్యె. అది గావునం గాత్యాయనీ, నీవిందు సందియంబు పడంబనిలే దని పరమేశ్వరుం డానతిచ్చె నని చెప్పిన విని సంతసించి, నైమిశారణ్యవాసు లవ్వలికథావృత్తాంతం బెట్టిదని సూతు నడుగుటయును.

ఆశ్వాసాంతము.

సుగంధి. వేడికోలు రాకమున్న వేనవేలుసొమ్ములుం,
గూడునట్టి కోటికిచ్చి కోర్కెఁదీర్చు దాత, మే,
లాడువాఁడు కృష్ణరాజనాత్మజాతగుణాఢ్యనా,
యోడెదవు సుబ్బరాయనోమునో మహామహా.

మాలిని. వెలుగునుపలిప్రౌఢా, వేల్పుమన్నీల ఱేఁడా,
నిలుకడగలవాఁడా, నింగిపైనాటకాఁడా,
తలఁగనివగకాఁడా, తల్పరాకుండువాఁడా,
తులువలగమిసూడా, తోరపున్నెప్పుకాఁడా.

గద్యము. ఇది శ్రీమదనుమాతనోథయుః కవిమిత్ర, వెంకటయజ్వాగ్రపుత్ర, సమారాధితవిబుధ రాజ, శ్రీపాద-కృష్ణమూర్తికవిరాజ ప్రణీతంబైన కావేరీచరిత్రంబను పురాణరత్నంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

కావేరీచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీసుబ్బారాయాహ్వయ, ధీసచివవరావనైకదీక్షాశరణా
భాసురకరణా వేద, వ్యాసాదిమహామునీంద్రవందితచరణా. ౧.

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లనియె నట్లక్కవేరుండు లోపాముద్రం గొనినవెనుక జరిగినవృత్తాంతంబు చెప్పుమనినఁబార్వతికిం బరమేశ్వరుం డిట్లనియె. ౨.

చ. వనిత, కవేరుఁడత్తఱిని వారిజసంభవదత్తయైన య
త్తనయను దోడఁబెట్టుకొని, తారి, నిజాశ్రమభూమిఁ జేరి, స
ద్వినయవివేకసంపదలఁదేఱి, కుతూహల మొప్పఁజేయు నా
మెను వరలక్ష్మి యంచు నిటు మిక్కిలిగా వినుతించె భక్తితోఁ. ౩.

కవిరాజవిరాజితము.

జయజయ! దేవి, జగత్త్రియ సన్నుత శక్తి విహారిణి, సారగుణే
జయజయ! దేవి, సమస్త జగజ్జన సంతత పాలన లోలమతి
జయజయ! దేవి, నిరస్తమహాముని సంచిత ఘోరతరాఘచయే
జయజయ! దేవి, శచీపతి మానస సారస నిత్యనివాస రతే. ౪.
జయజయ! దేవి, కుశేశయ సంభవ సమ్మతకృత్యపరమార్థనుతే
జయజయ! దేవి, జనార్దనకల్పిత సద్గుణశక్తిసమాకలితే
జయజయ! దేవి, మహేశ్వరవిగ్రహసాధుమిళద్వరసంహనసౌ
జయజయ! దేవి, వశీకృతపర్వతశాసనముఖ్యసుపర్వచయే. ౫.

వ. అనివినుతించి మఱియును.

సకలచరాచరంబులను జనుపఁగఁ బెంపఁగఁ జేయు నేతవై
ప్రకటితసన్మహత్త్వమున భాసిలుచుండెడు తల్లి, నిన్నెఱుం
గక జడబుద్ధి నందినిని గా నెద నెంచుమహాపరాధ మిం
కకుటిలబుద్ధి సైఁపఁదగు నమ్మ! సతీ, యిదె నీకు మ్రొక్కెదన్. ౭.

అని సన్నుతించు కవేరునకుఁ బ్రాంజలియై లోపాముద్ర యిట్లనియె. ౮.

నిరుపమకీర్తిసాంద్ర, ధరణీవిబుధేంద్ర, తలంప నీకు వా
గ్వరునకు హెచ్చుకుందులు ధ్రువంబుగఁ గల్గవు మీర లియ్యెడన్
గురువులు నాకు నీవిటు ననున్ నుతియించుట న్యాయమయ్యా, కూఁ
తుర నని వేఁడుకొందు దయతోడుతఁ జూడుఁగదయ్య మ్రొక్కెదన్. ౯.

అని వెండియు. ౧౦.

తలిదండ్రులకు సేవ దవిలి చేయునతండు స్వర్గలోకమునందు సౌఖ్య మందుఁ
దలిదండ్రులను గొల్చి వలఁగొను నాతండు భూప్రదక్షిణపుణ్య మందుఁ
దలిదండ్రులపదంబువులు చల్లుకొనునంతఁ దలర గంగాస్నానఫలమునందుఁ
దలిదండ్రులమొదంబ దలరఁ జేయునతండు సర్వదేవప్రీతి సౌఖ్య మందు
బ్రదికియున్నప్డు తద్వాక్యవర్తనంబు, వెనుక నేఁటేఁట మృతతిథి విప్రపూజ
యవలఁగయఁబిండదానంబు నరసుమూఁటఁ, బుత్రులకుఁజెల్లుఁబుత్రత ధాత్రిలోన.

గురునిం దల్లిని దండ్రినిం ద్విజాలనుం గోపించి హుంకారముల్
పొరిఁ జేయుచు ధిక్కరించు నతఁడాసోమార్కతారంబుగా
నరకంబంది యనంతరంబున నరణ్యప్రాంతదేశంబునం
బరివర్తించును బ్రహ్మరక్కసియునై ప్రఖ్యాతి పాపాత్ముఁడై. ౧౨.

గురువర, నీకు సేవొనరఁగూరుమకూఁతురఁగాన భక్తిమై
నరతము సేవసేసెద ననింద్యచరిత్రుఁడ వీవు నీకు సే
వరయఁగ నెవ్వసేయునది యయ్యది యెల్ల ను దెల్పుచుండు మి
క్కరణిఁ వచించెఁ జుమ్మి యలకుంభభవుండును సన్నుతించుచోన్. ౧౩.

అని కవేరునొడంబరిచి దినదినంబును లూనిత పూజార్థ పుష్ప పత్ర ఫల కంద మూలయు, సమ్మార్జిత వేదికయు, ఆనీత నిత్య కర్మానుష్ఠాన జల బర్హిరాదికయు నై సేవింప నతండు నలరి యయాశ్రమంబున నింద్రాది బృందారక బృందంబులతో ననుదినం బానందించుచు సుఖంబున్నంతం గొంతకాలమున కకావేరి తండ్రి కిట్లని

కావేరి గురునసుమతిఁ దపంబుసేయుట.

చ. మునికులవార్ధిచంద్ర, విను పూర్వమునందుఁ జతుర్ముఖుండు నన్
ఘనతప మాచరింపఁదగుఁ గన్నియ, నీవని చెప్పె నంతయు
న్మనమున నీకు నుం దెలిసి నల్వగుచున్నదియే కదా! దయం
గనుఁగొని నాకు నాజ్ఞ యిడఁ గాఁదగు భక్తిఁ దపం బొనర్చెదన్. ౧౫.

వ. అనుడుఁ గవేరుం డనుమతించి తల్లీ, నీయుల్లంబు వచ్చినవిధంబునం బ్రవర్తిల్లుమనిన నక్కావేరియును. ౧౬.

చ. పితరులయాజ్ఞ నట్లుకొని, పెంపగు భక్తియు నిష్ఠ యొప్ప నా
క్షితిధర కన్యకా ధవునిఁ జిత్తమునందున నిల్పి, కుంభజుం
బతిఁగ వరింపఁగోరి, సుతపం బొనరించె మహామునీశ్వరుల్
నుతు లొనరింపఁగా నపు డనూనఫలప్రద కాననంబునన్. ౧౭.

సీ. పవలు రేయును రెండుపర్యాయములు తిని గురుతరంబు తపించెఁ గొన్నినాళ్లు
పవలేదిరే యొక్కపర్యాయము భుజించి గురుతరంబు తపించెఁ గొన్నినాళ్లు
పట్టపగట నొక్కపర్యాయము భుజించి గురుతరంబు తపించెఁ గొన్నినాళ్లు
పవలు రేయును నొక్క పర్ణమే గుడుచక గురుతరంబు తపించెఁ గొన్నినాళ్లు
ఓలి రెండును మూఁడును నాలుగైదు, నాఱు నేడును నెనిమిది యాఱుమూఁడు
బదియు రోజుల కొకొక్కపరి భుజించి, గురుతరంబుగఁ దపియించెఁ గొన్నినాళ్లు. ౧౮.

ఉ. మెట్టక లేచి, కాలు తొడమీఁదఁ దగుల్కొనఁ జేసి, యొండుకా
ల్బొటనవ్రేలు నేలపయిఁ బొల్పుగ నిల్పియు, నూర్ధ్వబాహయై
నిట్టన నిల్చి, భాస్కరుని నిర్భరతం గనుఁగొంచు నెమ్మనం
బట్టిటు పోవ నీక, తప మాఘహిరా స్తమయంబు బొనర్చెదున్. ౧౯.

సీ. కనకనలాడు నిప్పులను గ్రక్కుడు వేసవిఁ బంచపహ్నిమ
ధ్యంబులి, కాళ్లదిట్టి తర్లఁగ నీయని వానకాలరే
ఆనవరని బండబండి, హేమ మొత్యనఁ జిమ్మెడు సీతుశేళనీ
టితం తలబంటి ముస్గి, ప్రకటంబు తపించె మునీంద్రులెన్నఁగాన్. ౨౦.
కలనైన నన్యృతంబు వలుకదు జంతుహింసాకర్మ మనఁగనె సాద్విఁ దలఁచు
పవివేకుల యధృచ్ఛనైన మాటాఁడదు వృథగ వాగ్వ్రియము గావింపఁబోదు

సుమిత్రుల సౌఖ్యసమము గాంచెడుఁబగులబాధలు విని పరితపించు
సమరణము లసహ్యంబు లని రోయుచు నిహాసుఖం బన్నచో సేవగించు
జలస్థము శైలరాజఁడేజరిల్లు, జంగమస్థావరంబుల సంఘమందుఁ
సమశివబుద్ధి నిల్పి తాఁబరము నాగుచుఁ, గొలఁదిమీఱె లోపాముద్ర గుణసముద్ర.
కన్య యనన్యసామాన్యంబుగ మునులు దలంకఁదపంబునం బ్రవర్తించుచుండె.
తత్తపోమహత్త్వంబునఁ గవేసుండు కుబేరసదృశుండై యొప్పి, ముప్పదిరెండుయజ్ఞం
బులు సంపూర్ణదక్షిణాకంబులుగా నొనరించి, విప్రజనంబుల గోభూహిరణ్య రత్నాం
బరాభరణాదులఁబరితుష్టి నొందించె. అతనియాశ్రమంబున క్షుధితుండును, పిపాసి
తుండును, దరిద్రుండును, దుఃఖియు, మందభాగ్యుండును, మందున కైన సౌఖ్యడనుం
గానరాఁడు. ఇట్లధిక విభవంబునం దేజరిల్లుచుండఁబది వేలవర్షంబు లతిక్రమించె నప్పు
డొక్క దివసంబున. ౨౨.

అగస్త్యుండు లోపాముద్రం బెండ్లియాఁడుట.

క. మున్నీరెల్లను బుక్కిలించిన మహాత్ముం డయ్యగస్త్యుండు ది
వ్యాన్నత్యంబున సౌఖ్యదోఁజను వాఁడయ్యాశ్రమంబందునన్
ము న్నీక్షించెఁగృశోదరిన్ గుణఝరిన్ భూతప్రపంచేశ్వరిన్
బన్నం బూఁడ భవాబ్ధి నీదుతరి లోపాముద్రికాసుందరిన్. ౨౩.

మఱియు నొక్కచో నూర్ధ్వబాహయు, నాసాంత విన్యస్తలోచనయు, ఆపాద
విగుప్త కేశయు, భూస్తత్వక్పరిధానయు, సర్వభోగవివర్జితయు, నై పరమేశ్వరు నే
కాగ్రచిత్తంబున ధ్యానించుచుం దపంబున్న యక్కన్నియం గని, యగస్త్యుండు దన
ధైర్యంబు సర్వంబునుం దిగఁద్రావి, తదంతికంబునకుం జని, తన్నాలింగించి, నీతపః
ఫలంబ నైవచ్చితి నన్నుం బతిఁగ వరింపు మనుటయు నామె యల్లనల్లనఁగన్నులం
దెరిచి చూచి, బహుమానపురస్సరంబుగ నమస్కరించి, యర్ఘ్యపాద్యాద్యుపచారో
పచితుల యథోచితాతిథిపూజ లొనరించి, యలరించి, వేనవేలు వరంబులం బడసి,
మహాత్మా, సర్వాంతర్యాముల మగుమనకు దాంపత్యంబు భగవన్నిర్మితంబ; నీవు
విష్ణుండ వేను లక్ష్మి, నీవు శివుండ వేను శివ, నీవు బ్రహ్మ వేను సరస్వతి, నీ వింద్రుండ
వేను శచి, నీవు దేవుండ వేను దేవత, నీవు మనుష్యుండ వేను మానవి, నీవు పురుషుండ
వేను ప్రకృతి, నీ వయోనిజుండ వే నయోనిజ, మఱియు నీ వేయేరూపంబు లందిన
నాయారూపంబు లందె నిన్నుఁబొందుదు. ఇపుడుఁగ వేనునఁగన్నె నైతిఁ గాన

నతండు దాతయై నన్ను నీకిచ్చి వివాహంబొనరింపుఁగాక; "నదివై పుణ్యతీర్థంబులు దివ్యలింగక్షేత్రంబులునుం గలిగి పుణ్యప్రదవై లోకత్రయోపకారిణివై మెలంగు" మని యిచ్చిన బ్రహ్మవరంబు దృఢీకృతం బగుఁగాతమని యొడంబరిచి, తదనుమతంబున దండ్రికడ కరిగి కుంభసంభవాగమనం బెఱింగించిన నతండును సంరంభంబున సప్త మహామునులం గూడి యెదురేగి తోడితెచ్చి, భద్రాసనంబున నాసీనుం జేసి, ఇంద్రాది దేవతలెల్లరు నుం బైనుండి కనుచుండ, మధుపర్కం బొసంగి, నానాలంకారాలంకృతయగు నాలోపాముద్ర విధిన్పష్ట విధానంబున నిచ్చి, విశేషవైభవంబున వివాహంబుగా గావించి, చతుర్థదివసాంతంబునఁ బ్రయాణాభిముఖియగు తను జాతం బిలిచి, తన తొడపైఁ గూరుచుండంబెట్టికొని, కన్నీటఁదడిపిన శిరంబు మూర్కొని యుపలాలనంబు సేయుచు నిట్లనియె.

కవేరుండు లోపాముద్రకుఁ బతివ్రతాధర్మంబులు సెప్పుట.

క. తల్లీ, భద్రంబగు నీ, వల్లభునింగూడి పోయి వచ్చెదవఁటె! నీ
వెల్లపుడు పతనిమాటల, నుల్లంఘింపక మెలంగు మొగి నీడ పలెన్.

సీ. పాదము ల్గడిగి నీపయ్యెఁటఁదడియొత్తి విభుని వీవనలతో వీచవమ్మ
భోజనాంతమునందు భుజియింపు తత్పాత్ర నిదురబొందిన వెన్కనిగురబొమ్ము
లేవకున్నప్పుడ లెమ్ము పిల్చిన యేనిఁజేఁబనివిడిచి సెచ్చెర గమింపు
పనియున్న సుఖసుప్తుఁడును సుఖాసీనుఁడు నైయున్నచో లేపకమ్మ యెపుడు
జీవితేశ్వరు సెవలోన నేవగించి, సారెసారెకుఁబోరెదు సాగసాక్షి
నీక్షణము సేయునొల్లకు మెల్లవేళ, భయము భక్తియుఁ గదురంగ వలయు మెలఁగ

క. పరపురుషు లెంతసుందర, తరు లైనం దపులటంచుఁ దల యొత్తకుమీ
వరుఁడెంత హీనుఁడైనను, వరదైవం బనుచు నమ్మవలయున్నాయీ.

తే. పసపు, కుంకుమ, కాటుక, వలయములును
భూషలు, కర్ణాపకంబును, ముక్కుఅయును
గమ్ము లుంగ్రముల్, కేశబంధమ్ము, కంఠ
సూత్రమును బాయఁదగనివి సుదతి కెపుడు.

సీ. ఎపుడు భర్త్రాజ్ఞలే కుపవసింపఁగఁబోకు కలియఁబిల్చిన యడ్డుఁజెల్లఁగఁజనుము
వలువ మాసిన నాఁడు పరుఁజూడ కధిపతిఁజూచి దివాకరుఁజూడక మును

పోటిపై గడపపైఁ జేటపై శుష్కకాష్ఠమ్ము పైఁ గూర్చుండక కిమ్ము విడకు
కలు దడియుండఁగ నీరాడ కెపుడేని చరణతీర్థము గాంగ జలము సుమ్ము
సతులు పతినిఁ గాక శంకరు నైనియుఁ దలఁప జనదు జపము, తపము, తీర్థ
యాత్ర, మంత్రసాధనాదిక మెల్లను, పతికిఁ బతియు చూవె! జగము నందు. ౨౯.

పరపురుషు నెవతె గేలా, కరదృష్టిం జూచు దానికన్నులు యముకిం
కరు లగ్గి నెట్టఁగాలిన, సురియల నూగులను బొడిచి స్రుక్కింతు రొగిన్. 30.

పతినిఁ గాదని నుడివిన సుదతి వచ్చి, రేట్లలను మిక్కుసందిదియు పుట్టు ధరణి
మగనిపైఁ గొండెములు చెప్పఁ దగిన వినుము, గాన చెవి సౌర కరఁగినతగర మనుచు.

పతి విడనాఁడి యొంటిఁ గనుభోగమునం దిచెఁ ద్రొక్కనారి యీ
క్షితి విధవాంగనా సమతఁ జెందని నీచశవంబు నెన్నఁబ
ల్పతిగత కామమెల్లను తగి చెప్పిన సర్వసుభోక్తికెల్లన్
సతత మనస్స్థిరయి మెలఁగు సజ్జనసంతతి దేహినార్థ్సియై. 3౧.

పతియాజ్ఞ వడసి హారతిగ్రి ప్రతి ముక్కఁదు దక్కునరకభాజక మగుటన్
బ యుండఁగ నుపోష, ప్రతి ముసరింపఁగ రాదు వనితామణికిన్. 33.

బ్రహ్మవిష్ణ్వాది దేవతల్ ప్రతిగ్రహింపఁ, సంతసంగ మెలఁగు పతివ్రతావతంస
మరసి పొగడి నమస్కృతుల్ పరంగ్రీని, బాపటాలమ్ము లెల్లను బాపు ననుచు. 3౪.

పతి వగచె నేని వగచుచుఁ గుతుక మొందఁ, గుతుక మందుచు చూరేగిన నతిమలినతఁ
బ్రకత జెందుచు నీల్గిన నీల్గు నెలఁత, యనుఁగ నియోఁడఁ బడుఁ బతివ్రత యనంగ. 3౫.
మనసునను వాకునను గాయమునను బతిక, హితముఁ గావించునది పతివ్రతయు కాని
పలుకు మానమాత్రి రక్షించుకొనుచుఁ, బతిని నిందించునది పతివ్రతయ కాదు. 3౬.

పతికన్న మంగళంబును, శ్రీకి గురునికన్న వేల్పు శ్రీకన్న మహా
స్మృతి విధవకన్నఁ గీడును, మతి నెంచఁగఁ గానరావు మహిళల కుండున్. 3౭.

కావున నీవు సాధ్వివిగఁ గాయము నీడవలె స్వామి లంగు, ను
విధవరబు, కామువురుఁ జెందుము, మిక్కిలిఁ బూజనీయుల
స్వవరఁ బుత్తొలం గనుము, నీయశో మెల్లజగంబుల నగ్నం
[illegible]లయింపు, మింపిడుము పుట్టినయింటికి మెట్టినింటికిన్. 3౮.

[illegible] బోధించుచు. లోపాముద్రా [illegible] సముచ్చ్వాస్త్రముఖి నక్కుమారం జేర్పుకొని,
[illegible] బజ్జ నున్న [illegible] దిక్కుమొగంబై యాపెం జూఁచుచు నిట్లనియె,

మ. ఇది కడుముద్దరాలు సడి కింతయు నోర్వదు, తల్లిప్రక్క చా
టుది, గడిదేర దెల్లరఁదటుక్కున నేర్వనిమాట లాడు నె
య్యదనున నెట్టులుండఁదగు నయ్యది యేమి రయెఱుంగ దక్కటా!
గదుమక నీవు నాదుక సుగందువు నెట్టులు చూఁతువో కదా! ౪౦.

చ. కడుపునఁగన్న కన్నియల కన్నఁబదింతలు పెచ్చునట్టిప్రే
ముడిఁగని పెంచి నీదుచెయి ముట్టఁగఁబెట్టితి నింక నీదువెం
బడిఁజను దెంచు నీనిసువుభార మదంతయు నీదిసుమ్ము దుం
దుడుకును దప్పి సైఁచి దయతోడుత నేలుకొను మయ్య, యెప్పుడున్. ౪౧.

వ. అని యనేకవిధ ప్రార్థనా చాటుకారంబులగు వాక్ప్రకారంబుల నల్లునియుల్లంబు రంజిల్లం జేసి, కూఁతునకు నరణంబుగాఁ దనదు సర్వస్వంబు నొసంగి, మగనితో నంపిపుచ్చె. అంత నమ్మైత్రావరుణియు సకళత్రుండై కాశికాపురం బరిగి సుఖం బుండె. అపుడు కవేరుండు వివాహమహోత్సవ దర్శనాగతులగు నింద్రాది బృందారక బృందంబులం గని యభివందనం బాచరించి, భవదాశీః ప్రభావంబునను, కన్యాదాన మహాత్వంబు వలనను, కృతార్థుండనైతి నింక నాకు వర్ణాశ్రమధర్మంబులు విని, ఘనతరంబగు తురీయాశ్రమ స్వీకారంబు నొంద డెందం బానందించుచున్న యది. అనిన దేవతలు "నీకోరినయది కైవల్యప్రదం"బని ధర్మము లెఱింగించుటకు బృహస్పతి న్నియోగించిన నతం డతని కిట్లనియె. ౪౨.

గురుఁడు కవేరునకాశ్రమ ధర్మంబు లెఱింగించుట.

తే. ఇచ్చి కుడిచిన బ్రదుకును విచ్చు సురణ, తీర్థములఁజావు నరులకు సార్థకములు
రణమునను రాజునకును దీర్ఘముల మఁగురి, కలదు మరణంబు పుణ్యద మనిరి మునులు.

వ. సన్యసించి బ్రాహ్మణుండు పుణ్యతీర్థంబునం జచ్చె నేనిఁబునరావృత్తి రహిత శాశ్వత బ్రహ్మలోకంబు వడయుఁగావున నాశ్రమచతుష్కంబునం దురీయంబు త్తమోత్తమంబు. అదిక్రమంబున నెఱింగింతుఁదొలుత బ్రహ్మచర్యంబు వినుము. ౪౪.

తే. తలఁప గర్భాష్టమాష్టమాబ్దములు, మఱియు, నలుఁబంచమషష్టాబ్దములను విప్ర
సుతులకుపనయనంబొనర్చుట కటంచు, నతులితంబుగవిన శ్రుతిస్మృతులు చాటు.

వ. ఉపనీతుం డగునతండు బ్రహ్మచారి నాఁబడు. అతండు గురుశుశ్రూషాపరతుండును, అగ్నికార్యతపోనిర్వాహకుండును, నియతేంద్రియుండును, వేదాధ్యయనసంపన్నుండును, గురుద్రోహ వాక్యత్యాజుండును, భైక్షాశనుండును, స్నానసంధ్యాద్యనుష్ఠాన తత్ప

వంధ్యుడుం గావలయు. అగ్నికార్యం బొనర్పక యడుచునతం డాతురుండై యేడు రాత్రు లవకీర్ణవ్రతం బొనర్చునది. కాంస్యభోజన, మధుపాన, మాంసభక్షణ, తాంబూలచర్వణ, స్త్రీనిషేవణంబు లొక్కపరి ప్రమాదంబునఁ జేసిన బ్రహ్మచారి యవకీర్ణి నాఁబడు. అంత కొన్ని ప్రమునం బటితుం డగు. నిషిద్ధంబులం దొలంగి, యథోక్త కర్మల వేదవ్రతం బొనరించుచు, స్వశాఖామాత్రమైన వేదంబుఁ జదివి, స్నాతకుండై గురునకుం దనకోలంటి ప్రియం బొనరించి, తదనుమతంబునఁ గులశీలగుణలక్షణాదులఁ దన కనువగు కన్యకం బెండ్లియాడునది. ౪౬.

అతఁడు గృహస్థుం డనఁబడును, క్షితియందున నెల్లవారికిం దనియ నిడఁ
జతురయునఁ దానునుం దన, నతనికి దాను నతనియట్టిఁ డన్యుఁడు గలఁడే. ౪౭.

గృహస్థుం డాతిథ్యంబును, పంచమహాయజ్ఞంబులును, శ్రాద్ధస్వాధ్యాయనంబులును, నెరవేర్చునది. శేకున్నఁ బతితుఁ డగు. మూఁడు నాళ్లుపోశన సంధ్యాపరిత్యాగి దుర్బ్రాహ్మణుం డనంబడు, సర్వకర్మబహిష్కృతుం డగు. స్నానమాడక కాశీవిషభోజియు, కర్మసేయక క్రిమిభోజియు, హోమమొనర్పక విణ్మూత్రభోజియు, పెట్టక పూయశోణితభోజియు నై నిరయంబందు. స్వధర్మనిరతుండును, బరనిందాపరాఙ్ముఖుండును, శ్రౌతస్మార్తరతుండును, సత్యవాదియు నగునతం డుత్తమలోకం బందుం గలియ కున్న దురితంబు గావున దర్శాదిపర్వదినంబులం గాక, ఋతుదినంబుల నిజభార్యం గలియునది. ప్రాప్తకాలం బైన సమయంబులం గులకాంతం బొందినవాఁడును, బరదారగమనం బొనర్చిన మహాపాపియు, రౌరవాది నరకంబులం బొందెదరు. ప్రత్యహంబును యజన యాజ నాధ్యయ నాధ్యాపన దాన దానప్రతిగ్రహాది శాస్త్రోదిత కర్మ లొనరించుచుం బుత్త్రోత్పత్తిం గని, నడికిఁ గాలంబుగా నింటియాలిడ నింట విడిచి కాని విడువక కాని వనంబున కరగి, సభార్యుం డగు నేని సాగ్నిహోత్రుండై, గ్రామ్యాహార వ్యవాయంబులు దక్కఁ దక్కిన గార్హస్థ్య ధర్మంబు లొనర్చునరుండు వానప్రస్థుండు నాఁబడు. ౪౮.

ఇటులు కర్మ లొనర్చుచు నటవి నిలిచి, యాయుర్దాయంబు నర్ధంబు నరుగుదాక
నంతట విరక్తుఁడై భూసురాగ్రగణ్యుఁ డాచరింపఁగఁ దగుఁ దురీయాశ్రమంబు. ౪౯.

ఆ సన్న్యాసంబును కుటీచక, బహూదక, హంస, పరమహంసలన నాల్గుదెఱంగులు. అవిక్రమంబున నాచరించునది. త్రిషవణస్నానంబును, జతుర్థయామ భైక్షాశనంబునుం జేయుచుఁ బుత్త్రమిత్రాది స్నేహంబునం దగిలియుండు ద్విజుండు కుటీచకుండు. కర్మశ్రద్ధాపరుండు బహూదకుండు. సంయతాత్ముండు హంస. పిన్నదైనం బెద్ద

యైన విరక్తుండు పరమహంస. త్రిదండ, భిక్షాపాత్ర, శిక్య, కమండలు, దర్భపవిత్రంబులైదునుం గుటీచక బహూదకులు ధరించి, గాయత్రియుఁ, బ్రణవంబును, అష్టాక్షరియు, జపింప వలయు. త్రిషవణస్నానంబులు హంసపరమహంసలకుం గర్తవ్యంబులు. కుటీచకుండు నిందాస్తుతులంబలుకక, యేకాంతంబున నష్టాంగయోగనిరతుండును, జతుర్థకాలభైక్షాశనుండు నై పుత్రగృహంబున నైన నిలువ నగు. బహూదకుండు నిస్సంగుండై యొకచోటన నిలిచి యుండక వెనుకటి వానినెల్ల నాచరించునది. హంస యేకదండవిధానంబున శిఖామాత్ర విహీనుండై బహూదక సమధర్మంబుల శుచియై సర్వభూతసముండగునది. పరమహంస శిఖాయజ్ఞోపవీత విరహితుండై దండమాత్ర ధారియై కర్మలతెలుపునం బోక విరక్తుండై యుండునది. జ్ఞానంబునం గాని కైవల్య ప్రాప్తి లేదు గానసన్యస్తుండు, జ్ఞానంబు సంపాదించునది. లేక ప్రణవంబు నైన జపించుచు నుండునది. కానిచోఁబతితుం డగు నివి మొదలగుధర్మంబు లిందుఁగలుగ నని చెప్పినం గవేరుండు విరక్తుండై, తురీయాశ్రమ స్వీకారంబు గావించి, పరమ పదంబునొందె నని చెప్పి దేవదేవుండు కావేరీమహిమాధిక సూచకం బగునొక్కకథ తెలుపువాఁడై దేవేరి కిట్లనియె. ౫౦.

త్రిగుణ్యుపాఖ్యానము.

క. దేవీ, పావన మగునీ, కావేరీమహిమ దెలుపుకథ యొక్కఁడునా
భావమునం బొడకట్టెను, నీవిప్పుడు దాని వినుము నే వివరింతున్. ౫౧.

చ. అతివరొ, తొల్లిటం ద్రిగుణి యన్ ధరణీసురుఁడొక్కఁడాలిఁ దా
శ్రుతినిచయంబులం జదువుచుం జనె గంగను జూడ నంతలో
నతులిత మర్ఘ్యపాత్ర మెనయం గొని కేల నెదుర్కొనెం బతి
వ్రతవలె గంగ రాకఁగని బ్రాహ్మణుఁడిట్లని పల్కెఁగుల్కుచున్. ౫౨.

క. ఎవ్వతె వివ్వనమున నీ, వివ్విధమున నర్ఘ్యహస్త వెటువ్రాయెద న్రా?
యెవ్వనిఁగొలిచెదు తలపున?, నవ్వా, యది చెప్పుమన్న నాయక యనియెన్. ౫౩.

తరల. అమరదీర్ఘిక నేను నిన్గను నాస వచ్చితి నింతద
వ్వమర నాదగు నర్ఘ్యపాద్యము లర్చలుం గొనుమీ యనన్
విమలవాక్యము లాలకింపుచు వీతకల్మషుఁడా ద్విజో
త్తముఁడు మ్రొక్కుచు నిట్లుపల్కె నుదారవాక్య సముద్ధతిన్. ౫౪.

శా. తల్లీ, నాదగు మ్రొక్కు లెక్కొనుము నేఁ దాత్పర్యంబునం దెల్పు మీ
తెల్లంబై తగురీతి నుత్తమము మద్విఖ్యాత వాక్కోటికి
న్నెల్లం గ్రుంకఁగఁ బెంపు నుండుఁగుడుల శ్రీకాంపిల్లి జన్మించి ది
వ్యోల్లాసంబున నొప్పు నీదు వికృతం బూహింప నానే మొకో? ౫౫.

వ. అనినం గంగ యిట్లనియె సదయాత్మ, వినుము బ్రహ్మఘ్నుండును, సురాపియు, స్వర్ణస్తేయియు, గురుతల్పగుండును, వీరి నల్వురిం గూడినవాఁడు నీయేవురును మహాపాతకులు. తల్లిదండ్రుల, నన్నదాతల, నిల్లాండ్ర, గురుస్వాములం జంపినవాండ్రు పాతకులు. పశుఘ్నుండును, పరపత్నీగుండును, పరపాకాశనరతుండును, పరద్రవ్యాపహారియును, పరనిందాపరుండు ననువీం డ్రుపపాతకులు. దేవబ్రాహ్మణదూషకులు, శూద్రాన్నభుక్కులు, శూద్రసేవకులు, వృషలీపతులు, నిషిద్ధయోనుల శుక్లంబు విడిచినవారు లోనగుపాపిష్ఠులు పాపశోధనహస్తంబు లెల్ల స్నానమాత్రంబున మన్నీరంబులం గలిపి, దేవతానీత దివ్యమాన ప్రభాభాసమాన విమానంబుల నెక్కికొని, పరమపదం బరుగుచుందురు. ఆపాతకంబులెల్లను నుదంగంబునం బరిణమించి వికృతిం గనఁజేసె. ఇది నేను ప్రతిష్ఠగంబునందుం గుల్మాసనంబునఁ గావేరిం బోకడం బెట్టుచుందు నని మఱియును. ౫౬.

చ. దురితలతాలవిత్రమయి దోఁచు కవేరజఁ జూచినంతనే
నరులకుఁ గల్మషం బెడలు నానుడి సత్యము నమ్ము మిప్పుడ
య్యరుణగభస్తియుం గులను నల్లనఁ జేరఁగ వచ్చె నాడ కే
నరిగెద నీవు రక్షణము నాయమ పొందెదిరో హితత్వముల్. ౫౭.

వ. మునిపుంగవుండు నాశ్చర్యమగ్నాంతరంగుండై, గంగాజలంబులం గృతస్నానుండై, సహ్యపర్వతంబు కడ కరిగి, కావేరింగని హస్తోత్క్షంబునం బ్రార్థించి యిట్లనియె.

చ. అలరఁగ నక్కవేరసుత నెలుగొందియు భక్తకోటికిం
గలికలుషంబులం దొలఁగఁగా నొనరించెదు తల్లి, నీకుఁ బ్రాం
జలి నయి మ్రొక్కుచుంటి నిద నన్మతి తోఁగని తెల్పుమమ్మ! నా
పలుకుల కుత్తరంబనుచుఁ బల్కి సుగింద దనుజ్ఞ నొందుచున్. ౫౮.

తే. పరమకళ్యాణి, కుంభసంభవునిరాణి, త్రిపథగామిని గంగ తా నిపుడు కల్మ
షమ్మునను నీ విపుల పకల్మషమున నాడు, మదికిఁ జూపట్టి రిది యేమిమహిమ? చెపుమ.

వ. అనినం భాగీరథీసహితయగు కావేరి యించుక నగి త్రిగుణికి ట్లనియె. ౬౧.

తే. త్రిగుణి, నేను మాతండ్రి ప్రేరేపణమున, నవని నెల్లర కుపకార మాచరింతు
నందునను బాపములు వొందవధికనిర్మ, లమ్మునఁదలిగ్తు నీవట్లుపొమ్ము సుకృతి. ౬౨.

వ. అని మఱియు నీవు యథాసంభవంబులగు పత్త్రపుష్ప ఫల తోయాదుల నొసఁగినంత యుపకారంబు ప్రాణుల కొనర్పు మనినఁద్రిగుణియుం గృతనమస్కారుండై నిజాశ్రమంబున కేగి యతిథుల కాతిథ్యం బొసంగుచుండె నంత నొకనాఁడు విప్రవేషంబున నభ్యాగతంబగు మూర్తిత్రయంబున కర్పించి తత్ప్రభావంబున వీతకల్మషుండై వెలుంగుచుండె నని శివుండు వెండియు. ౬౩.

శ్యేన త్రిజట సంవాదము.

చ. వనితగొ, లోమశుం డనెడు వానినిఁగన్గొని యాసుయజ్ఞుఁ డి
ట్లను గురుతల్లజా, నదులయందు లసన్మహిమాధికంబునం
గనఁదగు గంగకన్న నధికంబు కవేరజ యంచు నాకు మీ
రనయముఁజెప్పుట న్మనమునందున సందియ మాపహిల్లెడుఁ. ౬౪.

వ. అనిన లోమశుండు వత్సా, యడిగినయర్థంబు దేటపడ శ్యేనత్రిజట సంవాదాత్మకంబగు నొక్కపురాతనేతిహాసంబు గల దాకర్ణింపుము. ౬౫.

చ పుడమిని మున్ను బీద బ పుత్త్రులఁగన్నతఁడాహితాగ్ని, శ్యే
నుఁడను ద్విజుండు, లూనితిమనోరథుఁడై ఘనతీర్థయాత్రలం
దడవుచుఁగాశికాపురికిఁదారి యటం దగ సన్యసించి యు
న్నెడఁద్రిజటుండు నాన్నపతి యిట్లను మానికి వచ్చి మ్రొక్కుచుఁ. ౬౬.

తే. తీర్థములలోన నుత్తమతీర్థ మెద్ది?, నదులలోపల శ్రేష్ఠంపునదియు నెద్ది?
తెలియఁజెప్పు మనంగనాతిసుగుభిత్తుఁ, డిట్లు పల్కెను ద్రిజటున కెసక మెసఁగ.

తే. ధరణి నోరాజ, సాధుసందర్శనంబు, పుణ్యదం బగుతీర్థమై పొగడఁబడియె
బాహ్యతీర్థము లెన్నేనిఁబట్టిచూఁడ, దానితో నెన గావని తపసు లనిరి. ౬౭.

వ. అయినం జెప్పెదఁ బూర్వాపరసముద్రగాములగు నర్మదాదినదులకన్న జాహ్నవి శ్రేష్ఠంబు. దానికన్న నాసహ్యసాగరాంతంబు సర్వతీర్థమయంబగు కావేరి శ్రేష్ఠతరంబు. స్నానపానాదుల గంగాదినదులును, స్మరణమాత్రంబునఁగావేరియుఁబాపజాలంబులం బరిహరించుగావునఁగావేరి ఘనంబని కొనియాడంబడు. ౬౮.

శా. అంతేవాసివతంసమా, వినుము దేవారాధ్యుఁ డన్నారదుం
డెంతేభక్తిని గంగ నాడఁజని తా నీక్షించి గంగాయునిం

గాంతాకారతఁ బొల్చు దాని మదిలో గర్హించుచుం బల్కె నీ
కాంతాంగంబునఁ గల్మషంబు గనఁగాఁగా దీని కే హేతువో ? ౨౦.

వ. అనవుడు గంగయును. ౨౧.

క. స్నాతల పాతక మంతయు, నాతల మోచుటను గాదె నా దేహమునం
బాతకము చూడఁబడె నన, నాతో నసపత్నిఁ డిట్టులనియెన్ గడకన్. ౨౨.

మ. జననీ, నీదగు పాప మంతయును నాశంబందుమార్గంబు గ
ల్గినఁ జెప్పందగు నన్న జహ్నుసుత పంకేజాతపాత్రా, కనం
జనుసహ్యాద్రిసమీపమందుఁ గనకాసంగంబు కావేరిలోఁ
దనర స్నగ్గిన నచ్చోటన్ దురితముల్ దగ్ధంబగుం గావునన్. ౨౩.

క. దేవముని, నీకు నాకును, గావేరియు సర్వలోకగణముల కెల్లం
గావంగ వెలసెఁ గావున, నీ వేఁగుము సున్న యచటి కేనును వత్తున్. ౨౪.

వ. అని భాగీరథి యంతర్ధానంబు నొందిన నారదుండును గృతనమస్కారుండై కావేరి
కరిగి, ప్రార్థించి ప్రసన్నంబు వడసి, గంగ సకల్మష యగుటకును నీవకల్మష వగుట
కును గారణంబు సెప్పుమని ప్రార్థించినఁ గావేరి యిట్లనియె. ౨౫.

తే. శౌరిపాదప్రసూతి యీజాహ్నవికిని, బ్రహ్మమానసపుత్త్రినై పరఁగు నాకు
భేద మింతయుం లే దగ నఁబ్జభుని హరిని, సుప్రసాదమునను బాపరహితనైతి. ౨౬.

తే. కడఁగి జగమున లోకోపకారిణి నగు, నాకు నితరుల పాపముల్ దాక వందు
వలన స్నాతలపాతకములు ధరించి, వెనుక నాకడఁబోకడఁబెట్టు గంగ. ౨౭.

వ. అని కావేరి దేవముని కెఱింగించిన విధంబు శ్యేనుండు ప్రతిజటునకుం జెప్పె నని లోమ
శుండు బోధించిన శిష్యుండు సంతసించి కావేరితటంబున కరిగి, పిమ్మటఁ బరమపదంబు
నొందె నని శంకరుండు వెండియు. ౨౮.

గంగాయమునా సంవాదము.

చ. నదులకు సెల్ల మేటియయి నల్వగు గంగకు నెక్కుడై మహా
నదియగు నక్కవేరజ ఘనంబని తేలు మఱొక్క వృత్తమున్
బొదలం వచింతు విన్మ గిరిపుత్త్రిక, చిత్తము నొందుచోటికిం
గదలఁగ నీక సందియము గల్గదు దీనిని విన్న యంతటన్. ౨౯.

సీ. ఒకనాఁటి కాల మూఁదకలుషయగు సూర్యతనయ సెచ్చెలి గంగఁగనమి వగచి
తాను సరస్వతితో నెమకుచుఁబోవ నదికోటితో గంగ యెదురుపడియెఁ

దడిసినపుష్పంబు దలవెండ్రుకలు గ్రాలఁబొలుచుజాహ్నవిఁగని మ్రొక్కి యమున
బాష్పధారలఁబాదపద్మముల్ దడుపుచు ననుకంప దోఁప నిట్లనియె వనట
తల్లి, యేమె? సర్వనదీమతల్లి, నీవు, నను నుపేక్షించి యెట కేగినావె? నీదు
కబరి, వసనంబుఁదడిసినకత మదేమి?, తెలుపు మనవుడు స్వర్గ్నది పలికెనిట్లు. ౨౦.

శా. కాళిందీ, విను నేను నీనదులునుం గావేరికిం బోయి, త
త్కూలాలంబుల నాడి, పాపసమితిం గ్రేడించి పోనాడి, వే
నీలోఁ వచ్చుచునుంటి మందున మదీయాంగమ్ము సార్ద్రమ్మునం
గ్రాలుం గాని మఱొండుగాదు వగవోఁగం జూడు మోనెచ్చెలీ. ౨౧.

చ. అన విని సూర్యపుత్త్రి యను నమ్మ, మహానదికోటిలోన నీ
ఘనత వినంబడుం గద! యఖండతపోనిధులున్ సురాసురుల్
నినుఁదగఁగొల్తు రెప్పుడును నీవొకసన్నిధిఁ గాకకేగుటల్
విన వెరఁగయ్యె నంతయును వేడుక నోడ నెఱుంగఁజెప్పవే. ౨౨.

వ. అనిన నదియంతయుం జెప్పెద మొదట నాచరిత్రంబు విను మని గంగ యిట్లనియె.

సీ. తొలుత నబ్జజుకమండలువునఁదీర్థమై వెనుక నారాయణాంఘ్రిని జనించి
యంత భగీరథు డర్థింప శివుజటాగ్రమునుండి హిమవచ్ఛిఖరమునందుఁ
బడి పాటి జహ్నునికడుపునఁజొరి సాగరముఁజేరి పొదలెద రమణి, నేను
పతనవేగమున నాపాతాళముగ మహిభేదిల్లెఁదత్పాప మూదెనన్ను
దానఁదద్దోషశుద్ధికై నేను వర్ష, వర్షమును రవి తులఁజేయువాసరములు
మూఁడుపగులును గావేరి నాడి వచ్చి, చుందుఁగాళింది, డెంద మానంద మంద.

క. సాధుల కెవ్వం డహితం, బీధర నొనరించు వానికిహపరసుఖముల్
బోధయు నశించు నంచును, మాధవుఁడెఱిఁగించె మునిసమాజముతోడన్. ౨౪.

వ. ఇంకఁ గావేరిమహత్వంబు వినుము. ౨౫.

గంగ యమునతోఁ గావేరీతీర్థమహాత్వము చెప్పుట.

తే. బ్రహ్మచే ఘను బ్రార్థింపఁబడి యగస్త్య, నాలియయ్యు లోపాముద్ర యనఁగఁబరఁగి
యల కవేరుని కూఁతురై హరినిఁగొలిచి, వరము లంది సుతీర్థమై వరలుచుండు. ౨౬.

వ. కావేరీనదీ జన్మస్థానంబగుసహ్యాగిరియందు సప్తర్షికుండంబును, బ్రహ్మకుండంబునుం గలవు. అందాడినవాఁడు బ్రహ్మపదంబు నొందుఁ బిదపఁగ్రమంబున నగుతీర్థంబులలో నాగతీర్థమందలి పేడినీరు ద్రావినవాఁడు విషంబున కసాధ్యుండు, కనకాసంగమతీర్థం

బాడిన విష్ణులోకం బగు, నుత్తరతటంబునఁ బక్షకవనం బచటఁదక్షకాహి తపంబు గావించెనందు మహానాగంబు లిప్పటికిని బొడసూపు, దక్షిణకూలంబున నర్ధచంద్ర గిరియుఁదత్పార్శ్వంబున మత్స్యదేశంబునుగల యచట మత్స్యమూర్తి శివలింగంబుఁ బ్రతిష్ఠించె, దాని కొక్కింతదూరంబున నుత్తరతీరంబునఁబసపునిగ్గులు దేర దేవకపర్వతంబు. అందుఁడపంచి సుముఖ్యునిహూఁతుని కావేరీసంగమంబు నొందె; దక్షిణతటంబునఁగల్పకగిరియు, నసలఁగిపలాసంగమంబును, గజారణ్యంబును, శిలాతలవిభేదంబును, గోముఖంబును, సూత్రమాత్రంబులు; పిదప శ్రీరంగంబును జంద్రపుష్కరిణీతీర్థంబును గల యట రంగనాథుండను పరంధామం బొసంగు; ఉత్తరప్రతీరంబున వేదారణ్యక్షేత్రం బక్కడఁజతుర్థంతుండు శంకరు నారాధించి గజేంద్రుండయ్యె; మాఘశుక్లషష్ఠియు, వైశాఖకృష్ణషష్ఠిసప్తమలును, మీనసంక్రాన్త్యమాసపంచములును, వృశ్చికమాసచతుర్దశియుఁ, బంచమీభానువారంబులు నచట నీరాడినవారికత్యంతఫలప్రదంబులు; తరువాత దక్షిణతీరంబున మధ్యార్జునం బచట విఘ్నేశ్వరుం డీశ్వరు నారాధించి గణేశ్వరుండయ్యె; అప్పలఁగుంభఘోణంబు గురుఁడుకుంభగతుండగునపుడును, మఘాన్వితమాఘపౌర్ణమాసియందును స్నానార్థ మెల్లనదులు నరుదెంచు నపుడటఁగుంభేశ్వరుండు దర్శనమాత్రంబున పుణ్యం బొసంగు; ఉత్తరతటంబున జంబుకేశ్వరస్థాన మచట శిలాదుండు శివునిం గొలిచి నందికేశ్వరుం గనియె, సప్తమాతృకలుం గృతకృత్యలైరి, ధర్ముండు వృషంబయ్యె; దక్షిణంబున నుగ్రేశ్వరక్షేత్రం బచట దుర్గ శివు నారాధించి మహిషాసురుం జంపెఁ, బిదపఁబద్మేశ్వరుం డతనిఁగొల్చి తిలోత్తమ సౌభాగ్యంబు నొందె. అచటఁ జంద్రేశ్వరుండుండు. అట సింహమాసంబునఁగృష్ణపక్షషష్ఠియందు నధికఫలంబగు; దక్షిణరోధస్సున బ్రహ్మేశ్వరస్థానంబును; మఱియు ననేకపుణ్యతీర్థక్షేత్రంబు లుత్తరదక్షిణతటంబుల గలవు; చివర సాగరసంగమతీర్థం బుత్తమోత్తమంబు. అని వెండియును. ౭౭.

తుల రవి సేరియున్న నెలఁ దోయరుహాసన, యాడ కేగి నే
నిలిచెద మూఁడులోకముల నిల్చెడుతీర్థము లెల్లఁదజ్జలం
బుల నపుడుండు నట్టియెడఁబూయషు లాడిన మోక్ష మబ్బు నీ
పలుకులయందు సంతయినఁబట్టదు దబ్బర నీవు నమ్ముమీ. ౭౮.

అనిన సూర్యతనయ మనంబున నలరి గంగాదినదులం గూడి కావేరి కరిగి దురితంబులం బొలింగి సుఖంబుండె. ౭౯.

ఉ. నా విని సంతసించి గిరినందిని యిట్లను దేవదేవునిం
దేవర, నాకు వా కిడఁగదే! కనకానది వృత్తమంతయు
న్నావుడు శంభుఁ డక్కనక నాకులయక్షిణి తా సుయజ్ఞపు
త్త్రిప్రసృతయై కవేరునినదిం బడి పాఱె సముద్రమంటఁగన్. ౯౧.

వ. అనిన విని గిరినందిని సుయజ్ఞనందినియు గనకయుం గలిసి కావేరీసంగమంబు నొందిన
విధం బెట్లనుటయు శంకరుండు. ౯౨.

కనకాసుజ్యోతికోత్పత్తి ప్రకారము.

సీ. ధర సుయజ్ఞుండను ధరణీసురుండు సహ్యామలకగ్రామ మరుగు దంచి
శ్రీహరి గురియించి చేసె మిక్కిలితపం బతఁడు ప్రత్యక్షమై యతనికోర్కె
నరసి సుజ్యోతికయను కన్య నొసఁగి నీ విక్కూఁతురును వేడ్క యొసఁగ మెసఁగ
గజరాజగిరి కేగి కడుభక్తి నచ్చట నివసించు యక్షిణి నెమ్మిఁగూడి
తప మొనర్పుము మత్ప్రసాదమున నీమె, తీర్థరూపిణి యగునని తెలిపి విష్ణుఁ
డరిగె నంత సుయజ్ఞుండు నట్లుచేసి, తనువు విడనాడి వైకుంఠధామ మరిగె. ౯౩.

ఉ. అంతట నొక్కనాఁడలసుయజ్ఞునికూఁతురు నల్లయక్షిణీ
కాంతయుఁ జంత్రగాత్రముల గాన మొనర్చుచునుండ నాడకు
న్నంతస మొప్ప వచ్చి సురనాథుఁడు చూచి సుయజ్ఞపుత్త్రికం
గంతునిబారిఁజిక్కి తనకౌతుక మంతె యెఱుంగఁజెప్పుచున్. ౯౪.

ఆ. ఉవిద, నన్నుఁబొందు యుగసహస్రంబు లా, వెనుకఁ దీర్థరూపమును ధరింపు
మనిన నట్లుకాక యనుచు సుజ్యోతిక, తపనుమతిఁజెలంగి తనరుచుండె. ౯౫.

వ. అంతఁగొంతకాల మరిగిన వెనుక సుజ్యోతిక తపస్వినియగు యక్షిణింగని యిట్లనియె.

క. అమరపతి నిర్తితంబగు, సమయమ్మున నరిగెఁబెక్కుసంవత్సరముల్
సమయ మిది విడిచి తనువులు, గమియింతమె? నదులమగుచుఁగడలికిఁజెలియా. ౯౬.

వ. అనిపలికి సుజ్యోతిక నది యగుటయునుం గని యక్షిణియుం దక్షిణంబ కనకయను
పేరనదియయ్యె. అంతలో నింద్రుండు వచ్చి, సమయభంగంబు సేసి న న్నవమానిం
చితిరి గావున మీ రల్పతోయలగుదురని శపించి, తత్ప్రార్థనంబునం జేసి మఱలఁ
గరుణించి, అల్పకాలంబులో లోపాముద్ర కావేరియనం బొలుచు నపుడు మీశాప
మోక్షంబగు ననిచనుటయు, వా రిర్వును భగండక్షేత్రంబునకుంబోయి, కొంతకాలం
బున కాగితయగు కావేరింగని నమస్కరించి, తదనుమతంబునం గలిసి వరుణాలయుం

బునం బొందిరి. ఆసంగమంబునం దీర్థమాడినవారికి ముక్తి యగు నిది కనకాసుజ్యోతి
ర్వ్యాప్తిప్రకార మరిన భవాని భవునిదిక్కు మొగంబై యుండిరయ. ౯౮.

వింధ్యగర్వాపహరణము.

కల్లోలజాఁడస్నానింతిఁగొని కాశికి నేగిన యంతమీఁదట
వ్వలిపినదేమి ! దక్షిణదిశాగముఁడయ్యెనో వెండియుఁ ? నతి
తిలక మదెట్లుపొందెనో నదిత్వము ! సర్వమును న్విసంగ నేఁ
దలఁచితి నాన తిమ్మన సదాశివుఁడిట్లని పల్కె నామెతోఁ. ౯౯.

తొలఁ కవేరుఁడనుప నతఁడు సజాయుఁడై, కాశి కరిగి విభవకలితుఁడగుచు
నచ్చఁగొలిచి నిలిచి యున్న మహాయుగ, ము లయుతంబు నిమిషమ్ముగ గమించె.
అ య్యవసరంబున దేవదూత దేవలోకంబున కేగి దేవేంద్రపురోగములగు దేవతలు
వినుచుండ నిట్లనిరి. ౧౦౧.

కల దద్రి, భూపక్ష కర్ణికాకృతి నమరాధివాసము మేరు వనఁగనొకఁడు
లక్షయోజనముల లక్షింపఁదగుగాని సూర్యచంద్రాగ్నులు చుట్టి ప్రహరి
దిరుగుచుండెద రది సురల కింద్రుఁడు వోలెఁబర్వతంబుల కెల్లఁబ్రభుతఁగాంచు
నప్పైఁడికొండ చూడ్కై మంధరం బొప్పఁగడల్చఁద్రచ్చఁగ నెద్ది కవ్వ మయ్యె
గరళగిరి సర్వగుణముల ఘనుని సుతుని, మందరంబును గొండలయందుఁ బెద్దఁ
జేసి నగరాజ్యపట్టాభిషేక మెలమి, నందఱును జూడ వేడుక నాచరించె. ౧౦౨.

అవృత్తాంతం బంతయు నారదుం డవింధ్యగర్వంబున నొప్పు వింధ్యంబున కెఱింగిం
చుటయు, ౧౦౩.

అయ్యెడ నయ్యహార్యము మహాకృథ మేరువమాఱు నన్ని రెయి
యొయ్యనయ్యర ధారిణమునఁదలయు నున్నతిఁ బెచ్చుపెఱింగి తాయఁగా
నెయ్యెడనార లయ్యెడన నే మణవంబులరిల్లఁగొయ్యలై
నెయ్యములేది యుండి రవనిం జెడిరయ్య గ్రహమ్ములగంబులుఁ. ౧౦౪.

అఖిలాండకోటి బ్రహ్మాండంబు లెల్ల నకొండడి విచ్చెను బచ్చికండలవఁగ
సూర్యచంద్రాగ్నులు సోలిది ఱెప్పను మాపు నడుచుదారులు కట్టువడియె మిగుల
నాకదాఁట జెవ్రునఁ జెమ్మటుకుగాఁ ధతమంబు నొకచో నెఱియ నెండయును గనండె
తర్కార్థ లుడిగిరో మా స్వాహా స్వధా వషట్కారంబు లనుమాట గలుగదయ్యె

లోకములు నాల్గుఁబదియుఁ జీకాకు పడియె, నన్న పానము లేదికి నబ్బవయ్యె
సురనరోరగముఖజంతువరచయంబు, లును యుండుట మంత్రించు వోజఁబడిరి.

వ. ఇట్లకాండప్రళయంబో యన బ్రహ్మాండంబు నిండఁ బెరిఁగిన యకాండ జగదుపప్లవంబు గావించుచుండె నందులకుం బ్రతిక్రియ నరయుం డనిన దేవతల్లపుఁ దల్లడం పడి, మముబోంట్ల కసాధ్యంబగు కార్యంబు నిర్వహింప నిల్వలారి యొక్కండు దక్కఁ దక్కిన వా రకాండయుక్కఁ గక్కింప నోప రతని వేఁడఁబో మన కవశ్యకర్తవ్యం బని గీష్పతిపురస్సరంబుగా వారణాసీపురంబునకుం బోయి మైత్రావరుణిం గని తత్కృతసత్కృతులై తాము వచ్చిన కార్యం బెఱింగించిన నతం డట్లకేల కియ్యకొని వారి ననిచి భార్యాశిష్యసహితుండై కాశిఁ బాయలేక బెదఁబాసి కదలి కతిపయప్రయాణంబుల వింధ్యపర్వతంబు కడకుఁ జనుఁ దెంచె నంత. ౧౦౬.

చ. పరువడఁ జేసు దెంచె ననికోరిక లీరిక లెత్త నమ్మహా
గిరికులసత్తముం డవనిఁ గ్రిందఁ గడంకువత్రోడ నమ్రుఁడై
పరమదయాసమగ్ర పరిపాలనరా మామని యర్ఘ్యపాద్యముల్
గురుమతి నిచ్చి భక్తి మదిఁబొంగఁగడు హెచ్చ నుతించుచున్నచోన్. ౧౦౭.

క. ఆశీర్వదించి యపుడు నగ, శ్రేష్ఠ వరుఁ డవ్వింధ్యశిఖరి కిట్లని పలికెన్
శశ్వత్ప్రీతిం బతికిన్ శాశ్వతసుఖమనుభవింతె? ఛాత్రపవిత్రా! ౧౦౮.

వ. అంతేవాసివతంసమా, మేము లోపాముద్రాసహితులమై దక్షిణాశాగతతీర్థయాత్రాచణశీలురమై పోవుచున్నవారము వృద్ధులము గావున మాకుఁబోఁ దెఱవు చూపి మఱలి వచ్చుదనుక యిట్లడంగి యుండు ముందుదలంపకుము వాతాపిల్వలఘ్నస్మరుల మశ్రు అుంగుదు కదా? యనిన గురూక్తుల కొండాడ రాక యగ్గోత్రవరేణ్యంబు దరిద్రగత మనోరథంబువలె నిజమనోరథంబు వ్యర్థంబగుడు పెరుగఁగమత్సరం బుడిగించుకొని పుడమి నడవొడంగి యుండె. అప్పుడు సూర్యచంద్రాదులకు స్వతస్సిద్ధ ఋద్ధగమనంబు సిద్ధించె. అగస్త్యుండును గృతకార్యుండై దేవమునిప్రవర ప్రశస్తాయమానుండగుచు దక్షిణాశామార్గంబు పట్టి సహ్యగిరి కరిగి, బ్రహ్మశిఖరంబునం బూర్వసముద్రగామిని [illegible] నివసించియుండె. నంతఁ గొంతకాలము జరిగిన యనంతరంబ [illegible] లోపాముద్రం జనకమండలుధారంబునఁ జొనిపి శిష్యులకప్పగించి తాను [illegible] వచ్చినచో [illegible] మహానదియై ప్రవహించు [illegible] యని [illegible]. ౧౦౯.

మహాస్రగ్ధర. జను లేవారీనిఁ బుణ్యాస్పదము శుభదముం సర్వపాపాపహంబై
చను నీయాఖ్యానముం సజ్జను లమరు నెడం సాధుదేవాలయాంతం
బునం గావేరీప్రతీరంబునను జదివినం బొల్చి విన్న న్నుతింపం
గను జీవన్ముక్తులై యోఘనులు శుభములం గందు రోమందయానా. ౧౧౦.

దినదినముం ద్రిసంధ్యలను దీనిం బఠించి యపుత్త్రకుండు పు
త్త్రునిం గను నేంటిలోన సిరిఁ ద్రోఁచులఁ దూఁగు దరిద్రుఁ డిద్ధరి
త్త్రిని శతవర్షముల్ మనును తింపఁ గతాయువు వేయు నేల నే
జనుఁ డెవ సౌఖ్య గోరు నది సంభవమందు నసంశయంబుగన్. ౧౧౧.

అని శివకుం జెప్పెను శివుఁ, డని చెప్పిన నలరి నైమిశారణ్యమునుల్
వినవలతు నవలికథయును, న్వినుపింపు మటంచు సూతుని న్వేఁడుటయున్. ౧౧౨.

ఆశ్వాసాంతము.

క. శ్రీమాస్థల్యపవిత్రగోత్రజుని, సుక్షీణవిభవాపేతు, కృ
ష్ణామాత్యాత్మజు, నఖిలలోకహృదయానందసంధాయి, స
త్ప్రామాణ్యవహుని, సాహితీనిధిని, సుబ్రాయున్ జగద్గేయునిం
బ్రేమన్ సంపదలిచ్చుచున్ సతతము న్వీక్షించుమీ శ్వేశ్వరా. ౧౧౩.

మాలిని. సురలకుఁ దలకట్టా, సూదులం గొట్టు కట్టా
పరమమునులపట్టా, పాపుకొన్నట్టిపుట్టా
వెరపుడిగినదిట్టా, వేలుపుం దాయ చెట్టా
దురితములను గొట్టా, తోరపుం దెబ్బవట్టా. ౧౧౪.

గద్యము. ఇది, శ్రీమద్దుసాతనోత్థయాకపుత్ర వేంకటయజ్వాగ్రపుత్త్ర, సమారాధితవిబుధ
జాల, శ్రీపాద-కృష్ణమూర్తికవిరాజప్రణీతంబైన కావేరీచరిత్రంబను మహాపురాణంబు
నందు ద్వితీయాశ్వాసము.

శ్రీ

కావేరీచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీమచ్చినకృష్ణపురా, జామాత్యనిసుబ్బరాయు నధికతరాయు
శ్శ్రీమహితకీర్తిఁ గేయుఁగ, గా మహి నొనరించి యే ల్సకలలోకేశా. ౧

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె నట్లు చెప్పిన శంకరుం జూచి శాంకరి యిట్లనియె. ౨

మ. వినుతాఖండయశోవిశేష, దయఁ గావేరీచరిత్రంబునుం
గనకాసంగమవృత్తమీవు దెలుపం గా వింటి సంకాశ మం
దెను నా చిత్తసరోరుహం బికను దత్తీర్థమ్ములుఁ గ్షేత్రముల్
వినుపింపం దగు నన్న శంభుఁ డగజ న్వీక్షించి తా నిట్లనున్. ౩

చ. చెలియరో, సహ్యపర్వతము చెంగటఁ గవేరునియాశ్రమంబునన్
దొలుతఁ గవేరజానదిఁ గనుంగొన నొప్పెడు బ్రహ్మకుండమున్
సలలితతీర్థ మొక్కఁ డది సన్మునిమండలవర్ణనీయమై
సలిలము లంటినం దురితజాలములం బొలియింపఁ జేయుచున్. ౪

వ. అందుఁ దులామాసంబున నొక్కనాఁ డాడినవాఁడు పంద్రెండేఁడులు గంగాస్నాన ఫలం బందుఁ దొల్లి బ్రహ్మదత్తంబగు నగస్త్యకమండలు వట నొడిగిల్లి గంగాజలంబు కావేరిం గలిసె దానం జేసి యది బ్రహ్మకుండంబు నాఁబడి బ్రహ్మదత్తవరప్రభావంబున బాపాపహంబై యుండు. నరుఁ డందుఁ దొలుత నఘమర్షణస్నానం బాచరించి క్షేత్రపాలురగు గణేశ కుమార హరి హర ధన దానంతులను సప్తర్షులను గొలిచి కృతకృత్యుం డగు. ఆమంబునఁ దీర్థశ్రాద్ధం బవశ్యకర్తవ్యంబు. ఏతత్ప్రభావసూచకంబగు నొక్కకథ గల దది యెట్టిదనిన. ౫

బ్రహ్మకుండతీర్థవృత్తాంతము.

మ. వనితా, శాకలనామరాక్షసుఁడు పూర్వంబందు గర్వంబునన్
మునివేషంబున నెల్లెడం దిరుగుచుం బుత్తెంచి యుచ్చొప్ప నగ

స్త్య్రుని వీక్షించి భుజింపఁగాఁ దగు నటంచును జేతులం బట్టి న
మ్మునిసర్వజ్ఞుఁడు గాలఁ దన్నె నసుర న్మోమోడి గాఢంబుగన్. ౬

వాఁడును దద్దయుంబున బ్రహ్మరాక్షసరూపంబునం బడి, పాతకంబులతోఁ బ్రాణంబులం దొఱఁగి, దివ్యుండును దివ్యస్త్రీసహస్రసేవితుండు నై కామగంబగు విమానంబు నెక్కి కొని స్వర్గంబునకు నిర్గమించె. ౭

జలజదళవిశాలాక్షీ, సలలితమగు బ్రహ్మకుండి జనులకు నెప్పుడుం
దెలియక పాడిన యేనియుఁ, గలిగించు నిష్టలోకకలితసుఖంబుల్. ౮

మఱియు నొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. ౯

ఒకనాఁ డీగిరి కేగుదెంచి విరటాఖ్యుం డొక్కకీశేశుఁ డం
తకము స్వర్గము దప్పి వచ్చిన ద్విజున్, గాఢాతపక్లాంతగా
త్రను, నీరాయువానిఁ, జూచి, దయ లోదైవారఁ బల్మావిషం
ద్గుకడుం జల్లనినీళ్లు తెచ్చి యొసఁగెన్ లోకుల్ప్రశంసింపఁగన్. ౧౦

బ్రాహ్మణుండును దజ్జలంబుల స్నానంబు గడిగికొని, యున్నినీళ్లు త్రావి, యాపండ్లు తిని, విగతశ్రముండై వానరుం జూచి యిట్లనియె. ౧౧

భయనంబేగదు ప్రాణవాయువుల నిల్వం బట్టి పోనీక నన్
దయ రక్షించితిగ వానరుండవగుచుం దల్కొత్తునీ వెవ్వరో?
నయ నాంగారుఁడవో? రమాధవుఁడవో? శాలీకజాతుండవో?
ప్రియ మొప్ప న్వచియింపు వావుడుఁ గపిశ్రేష్ఠుండు నాస్త్రాక్కుచున్. ౧౨

హరిహరపురందరాదులఁ, బరికింపఁగ నెవఁడఁ గాను వానరుఁడను నే.
విరటుఁ డనఁ జనెదు వాఁడను, ధరణీసుర, నీదుసేవ ధన్యుఁడ నైతిన్. ౧౩

అనిపలికిన యనంతరంబ వారొండొరులు సఖ్యంబువాటించి, తత్తత్ప్రదేశంబుల నిచ్ఛా విహారంబులం దేలుచుండుతఱి వానరుం డిట్లనియె. ౧౪

అవని నెల్ల రెపుడు సౌఖ్యమందఁ దలఁతు, రది మహాత్ముల కిడినన్ నర్థనయము
నరుల కెట్లనఁగ నాని వానరుల కెట్లు, దాన మిడి సౌఖ్యము పడుపు లందఁగఁ దలంతు. ౧౫

నని పని బ్రాహ్మణుఁ డిట్లను నీవరపర్వతమునందు నెసఁగెడు తీర్థం [illegible]
[illegible] కుండరం [illegible] సుని పేర నంకిత మగుచున్ [illegible]
[illegible] బ్రహ్మకుండంబు నఁ [illegible] దురితంబులం దొలంగఁ ద్రోసి [illegible]
విరటుం డట్లు నలిపి, [illegible] దివ్య [illegible]
[illegible] చేపనుండును, దివ్య [illegible] దివ్యుండును నై దివ్యవిమానంబు

నెక్కికొని, విప్రునికడకు వచ్చి త న్నెఱింగించి నీకతన నిట్లు కృతార్థుండ నైతి నని తనకర్ణకుండలంబు లతని కిడి దివి కరిగి సుఖంబుండె. ౧౭.

తే. దేవి, తీర్థములందు భూదేవతలకు, నోపినట్టులు భూమ్యాదు లొసఁగ వలయు నొసఁగనే నిట్టిశుభముల నెసక మెసఁగు, నొసఁగకున్నట్టి ధని పాప మొందు నిజము.

వ. ఉత్తమోత్తమంబగు కావేరీకనకాసంగమంబునం దోలుత జలమాడి, బ్రహ్మకుండంబున కరిగి గంగాదినదులం దలంచుచుఁ దీర్థమాడి బ్రహ్మయజ్ఞపితృతర్పణంబులును, బిండదానంబునుం జేసి, భూసురులకించుక సువర్ణం బొసంగి మూఁడునాల్గుదినంబు లట నిలిచినవాఁడు పురందరకల్పం బనిన విని గిరినందిని మనుష్యులకు దుర్జరంబు తెవ్వి యెఱింగింపు మనుడు నష్టేందుశేఖరుం డిట్లనియె. ౧౯.

క. దేవీ, నీయడిగినయది, దేవతలకు నెఱుఁగరాని తెఱఁగది నీ కే
నీవల నొకవచనమునం, దే వివరించెదను వినుము తెలియఁగ నెడఁదన్. ౨౦.

వ. బ్రహ్మస్వ దేవస్వ పితృస్వంబులును, యతి శూద్రానాథ సేవకవ్యభిచారిణీ విధవా జడ పంగ్వంధ పతిత పాషండి సురాప కృతఘ్నాదుల ద్రవ్యంబులును, దుర్జరంబులు అపహరించి కులంబు పోషించిన నది యగ్గివలన నింధనంబుం బలె నెఱియం జేయు. ఏకోద్దిష్ట నవశ్రాద్ధ మరణకాలికదానంబులు దుర్జరంబులు. ఇవి యిహపరసుఖాపహంబులు. ముదుకల్గు తలిదండ్రుల, గరితయగు సతిఁ, బుడుతఁడగు కొడుకునుం దన్నునుం బోషించుటకై దరిద్రుఁ డసత్ప్రతిగ్రహదోషంబు నొందఁడు. ఎట్టిదానం బైనఁ దీర్థంబులం బట్టరాదు. ఇది యిట్లుండనిమ్మింకఁ దీర్థరాజంబగు నా బ్రహ్మకుండి కాతీర్థమహత్వంబు వినుమని పెండిపాప. ౨౧.

మ. మునుఁ జండాలుఁ డొకండు దుర్జనుఁడు సంపూర్ణాఘయాంగుండు సే
సెను గోహత్యలు బ్రహ్మహత్యలమల స్త్రీహత్యలు న్వైనపేల్
మునివిత్తంబు హరించెఁ బెంచె నఘము ల్ఘోరక్రియాకోటులన్
జనసంఘైకవిహారుఁ డాఖలుఁడు తత్సహ్యాద్రి వర్తిల్లుచున్. ౨౨.

తే. అతిపక్లిన్న గాత్రుఁడై యాతఁ డలసి, ఘుంటి కాతీర్థమున కేగి యంటియున్న
చెమ్మటలు వాయ నొకనాఁడు సిసిరజలము, లాడి పోదారిలో నును బూడి పోరు.

తే. యమునిభటు లప్డు వాని సంయమని పురికిఁ దోడుకొనిపోలుం స్వామి సన్నిధమందు
[illegible] ప్రాంజలి యగుచు నిట్లు, పలికె నచ్చెరువడ [illegible] [illegible]
[illegible] పాలితుం దనుచుం మాభటుల నియ్యెడ నిన్నెఱుంగఁ గోరి
[illegible] దెచ్చినారు కట్టు! పోల్చి మాకు సత్తీర్థమందు నీ [illegible]

పాడితి నాగ్గినో సెలుఁగ వైనఁ దదీయఫలంబు శాల్మలీ
తూలయు నగ్నిఁ బ్రాలెఁ జెడఁ ద్రోసె నఘంబులు పూతుఁడైతి నో! ౨౬.
పుణ్యమూర్తి, నీవు పొమ్ము విశుంఠస్మ, టంచుఁబలుకు చున్న యంతలోన
విఘ్నభటులు వచ్చి నేఁ గొనిపోయి రా, మూల వింటె! తీర్థమహిమ గరిత. ౨౭.
అనిన నావందించి గిరినందిని దేవా, కావేరి నాసహ్యసాగరాంతంబు మఱియును.
గలతీర్థక్షేత్రంబు లానుపూర్విగా నాకెఱిగింపు మనిన శంకరుండు. ౨౮.
తరుణి, కావేరిక్షేత్రతీర్థములు పెక్కు, లందు నీవిన్న బ్రహ్మకుండాఖ్యమగ్ర
తీర్థముగసకాసంగమతీర్థమును ద, దంతరమున క్షేత్రములు మూఁడలగు వినుము.
మును హరిశ్చంద్రుఁ డను రాజముఖ్యుఁ డసుగు,
డెంచి బహుయజ్ఞములు సేయఁ దలఁచుఁ బడినె
నట హరిశ్చంద్రమను క్షేత్ర మది మహాఘ
ల ప్రదమ్మని నమ్ము మోలలల, మదిని. ౨౯.
రమణీ, పద్మజుఁడొంకా, రమునాసనముగ ఘటించి లలి నాశుభలిం
గము బూజించుట నగుక్షే, త్రము పుణవాసవ మనంగ తతపుణ్యదమై. 30.
మునుఁ గుబేరుఁడు చనుదెంచి తనర నన్నుఁ, గొలువఁ బ్రత్యక్షమై యటగోర్కెలిచ్చి
నాఁడ నందున నాతనినామమునను, క్షేత్ర మగుఁ బెద్దయై యెల్ల క్షేత్రములకు. 3౧.
పిమ్మట వ్యాఘ్రపాద క్షేత్రంబు గలదు తద్వృత్తాంతంబు వినుము. 3౨.

వ్యాఘ్రపాద క్షేత్ర వృత్తాంతము.

ధరణిం గోసులనూయువేటు వగుచుందలఁ త్రిశాఖాలయుం
డుసుభీమోక్ష్యలిత్రాఁ గవేరజనమీపార్శ్వతలరబందు డు
ర్భరఘోరాటవిఁ గన్నయాక్షిపుజలుఁ ఘోరార్యదులుం జుట్టిరాఁ
దను గాడుం గలయుంగఁ జేయుచుఁ గడింది దేట తెల్లంబు గాఁ. 33.
వ్యాఘ్ర పులిభయుంబు పుట్టినవనిలోన, వొక్క జంతువేనిఁ జిక్కదయ్యె
డాన నూరు మెదుపగా నొకఁ డబ్బమి, నదియయనధిక కాల మాగ తపమును.
ఇట్లు భగవన్నామస్మరణై కాహారశరీరంబుగా నున్నయెడ నొక్క నాఁడు వనంబున.
మగ్గాలుడాలు తీలుగఁ జేయుఁగాక జాలు మిసిమి మై మిరిమిట్లు విసరుదానిఁ
[illegible]
[illegible]
[illegible]
[illegible]

నపుడ కని బిడ్డ విడి వచ్చినట్టిదాని, ననయ మంభా! యనుచుం గడు నలయు దాని
వేల్పుటావునుం బోనిలేఁబెయ్య నల్ల, వ్యాఘ్రి మీక్షించె నేత్రపర్వంబుగాను. ౩౬.

వ. ఇట్లీక్షించి తత్క్షణంబ క్షుధాతురమగు నాశార్దూలంబు కొక్కపట్టుగునం బట్టి ఫట్టి కొనుటయుం దడఁబడియుం జడియక దూడు కిట్లనియె. ౩౭.

మ. పులిరాజా, యిదె నాదు మ్రొక్కు గొని సమ్మోదమ్మున న్విన్ము నా
పలుకు ల్లోకమునందు బిడ్డలపయి న్వాత్సల్య మెవ్వారికి
న్గలుగు న్భిన్నము లేక నీకుఁ బలెనే నాకున్ సుతప్రేమ వ
ర్తిలుఁ జిత్తంబున నందుకే వగతు నార్తిం గుంద నాకింతయున్. ౩౮.

మ. ఇల మీజాతికి ధర్మమే! పశువుల న్వీక్షించి భక్షించుటల్
జలజప్రోద్భవుఁ డిట్లుచేసెఁ దొలుతం జావన్న నేనింతయుం
దలఁక న్మై నలుచక్కి నాఅని దయో! నాకూన నాపోక కే
వలన న్గ్రుక్కెడు పాలురామి నుసు రేవాటంబునం దాల్చునో! ౩౯.

చ. కటకట! లేచి నిల్వఁబడి గాటము గ్రుక్కెడు చన్నుఁబాలునున్
గుటుకన గ్రోలలే దిటకునుం బడియుండిన చోట నుండె నె
త్తుట వస నత్తమిల్లుచును దొట్రిలుచు న్నిను వేను నాఁకటన్
మటమటలాడి మేసి చన మాన్పరి వచ్చితి నీకుఁ జొచ్చితిన్. ౪౦

వ. అని దైన్యంబు దోఁపఁ బ్రశ్నికి మఱియును. ౪౧

శా. వ్యాఘ్రాధీశ్వర, నే గృహంబరిగి నావత్సంబు వీక్షించి మే
నాఘ్రాణించి సుమంత చన్గుడిపి మిత్రాళి న్నిలం జేసి యే
శీఘ్రం బీడకు వత్తు మన్నిగొని నీజిహ్వాగ్రము న్సారెకా
నై మై ఘ్రాణంబులఁ జొన్పుచున్ రుధిరము న్మన్నించి గ్రోలం దగున్. ౪౨

క. వేలుపులగిడ్డిబిడ్డకు, బోలుందొలుచూలిబిడ్డ మునిముఖ్యునకే
వేలిమిపశ్వమ బొంకం, జాలను వన్నంపు మయ్య, చేయ్యనవత్తున్. ౪౩.

వ. అట్లయిన నావత్సంబు జీవించెడు నీయాఁకలియుం దీను లేని న్యాయం సన్ను నా వత్సంబునుం జంపినదోసంబు నీకానన్నంబయ్యెడు అని పలుకుచుం దనవత్సంబు తలంపువచ్చినఁ జెచ్చు పెటుఁగు శోకంబు మలఁపలేక దాని నుద్దేశించి. ౪౪.

ఆ. వడిగ నాఁటి నాకేలి తిడి నాకి కుడు నిమారు న్నాంత జేసి జేసి రాక్కుకి బిడ్డ,
జనని నేను నీకుఁ జనుబాలిచ్చుకొనుటలు గుడుప నైతిఁ బాలు గ్రుక్కెడైన ౪౫

క. మతిమాలినగతి నే నిఁక, క్షితిపైఁ బడవైచి కడుపుచిచ్చున నిట వ
చ్చితి నాఁకటిబల మాహా!, గతిచెడి పులి యీని తనదు కందుల మ్రింగున్. ౪౬.

క. నిన్నీజన్మమునకు నిఁకఁ, గన్నారం జూచునట్టి గతిపట్టునె? నే
నిన్నాలిక్రోలుపులి వా, త న్నిలిచెద నిసువ, నీవు నెట నిలిచెదవే. ౪౭.

వ. అని యనేకవిధంబులఁ బలవించుదానిపైఁ గరుణించి, దివ్యజ్ఞానలోలం బగుశార్దూలంబు తననోటిగోవు విడిచి పుచ్చి, నీవు నీ యిచ్చవచ్చిన మచ్చునం బోయి రావచ్చునని యంపిపుచ్చుటయు నాజన్నె కన్నుల నాజ్ఞ గొని, నిజోటజంబునకుం జని, దేనిఁ గన్నం గన్నతల్లి యని నల్గడల నరచుచు నూడనింబాడు దూడం గని, గూడఁబారి మూరుకొని, జాలుగొనుపాలపొదుగు దానిముక్కైకడం బెట్టి, పొట్టనిండం జన్నుగుడిపి, నీకు నాకు నిదియ మొదలుం దుద యని కన్నప్రేగుగాన కనికరంబున కరంబు మేను మూర్కొనుచు, మేకొని నాకుచు, పొట్టక్రిందికిం జేర్చుకొనుచు, నుపలాలించుచు నించుకవిలంబనంబునుం గానీక లోకాతీతవిఖ్యాతమహితమహిముండగు కౌండిన్యమునికడ కడకువంజని, తన్నతింగించి యిట్లనియె. ౪౮.

స్రగ్ధర. తాతా, నాప్రాప్తిహీనత్వము తమకెలనం దల్పుకో నేల? సాఁయం
ప్రాతర్హోమాదినిత్యవ్రతముల హుతభుగ్జ్వాలల న్నాదుపాలన్
నేతన్ ప్రేల్వంగఁ బుణ్యాన్వితనయి సుగతి న్నిల్తు నం చున్న నాకా
ప్రీతిం దక్కింపదయ్యె న్విధిబలము కడు న్వెక్కసం బెన్న నాహా! ౪౯.

వ. అని విన్నవించి వెండియును. ౫౦.

ఉ. దేవ, మిము న్వచింపఁ బులి దేరి నను న్వడిఁ బోయి రమ్మనెన్
గావునఁ గాలయాపనము గా దిట నాకిఁక భార మంతయున్
దేవరవారిమీఁద నిడి నే నిదెపోయెదఁ గాళ్ల వైచితిం
గావుఁడి పాలు ద్రావుటయుఁ గానని నాకనుగందువక్కటా! ౫౧.

మ. పుడమిన్ బుట్టిననాటనుండియును మీపాపోష్యంబనై యుండి మీ
యడుగుల్మ్రొక్కుచు మీశ్రుతుల్ వినుదు మీయందే మనం బుంచి యె
ప్పుడు మీదాస్య మొనర్చునే సుగతి చాపుం జేయుదుం గాని యీ
న్నదుసున్నుం బాయక యుండునట్టి వరముం దానిచ్చి రక్షింపరే. ౫౨.

క. అని కాళ్లఁ బడిన మునియు, న్వనరకు చిరకాల మీవు బ్రదుకుము సుఖతన్
జనిరమ్ము బాస తప్పకు, మని కుతికకు రక్షగట్టి యనిపిన నదియున్. ౫౩.

వ. సాష్టాంగదండప్రణామం బొనరించి వెంటవెంటఁబడినచంటిబిడుతం దొడుకుచుట్టాల కెల్ల నప్పనంబుచేసి, మఱిమఱిఁ దిరిగిచూచుచు విడువలేక విడువలేక దృష్టి మగిడించి యెట్టకే విడిచి పోయి శార్దూలవల్లభునకుం బొడసూపి, ప్రదక్షిణంబు నడుచుచు నో వ్యాఘ్రచూడామణీ, నీకరుణాకటాక్షవీక్షణంబునం జేసి నేఁ గృతకృత్యనై వచ్చితి నింక నీవు నీకార్యంబు నెరవేర్చుకొమ్మని వినయవివేక ధైర్య స్థైర్యంబులం బలికిన విని విస్మయమ్ము నొంది వివేకనిధియగుపసులదిండియు. ౫౪.

మ. బళిరే! యెంతటిదానవైన నగు దంబా! మేటి వయ్యారె! మి
క్కిలిఁగష్టంబు బలారె! ప్రాణములకే నాశింప వాహా! యస
త్యలవం బేనియు నంటవైతి వహహా! తాపియఁ బోవైతి మేల్!
కలఁగం బోవు శబాసు! నీచరిత లోకస్తుత్య మా! బాపురే! ౫౫.

వ. అని ప్రశంసించుచు వెండియును. ౫౬.

తే. ఇచ్చవచ్చినమచ్చుఁ బోవచ్చు ననుచు, నప్పటికి నీ కుయికి నెన దొప్ప విడిచి
నాఁడ నిప్పుడు సత్యంబు నడపుకొనఁగఁ, దెఱుగఁ జనుఁ దెంచి ప్రాణముర్దియుమంటి.

వ. ఆహా! మహామునులకు నుపదేశకంబగు నీప్రవర్తనంబు నాకు మిక్కిలి మెచ్చు వచ్చె నింక నెప్పటికిని నీకు నీచుట్టాలకును నావలన నాచుట్టాలవలన నెట్టిభయంబును లేక యుండుఁగావుత. క్షుధాతురత నరయక నిన్నుఁ బట్టిననాతప్పు సైచి నీవు నీదారిం బోయి సుఖంబుండు మనిన నాహోమధేనువు ధర్మంబు తప్పని చొప్పున నిట్లనియె.

క. ననిఁ గనవుఁ దినెడుపసులకుఁ, బసులం దినుపులుల కిలను బాపము గలదే
యసదృశమగునీక్షుధ వో, మెసవుమి నీకైననాదు మే న్పులిరాజా. ౫౭.

వ. నీవు నీదైవకల్పితంబైన యాహారంబు గాదని పరిత్యజించి జీవాత్మ నాఁకట మటమట మాడించి దోషంబు మూటగట్టికొనక నాచెప్పినచొప్పునం జేయు మట్లుచేయించుకొ సుకృతంబు తెరువునం బోక రిత్తబోవుదానంగా ననుడు నప్పులియును. ౬౦

ఉ. ఎల్లరు ధర్మశాస్త్రి మనిరే నననీ! పసిపిల్ల లాఁకటన్
జెల్లినఁ జెల్లనీ! యసురు చేడ్పడి పోయినఁ బోవనీ! యెడల్
ద్రెళ్లినఁ ద్రెళ్లనీ! కొలముతీర్పులు తిట్టినఁ దిట్టనీ! యిఁకన్
దల్లిరో! నిన్నుఁ జంపికొన దైవముతోడు నిజంబు వల్కితిన్. ౬౧

క. ఆఁకట మలమలమాడెదు, నీకసుగంధునకు బ్రోవు నీవే యగుటన్
వాకొనక మఱి నీకేమిరయుఁ, గైకొని నామాట చని సుఖంబున మనుమీ. ౬౨

వ. ఇట్లు చంపి తినుమనుష్యనరంబునకును జంపి తినఁజనుమను పసరంపుదిండికిని బెద్ద
యుం(బొద్దు పెద్ద వాదు పడిరి. అయ్యవసరంబున నచటికి నింద్రాదిబృందారకబృం
దంబులును మునికదంబంబులును నచ్చి, మెచ్చి మఁ బులిపక్షంబు తీర్పుతీర్చి, సారభేయి
నంపివుచ్చి, కావేరి గలంతకాల మట వ్యాఘ్రపాదంబునా భుక్తిముక్తిప్రదంబగు క్షే
త్రంబగు నని వరంబిచ్చి, వ్యాఘ్రంబు నాశీరంబుతో విమానంబుపై నెక్కించుకొని
స్వర్గంబునకుం గొనిపోయి రవ్వల వహ్నిపుష్కరిణీతీర్థంబు తత్ప్రభావం బెట్టిదనిన.

వహ్నిపుష్కరిణీ తీర్థప్రభావము.

తే. దేవి, కావేరిపశ్చిమతీరమందు, వహ్నిపుష్కరిణీతీర్థవరమునందు
నాఁడె నేమహాపాతకుఁడైనవాఁడు, క్రతుభుజులుగొల్వ రుద్రలోకమునఁ నిలుచు. ౬౪.

వ. ఆకావేరీమధ్యదేశంబున వాయుజేశ్వరసన్నిధానంబున స్నానమాత్రంబున రుద్రసా
యుజ్యంబును, కుంభజేశ్వరదక్షిణదిగ్భాగంబున శిలారూపంబున నున్నకపిలనంటిన
శివలోకంబును, అగు నచట మాఘమాసంబున భాద్రపదయుక్తమగు నమావాస్యయం
దును, తులామాసంబునందును బిండప్రదానం బొనరించినవారి పితరులు నరకస్థులు
స్వర్గస్థులును వారు వైష్ణవులును వారు శైవులు నగుదురు. గంగాదినదుల నఱువది
యేండ్లాడిననగుఫలం బట నొకస్నానమాత్రంబునన లభియించు నని మఱియును. ౬౫.

సీ. వనజాక్షి విను సూర్యవంశమందున విష్ణుమిత్రుఁడను భూపతి మిసిమి జెంది
వరసుమంతునిపుత్త్రిఁ బరమకళ్యాణి వాసవఁ బెండ్లియాడి తత్సతికిఁ బ్రియము
గా నామె పేరునఁ గట్టినపురమున భోగంబులను బొందుఁబోలఁతిఁ గూడి
హయమేధములు చాల నాచరించి యతండు దివిఁగీర్తనీయుఁడై తేజరిల్లి
యొకదినంబునఁ గావేరియొద్దఁ బిండ, మిడిరి యె వహ్నిపుష్కరిణియక్కడఁ దదీయ
పితృపితామహు లపుడు పాపిష్ఠులైన, నిరయమును బాసి సాయుజ్య మరయఁ గనిరి.

వ. సకృద్దర్శనమాత్రంబున ముక్తినిడు వాసవాపురంబున వహ్నిపుష్కరిణీతీరంబున శివుం
డు లింగరూపంబున నివసించి యుండు. ౬౬.

ఉ. వాసిగ వాసవాపురి నివాసముగా సుశనాఖ్యమౌని సం
త్రాసములేక పంచపవనంబులఁ జిక్కఁగఁ బట్టి నల్లడన్
భాసిలఁ బంచవహ్ని లోకపాదము నేలను నిల్పి పొల్పుగ
న్జ్ఞేస్తితపంబు వేదజననిన్ స్మరియింపుచు లక్షవర్షముల్. ౬౭.

తే. అంత నతని తపోవిఘ్న మాచరింప, నచ్చరలతో సురలగిడ్డి వచ్చుటయును
నేపు రూపరి లారూపయుట శి మందు, మనుచు శపియించెఁ గని దానియునివర్తుడు.

వ. ఇట్లు శపియించియుం బ్రసన్నుండై రఘురామపదస్పర్శ[illegible]ంబునంజేసి మోక్షప్రదవు
గాఁగలవని మొదవునకు శాపంబిచ్చె. అదియుసప్తహ[illegible] పరిమాణధనుశ్శతయుక్తం
బును జతురస్రంబు నగు శిలయయ్యె. అచట వహ్ని జపియి[illegible] పుష్కరిణిం జేసె.
రామేశ్వరాగస్త్యేశ్వరమధ్యంబున నున్నదానియందు బ్రహ్మకమండ[illegible]లువునందుం బలె
గంగాది తీర్థంబులుత్పన్నంబులయ్యె. గంగాదుల పాపంబాకావేరియు దా[illegible]నిపాపం
బావహ్నిపుష్కరిణియు హరించు. అటనారదుండు, సుశనోమునియు నిష్టార్థసిద్ధులం
బడసిరి. ఆశిలాతలంబున గాయత్రి జపియించునది. ౨౦.

క. గాయత్రికామధేనువు, గాయత్రి సురద్రుమంబుగాతలకెల్లన్
గాయత్రియచింతామణి, గాయత్రికిఁ జాలుమనువు గలదే జగతిన్. ౨౧.

సీ. గాయత్రి నొక పరిగానంబు చేసిన వహ్ని పుష్కరిణిలోఁబడయు సిద్ధి
ప్రామిల్కలొక పరిఁబఠియించెనేనియు వహ్ని పుష్కరిణిలోఁబడయు ముక్తి
యాపాసనాదికమనెనేని నొక పరివహ్ని పుష్కరిణిలోఁబడయు ఫలము
ఆగ్నేయమంత్రంబు నగ్గింప నొక పరి వహ్నిపుష్కరిణిలోఁబడయు సర్వ
మనుచు మూర్తిత్రయోక్తమై తనరుఁగాన, నచట నీరాడిరామేశుసరసి నంత
నెట్టి పతితుండునే నంచనెక్కి మెలఁగి, విష్ణుపదమున కఱుగునో వెలఁదిమిన్న.

తే. రావణునిఁజంపి పాపంబు రామచంద్రుఁ, డపుడు వహ్నిపుష్కరిణిలో నాడిపాపు
కొనియె నని తద్విధంబెట్టులనిన గిరిజ, కిట్టులని తెల్పె శంకరుఁ డెసకమెసఁగ. ౨౩.

సీ. నారాయణుఁడు రాముఁడై రఘుకులమున వెలసి సీతాంగనఁ బెండ్లియాడి
పితృశాసనంబున సతితో ననుజుతోడ నడవులఁ దిఱుగంగఁ గడఁగిపోయి
దేవి తస్కరుఁడైన రావణుఁ బుత్త్రమిత్త్రాదులతోడ గీఁటడఁచి పుచ్చి
సపరివారంబుగా సాకేతమున కేగి పట్టాభిషిక్తుఁడై ప్రజలనేలి
బ్రహ్మహత్యానివృత్తికై బంధుకోటి, తో విభీషణనీలసుగ్రీవహనుమ
దాదియోధులతో విభవాధికంబు, వెలయఁ జనుఁ దెంచెనపుడు కావేరికడకు. ౨౪

వ. ఇట్లు చనుదెంచి స్నానసంధ్యాద్యనుష్ఠానంబు లొనరించి క్షేత్రోపవాసంబుండి గా
యత్రీశిలాతలాసీనుఁడై నిగమమాతృకంజపియించి సువర్ణరత్నాది దానంబులొసంగి
సీతాలక్ష్మణసుగ్రీవ విభీషణాదులచే నొసంగించియున్న యవసరంబున నటకు వ్యాస
పరాశరబోధాయనాత్రిగౌతమవిశ్వామిత్రవశిష్ఠాది మహామునిపరివృతుండై కుంభ
సంభవుండు విచ్చేయుటయు శ్రీరాముండు వారినెల్ల గాయత్రీశిలాతలంబున నర్చించి
అప్పుడగస్త్యుం డిట్లనియె. ౨౫.

తే. దేవ, గాయత్రీశిలయందు నావునాపి, స్వర్ణమునఁ గుక్షిగోప్రసవంబుచేసి
నీవు తమ్ముఁడు లింగముల్ నిలిపి భక్తిఁ, బూజ గావింపుఁ డనుటయు ముదముజెంది.

వ. రామచంద్రుండును సువర్ణంబున నొక్కగోవుం జేయించి నిలిపి దాని యుదరంబునం దూరి వెడలివచ్చి యుత్తరతటంబునం దన పేర నొక్క శివలింగంబు బ్రతిష్ఠించె. లక్ష్మణుండును దక్షిణతటంబున లింగంబు బ్రతిష్ఠించె. తక్కిన సుగ్రీవాదులును గోగర్భంబుఁజొచ్చివచ్చి లింగంబులం బూజించి రపుడు రాముండు గాయత్రీశిలాగతుండై కుంభజునింగని దీనికి పేరెట్లువచ్చెం జెప్పుమనిన నతం డిట్లనియె. ౭౭.

గాయత్రీశిలావృత్తాంతము.

చ. నరవర, తొల్లి పేయు నయనంబుల వేలుపు వృత్రదానవుం
దురమునఁ జంపి పంపయినదోషము వాయఁ గవేరజానదిక్
బరఁగెడు నీశిలాతలము వచ్చి చతుర్ముఖునాజ్ఞఁ గొల్చెము
న్నరయవిదారితాఘు విబుధప్రకరార్చిత వేదమాతృకన్. ౭౮.

వ. ఇట్లా శిలాతలాధిరూఢుండై సురనాథుం డొక్కమాసంబు నిరాహారుండై జపంబు గావించె. అంత నాదేవియుం బ్రత్యక్షంబై బ్రహ్మహత్యం బెడబాపి భవచ్ఛేదితంబగు నీశిల మహాపాతకోపపాతకంబుల నడంచునని వరంబొసంగి యంతర్ధానంబునొందె. అనిన విని రఘునందనుం డమందానందకలిత హృదయారవిందుండై మునీంద్రుల నాశ్వాసించి తానును సపరివారుండై సాకేతంబునకరిగె. బుద్ధిమంతుండగు నగస్త్యుండును గలికాలంబున దుష్టబుద్ధులు ధనలోభంబున హరింతురను తలంపునం జేసి శిలారూపంబు నొందు గాతమని పలికె నందునఁ దప్తహాటకనిర్మితంబగు నాధేను విపుడు దృషద్రూపంబునం జూపట్టు. ఆ గోగర్భంబు దూరి వెడలివచ్చినవాఁడు పునర్భవంబు నొందఁడు. ఆ గాయత్రీశిలాస్పర్శనంబును అగస్త్యేశ్వర రామేశ్వర లక్ష్మణేశ్వరదర్శనంబును మహాపాతకంబు లడంచుననిన విని భవాని భవునింజూచి వహ్నిపుష్కరిణీ జన్మప్రకారంబు సెప్పుమనిన నతండు సెప్పినట్లు సూతుం డిట్లనియె. ౭౯.

తే. ఎపుడు నలువ మహాభూత సృష్టిచేసె, నపుడ పరమతేజంబు వహ్న్యర్కచంద్రు
లనఁగ మూఁడు దెఱంగుల నవతరిల్లె, నవియు శివునకు నేత్రము లై తలిర్చు. ౮౦.

వ. సూర్యచంద్రులు దపించి శివనేత్రంబులైన చోటులఁ దన్నామంబుల హ్రదంబులయ్యె. వహ్నియుఁ గృతార్థులగు పుష్పవంతులచే నపహాసింపంబడి యచట తపించి శివసాన్నిధ్యంబు గల్పించుకొని తత్ప్రసాదంబున నుచ్చంబగు ఫాలనేత్రంబయ్యె. అందున

నతని పేర గయాశతాధికఫలదంబగు పుష్కరిణియయ్యె నచట సర్వదేవతాకంబులును మూఁడుపద్మంబులునుం బదునాలుగుకోటులు నలువదివేలును బుణ్యతీర్థంబులు నిలిచి యుండెనని వెండియు. ౬౧.

మ. తతపుణ్యాంబగు వహ్నిపుష్కరిణి చెంతం గావ్యుఁ డొక్కప్పుడా
యతవస్త్రాయుతము త్తమాంగయుత గాయత్రీమహామంత్రమం
చితభక్తిం జపియింప నాతని తపశ్శ్రీభంగముం జేయ శం
కితులై యచ్చరపిండుతో సురలు సంకీర్తించి పంపించుడుకా. ౬౨.

వ. గాయత్రియు దేవతా గోరూపధారిణియై సురలవిరిబోఁడులంగూడి చని పాదాంగుష్ఠంబున స్థాణువువలె నిలిచియున్న కవింగని యిట్లని వితర్కించె. ౬౩.

చ. కటకట! దుష్టురాతనువు గాల్పనె పొల్పుగ నన్నునిల్పి లోఁ
బటుతర భక్తిఁగొల్చు మునివర్యుని నిక్కవినార్య వందితుం
గుటిలమనస్కురాలనయి గోమతిగింపుచు నింపుడింపఁగాఁ
దటుకన నేనవచ్చితిని దాన మొకింతయు లేక యయ్యయో. ౬౪.

వ. అని యంతఁ జింతనున్న చెలులంగాంచి. ౬౫.

చ. ఇతఁడు మహానుభావుఁడు గృహీతదశేంద్రియుఁడు మ్మునీంద్రుఁడు
న్నుతగుణుఁడు న్విరక్తుఁడు ననూనమహత్త్వ విసృష్టభోజనుం
డతులిత వహ్నితేజుఁ డహహా! చెలులార, భవిద్విలాసముల్
వితయకలంప విమ్మునిఁ జలించెడు నేరులు సంద్రమున్నలెకా. ౬౬.

వ. అని చెలులంబలికి వెండియుఁ దనమనంబున. ౬౭.

మ. అకటా! కష్టతరంబు సుస్వ ధరనన్యా దీనజీవంబు నా
ప్రకటానుగ్రహమానియున్న మునినిం బ్రాల్మాలి నేనే తలం
పక హింసింపఁగవచ్చితిం ధరనెటకా బాటింపకే మూఢుఁడు
న్వికలుండై తను పెంచునట్టి తరువుం ద్రుంచంగదా నంచునే. ౬౮.

ఉ. నన్ను జపించు మాని కులనాథునకుకా వెలఁగంది వేలుపుల్
మున్నటు వేఁడ నియ్యకొని పోయెద నంటిని వచ్చి కార్యముం
దిన్నగఁ జేయకున్నపుడు ద్రెళ్లమటంచును శాపమిత్రు లే
కున్న ననుందలంచు మునినొంచుట గల్గెడు నేమిచేయుదుకా. ౬౯.

తే. సురల సంభాసనించినఁ జుట్టుకొనును, స్వజన వధ పాతకమ్ము పిశాచసఘాతు,
కొల్లమగు నొసర్పశయున్నఁ గటకటా! వి, ధాతృ చెయ్వుల నెవ్వఁడు దాటఁగలఁడు.

అని వితర్కించి గోరూపంబున మునిహృదయంబునం జొచ్చి దర్శనం బిచ్చి వెలివచ్చె నతండును ధ్యానోపరతుండై బయల దేవవనితా సహితయగు దానింజూచి నీ వెవ రేల వచ్చితనిన గాయత్రి యిట్లనియె. ౯౧.

కామధేనువ నేను గాయత్రిజపియించు నినుజూడవచ్చితి మునివరేణ్య,
నాతోడ స్వర్గమునకు రమ్ము నాపుడు మోహితుండై విప్రముఖ్యుఁ డెలమి
నసుఁ బ్రోవఁదలఁచితే ననయమిప్పటనుండు లోకేశ నీవున్న నాకమిదియ
నావిని గోవను దేవ, వయస్యలవిడిచి నిల్వఁగజాల గడియవీడి
యనుడు గవిరొల్ల వనితల ననునయించి, వేయువేలుగఁ బ్రార్థింపవారలలరి
మావచన మీవు చేయుము మీగోవు నిలుచు, నంతకాలము నిలిచెద మార్యయిచట. ౯౨.

అని నతండట్ల కాక యని యనుమతించుటయు వారును గలసిమెలసి యనేకవిధ గీతవాద్యాదులచేతను, భావగంభీర సుస్నిగ్ధకటాక్షవిక్షేపాదులచేతను, అతిగౌరవ పూర్వక వివిధహాస్యవచనరచనాదులచేతను, నీవీవిస్రంసనవ్యాజోరుదేశప్రదర్శనాదులచేతను, విస్రంసద్ధమ్మిల్ల ప్రసూనకేశబంధంబులచేతను, గళచ్ఛ్రీమంతసిందూరారుణీభూత కపోలకంబులచేతను, నా భార్గవు మోహపెట్టుటయు నతండును వధూమండల మధ్యగతుండును, కామగ్రహాక్రాంతచిత్తుండును నై యాలింగనచుంబన నఖక్షతదంతక్షత హంసపారావత కుకారవమణితాదులచేతను, పాదహస్తాది తాడనంబులచేతను, రతిమధ్యస్థాతి మనోహరప్రణయకలహంబులచేతను, వారల వేయువేలుం గూడి క్రీడించుచుండె. అంత ననేకదివ్యవర్షంబు లతిక్రమించె నపుడు తపోభంగమగు టెఱింగి భార్గవుండు తనమనంబున. ౯౩.

అక్కట! వహ్నిపుష్కరిణి యందున నీశిలవేదమాతృకన్
ద్రొక్కి విముక్తిఁ గందునని మోదముతోడుత నున్న నాకు వీ
రెక్కడ దాపరించిరొకొ! యింతులనన్ విషవల్లిసంతతుల్
చక్కని నా తపోమహిమసల్లి లభించెను నా కథోగతుల్. ౯౪.

కన్నపుదొంగలింటఁబడి కంచము ముంతయు గోలె నింటిలో
నున్న సమస్తవస్తువుల నున్నతి దొంగిలిపోయినట్లుగా
నన్నకనన్న వచ్చినను సారెకలంచి హరించినారయో
చిన్ననాఁటినుండియును బెంచిన నానుతపంబు నీచెలుల్. ౯౫.

సనకాది స్తవనీయమైన తపముంజాలించి నా పాపమై
కనుఁగోవచ్చిన వీరినంటుకొను నా కాయం బపాయంబుగా

శునిమూర్కొన్న మహాహవిస్సనఁగ నీచుఁ జేరు వేదంబు నా
జననిందార్హమయుక్తమై తగియె ముక్ జర్చింప నిట్లయ్యెరో. ౯౬.

చ. కటకట! యెట్టిపాతకము గానక యెప్పుడు చేసినాఁడనో!
యిటువలె సంఘటించె నిపుడీ వెతలన్ వెడలించి నన్ను నె
ప్పటివలె నిల్పఁగాఁ దగినవారెవరుం జగమందు లేరు నా
పటుమహిమంబు సెల్లె నిలబాలిశుఁడైతి నిఁకేమి సేయుదున్. ౯౭.

వ. ఇట్లు మిగుల వగలంబొగలి కామధేనువుం జూచి యిట్లనియె. ౯౮.

చ. తలఁపగ ధేనురూపమును దాలిచి వచ్చిన యట్టి నీవు ప్రాఁ
బలుకులతల్లి విట్టి నినుభావమునం దలపోయ మన్న నన్
గలచి విమోహితాత్మునిఁగ గాటము చేసితి గాన నియ్యెడన్
శిలయయి పొమ్మటంచుఁ గవి నిర్దయుఁడై శపియించె నెంతయున్. ౯౯.

వ. అనంతరంబ దేవకాంతలంజూచి. ౧౦౦.

చ. పొలతుకలార, మీరు నను మోసముచేసి మదీయ సత్తపః
ఫలమును వమ్ముచేసితిరి భవ్యమొకింతయు లేక మీరిటన్
వెలకు శరీరమమ్ముకొని నిచ్చలు జాతికులాభిమానముల్
దొలఁగఁగఁద్రోచి వేశ్యలయి త్రుళ్లుఁడటంచు శపించె నిర్దయన్. ౧౦౧.

వ. అట్టియెడ మాకనుగ్రహింపుమని ప్రార్థించుటయు మీరు వేశ్యలయ్యు నీ తీర్థప్రభావంబునం జేసి దివ్యపదంబు నొందంగలరని కామధేనువుం జూచి నీవు శిలయయ్యును రామచంద్ర పదస్పర్శనంబు జేసి పంచమహాపాతకుల పాతకంబులు దొలంగం దోఁచుచు స్వర్గంబునకు రాకపోకలు సేయుచుండుమని వరంబొసంగె. ఆకారణంబున గాయత్రి శిలయయ్యె నమ్మునియు నా విశాల శిలాధిరూఢుండై జపించుచు శివప్రసాదంబు వడసి ముక్తుండయ్యెనని వెండియు. ౧౦౨.

తే. మున్ను కౌశికుఁడనియెడు మునివసిష్ఠ, సూను పుత్రశతంబును మడియఁ జేసి
వహ్ని పుష్కరిణీతట వాసియగుచు, దపము గావించి కిల్బిషమపనయించె. ౧౦౩.

వ. ఇది వహ్నిపుష్కరిణీవృత్తాంత మవల వాసవాపురికి యోజనత్రయదూరంబున నర్కక్షేత్రంబు గలదు తన్మహాత్త్వం బెట్టిదనిన. ౧౦౪.

అర్కక్షేత్రమహాత్త్వము.

చ. సురముని వీణమీటుకొనుచు న్వడిగా నొకనాఁడు వాసవా
పురి కిరునాలుక్రోశముల బొల్చిన యర్కవనంబు చెంతలో

సరసి కవేరజానదిని నాఁడె మనస్స్థిమితంబు నొంది నా
సరసకువచ్చి తద్విధము సాఁగిన కారణమేమి తెల్పవే. ౧౦౫.

వ. అని ప్రార్థించిన నేను దానిమహత్త్వం బిట్లని చెప్పితి నది వినుము. ౧౦౬.

ఆ. విశ్వకర్మ కూఁతు నైశ్వర్యవంతురా, లఖిల సౌఖ్యకలితయగుచుఁ బ్రేమ
గూర్మిమీఱఁ దపముఁ గూడి కాపురము సే, యుచును మగని వేడి కోర్వలేక. ౧౦౭.

వ. తనమగని తనుతాపంబంతయుఁ దండ్రికిం జెప్పి పరిదేవనంబు గావించుటయు నతం
డును. ౧౦౮.

తే. కూఁతు నూరార్చి యిట్లను గోర్కెమీఱఁ, దల్లి, వగవకు చల్లార్తుఁ దపను వేఁడి
పోఁడిమియు నీకుహితముగా బుద్ధిఁబోఁడి, తనువు బాగడొంద సుఖముగాఁ దనరుమమ్మ.

వ. అని కృతసమయుండై సమయప్రతీక్ష యొనరించుచు నొక్కనాఁడు. ౧౧౦.

చ. తనసుతకున్ హితంబు మదిఁదార్పఁగ నెంచుచు నప్పుడెట్టి లోఁ
జెనకుచు నీతతేజునిఁగఁ జేసిన నారవి యాడకేఁగినన్
గనుఁగొని పూఁడుమూర్తులును నాకడలీనములై వెలుంగఁగా
నొనరుపవేయుటంచుఁ బరమోత్సుకత న్వినుతించి వేఁడుడున్. ౧౧౧.

వ. నేను నట్లకాయని యవ్వరంబతని కొసంగితి నంత సంతసంబున నతండు నన్నారా
ధించుచు నాత్మీయంబగు పాశుపతయాగంబు ననేకాశ్వమేధయాగంబులు నాతీరం
బునం దొనరించి కర్మఫలదాయియుఁ గాలమూర్తియు సహస్రభానుండు నయ్యె.
అచట నిప్పటికిని యాభస్మంబు లగపడు నందు స్నానదానాదికంబొనరించి యర్కే
శ్వరు నారాధించువారికి మోక్షంబు కరతలామలకంబు. అది యుత్తమోత్తమ క్షేత్రంబు
గాన నీమది నెమ్మదింబొద వెననిన నారదుండు పరమానంద భరితుండయ్యె. అవల
హేమావతీసంగమంబు దానివృత్తాంబు వినుము. ౧౧౨.

హేమావతీసంగమము.

తే. మున్ను యజ్ఞదత్తుండను భూమిసురుఁడు, గంగలో నగుతీర్థముల్ గలియఁ దిరిగి
పితరులకుఁ దృప్తిగల్గమి మతిఁ దలంచి, కదలి చనుదెంచెఁ గావేరికడకు నటకు. ౧౧౩.

వ. చనుదెంచి స్నానాదికం బొనరించి గోత్రనామంబు లుచ్చరించుచుఁ బితృదేవతలకు
నివాపాంజలు లొసంగిన వారును దివ్యులై పొడసూపి దివ్యలోకం బరిగిరి. అతం
డును సతీసహితుండై స్వర్గమరిగి సుఖించె. అట్టియెడ హేమభూపుండను చక్ర

వర్తియై జన్మించి యతండు తనపేర హేమావతి యను నగరంబు గట్టించి సురనర సేవ్యుండై ధరణిఁ బాలించి విష్ణుసాయుజ్యంబునొందె. అచట హేమావతీ సంగమంబు నాఁబడు తీర్థంబయ్యె నచట వసిష్ఠుండు సంగమేశ్వరుం బ్రతిష్ఠించి పూజించి యభీష్టంబులం బడసె. దూర్వాసశ్శప్తుం డంబరీషుండు నచటఁ దపించి పరమపదంబు నొందె. విష్ణుశర్మయను రాజరిపీడితుండై పురంబువిడిచి యటకరిగి యిష్టార్థంబులఁ బడసె. అదియే లక్ష్మణాసంగమంబను నపరనామంబునం బ్రవర్తిల్లుచుండు నట కావేరి యుత్తరవాహినియై పుణ్యసంవర్ధనియయ్యెఁ బిదపఁ గణ్వతీర్థమహిమవినుము.

కణ్వతీర్థమహాత్మ్యము.

తే. మున్ను హేమావతీసంగమునను హేమ, వతము నాఁబడు పురమొండు వరలునందు
వ్యాఘ్రకేతుఁడు చిత్రకేత్వాత్మజుండు, సాధురైవత మనువంశసంభవుండు. ౧౧౫

వ. అతఁడు వహ్నిపుష్కరిణుల నడుమ నూరు రాజసూయంబులు నన్నియ హయమేధంబులుఁ జేసి యేకపంచాశద్గ్రామంబులు కణ్వునకుం దక్షిణగా నొసంగె. ౧౧౬

తే. మునిని వంచించి మునిశిష్యముఖ్యుఁడు వసు, నాయకుఁడు గ్రామములును ధనంబునొడి
పాలసుండయి జూదంబు పాలుచేసి, ధనముఁ గొన్నినాళ్లకుఁ గాలధర్మమొందె.

వ. నిస్పృహుండగు కణ్వమునియు నా గ్రామంబులు తనశిష్యులకెల్లం బంచియిచ్చె గురుద్రోహియగు వసునాయకుండు నిరయంబునం గ్రమంబునఁ దామిస్రకాల సూత్రంబులంబడి తప్తకుంభశిలాసైకత భోజనక్రిమిభోజనంబులు సేయుచు నలువదివేయేఁడు లరిగినవెనుక బ్రహ్మరాక్షసుండై యుగాంతంబున శూద్రుండైజనియించి జాతిస్మృతియుం గలిగి కణ్వునిం జేరి రక్షింపుమని ప్రార్థించినం బ్రసన్నుండై యతం డిట్లనియె. ౧౧౮

క. వృషలా, కావేరికడన్, వృషవాహను నాదుపేర వెలసినహరునిన్
మిషలేకకొలువుఫలమా, విషయంబునఁ బడయఁగలుగు వేఁజను మటకున్. ౧౧౯

వ. అనిన వాఁడట్లుచేసి దోసంబులంబాసి సాలోక్యంబు నొందె నిది భుక్తిముక్తిప్రదంబగు తీర్థం బవల దక్షిణాతటంబున శ్రీనివాసపశ్చిమంబున శంఖతీర్థంబుగలదు దానికథ యెట్టిదనిన. ౧౨౦

శ్రీనివాసశంఖతీర్థవృత్తాంతము.

చ. చదువఁగఁబోయి మున్నెలమిఁ జంద్రుఁడు దాఁ గురుపత్నిఁ గూడి స
మ్ముదమున బిడ్డఁగన్నఁ గని పొంపిరివోని కృతధారసంబులో

గదురగుచుండుమనుక్షయివిగస్మని వేశపియింప ఖిన్నుఁడై
సుదతినిఁ బాసి సహ్యజకు సోముఁడుపోయి నుతించెఁ గేశవున్. ౧౨౧.

వ. అతండును సంతుష్టాంతరంగుండై పొడసూపి వరంబు వేఁడుమనుటయుఁ జంద్రుం
డును. ౧౨౨.

క. దేవా, నా వెతదీర్పఁగ, భావంబునఁ దలఁచితేని వాచస్పతి శా
పావిలముడిగింపుము పేఁ, గాటింపవె బలము సుఖము గాంతియు మేనన్. ౧౨౩.

ఆ. అనుడు నట్లు కాక యని జగన్నాథుండు, శంఖపూర్ణవారిచంద్రు శిరముఁ
దడిపె నంత రుజలఁగడప సోముఁడు తొగ, శంఖతీర్థమపుడు సంభవించె. ౧౨౪.

వ. అచట సకలమునులును దపంబొనరించి సిద్ధిఁబడసిరి. రావణుం జంపి రాముండును, రాజులం గిట్టి భార్గవుండును, అహల్యంగూడి బిడౌజుండును జలంబాడి దురితంబులం బోకడం బెట్టి రచట స్నానంబు దారిద్ర్యదోషోపశమనంబు. దానికిఁ బురోభాగంబున శ్రీనివాసతీర్థంబుగల దచట దృష్టస్థూహితంబగు నిమ్నస్థలంబు జూపట్టు. అమ్మధ్యంబున మహాత్ములు సంచరించుచుందురు. దానికిఁ బశ్చిమంబున దక్షిణవాహినియు నుత్తరదక్షిణంబులఁ బ్రాగ్వాహినియునై కావేరిపాలుపొందు. ఆ మధ్యంబున మహామునులు నివసింతురు. ఇంద్రుండొట్టి దిక్పాలురు నటకు రాకపోకలు సేయుచుందురు. అనంత తక్షక వాసుకి శంఖపాలురు యుగక్రమంబున నా శ్రీనివాసుం గొలిచియుందురని మఱియును. ౧౨౫.

శా. ఈ యుర్విన్ మను కైటభుండను నొకండై దైత్యేంద్రుం డటన్నిల్చి త
ప్తాయఃపిండములన్ భుజించుచొగి నత్యంతోగ్రదీక్షుండవం
బా యింద్రాదులు వొల్చిలన్ సలిపె సత్త్వాపేతుఁడై యంత దై
తేయాభ్యర్థమునందుఁ బొల్చె విధియుం దీపింపఁదేహద్యుతుల్. ౧౨౬.

తే. వరము వేఁడుమీసంగెద వత్స యనుచు, సలువపలుకుడు కైటభుండలరి యెల్ల
భువనముల నేజయింపఁగఁబోదుజనుము, నూదృప్పమననొనటంచు మేల్కొలిపె నతఁడు.

వ. వరగర్వితుండగు నప్పూర్వదేవుండును. ౧౨౭.

అమరావతికిఁబోయి యమరులతోనింద్రు నడగించి వానిరాజ్యంబుఁగొనియె
సంయమనికి నేగి యముని దూతలతోడ నణగించి వానిరాజ్యంబునొడిచె
నవలావతికిఁజని యెఱప్పతి భటులతో నడగించి వానిరాజ్యంబుబడసె
నలకాపురికి నేగి యక్షులతో శ్రీదు నడగించి వానిరాజ్యంబుగెలిచె

మఱియు నీరేడుజగములు దిరిగితిరిగి, పోటుమానుసులవెదకి పొడిచిగెలిచి
దేవదానవసేవ్యుఁడై తేజరిల్లి, సత్యలోకముజనె నొక సమయమందు. ౧౨౮.

చ. అటఁజని ధాతఁ గన్గొని కృతాంజలియై యిటువల్కు దేవ, నీ
పటుతర సత్ప్రభావమున భాసిలు నవ్వరశక్తియుక్తినేఁ
దటుకున నెల్లలోకములుదారతగెల్చితి నింక విష్ణునిన్
స్ఫుటముగఁ గెల్వఁగా మనసుపుట్టె గమింప ననుజ్ఞ వెట్టవే. ౧౨౯.

వ. అని తదను మతంబువడసి పాలకడలికడ కరిగి యట నారాయణుం బొడగానక విస్మితుండై యెటఁ జూతునోయని భూలోకంబున కేగి వెదకివెదకి కంఠదఘ్నంబులైన సాగరంబులనెల్ల నెమకినెమకి సప్తనగద్వీపసముద్ర ముద్రితంబగు ధరాచక్రంబు సర్వంబును గల్పాంతంబున దిగ్గజంబులుం బలె గాలించిగాలించి యెచ్చటనుం గానరాకున్నఁ బాతాళంబున కరిగె నా సమయంబున. ౧౩౦.

చ. ధరణీదేవత కంపమానయగుచుం దామోదరుం జేరి భ
క్తిరతిన్ వేయుదెఱంగులం బొగడి యార్తిం గైటభప్రాప్తమా
దురవస్థన్ వినుపించి ప్రోవుమనుడుం దోడ్తోడఁ జక్రంబునన్
హరి దైత్యేంద్రుశిరంబు ద్రుంచి వసుధన్మన్నించి ప్రోచెన్ సతీ. ౧౩౧.

వ. ఆ కైటభాసురుం జంపి శ్రీనివాసుండు శ్రీభూనీలాసహితుండై శ్రీనివాసక్షేత్రంబునం బ్రవర్తిల్లుచుండె. అది యెఱింగి యనంతుండు తనకొడుకు శంఖపాలునిం బిలిచి కావేరికడ నౌద్దాలకాశ్రమంబున నున్న శ్రీనివాసుం గొలువుమనుడు నతండు పాతాళంబుననుండి యగస్త్యేశ్వర వాయవ్యదిగ్భాగమందున్న శంఖతీర్థహ్రదంబు వెంట వెడలివచ్చి సేవించుచుండె నౌద్దాలకుండు నట ముక్తుండయ్యె. అటఁ గృతాది మూఁడుయుగంబులం గ్రమంబునఁ గపిత్థ బిల్వ జంబూవృక్షంబులు నిపుడు శ్వేతతింత్రిణీవృక్షంబును నిలుచు. శంఖతీర్థంబున కర్ధయోజన దూరంబున ముక్తిదంబగు గౌతమక్షేత్రంబు గలదు. అట ననేకశివలింగంబులు నాశ్రమంబులు వరలుచుండునఁట గౌతముండు తనపేర శివలింగంబునిలిపి గోహత్యం బెడబాపుకొనియె. దక్షిణతటంబున భార్గవక్షేత్రంబును శ్రీనివాసేశాన్యంబున నొకయోజనంబులో సంవర్తకస్థానంబచట నతండు వేదమంత్రంబుల నిష్టకలం బ్రతిష్ఠించి చయనంబుగావించె. ఆపస్తంబాశ్వలాయన కాత్యాయన బోధాయన భరద్వాజాది ఋషులును, హరిశ్చంద్రాది యజ్ఞకర్తలు ననేక యజ్ఞంబు లొనరించిరి. అట గాయత్రీశిలాసమంబగు యజ్ఞశిల యొక్కటి గలదు. దానిపై నలుండు శివలింగంబు నిలిపి పూజించి పుష్కరావహృతరాజ్యుండై

వెండియుం గొనియె. ఆసంవర్తకలింగంబునకు దక్షిణోత్తరంబులఁ గావేరియు నాగ్నేయంబున నాశిలయు నయ్యంతరాళంబున గాలవాశ్రమంబును బశ్చిమంబునఁ గౌశికాశ్రమంబును గౌశికేశ్వరుండును దత్సమీపంబున వశిష్ఠపుత్త్రుండగు కుండినముని యాశ్రమంబును తత్ప్రతిష్ఠితంబగు నందివాహనలింగంబును గుశనాభలింగంబును సంవర్తకలింగంబునుం గలవు. సంవర్తకలింగంబున కెదురఁ బనసాశ్రమంబును, హరిశ్చంద్ర కార్తవీర్యాది రాజకృత యజ్ఞవాటంబులును, శ్రీరామప్రతిష్ఠిత లింగంబును, గలవు. ఆ శ్రీరామనాథ లింగంబున కెదుర విశ్వేశ్వరలింగం బతని నారాధించి బోధాయనుండు సర్వవేదశాస్త్రసంపన్నుండై సూత్రకారాగ్రగణ్యుండయ్యె. అతనిచే నట నొకవటంబు నిలుపఁబడియె. విశ్వేశ్వర పశ్చిమంబున నరవిందాక్షుం డతని భృగు వారాధించుచు నట నొకయశ్వత్థంబు నిలిపె. దానిమూలంబునం గూరుచుండి యాజ్ఞవల్క్యుండు తపంబు గావించె. అగస్త్యప్రతిష్ఠితంబగు నావిశ్వేశ్వరారవిందాక్షు మధ్యప్రదేశంబు గాశీసదృశంబగు. సుగ్రీవకరచ్యుతంబగు నీలగిరిపార్శ్వంబున ద్విధాభిన్నయగు కావేరి యటఁ గలసిపోయె. నటఁ బశ్చిమతటంబున నగస్త్యుండు మఱియు నొక్కలింగంబు నిలిపి పూజించె. దాని గన్నమాత్రంబున మానవుండు జ్ఞానియగు. దాని కొక క్రోశమాత్రదూరంబునఁ గర్కోటకాశ్రమంబు గలదు. అందాఱుమాసంబు లుండి తపంబొనరించిన నపుండమురుండగు. ౧౩౨.

కపిలాసంగమ మాహాత్మ్యము.

తే. అవ్వలఁ గపిలాసంగమ మనఁగ నొక్క, తీర్థ మొప్పెడు భుక్తిముక్తిప్రదంబు
సర్వమంగళ కెలుఁగించె శర్వుఁ డొక్క, ఘాత్రమము చెప్పెద వినుండు తపసులార. ౧౩౩.

వ. అని సూతుండిట్లనియె. ౧౩౪.

చ. కపిలమహామునీంద్రుఁ డట గాదిలి వేఁడినఁ బొల్చినట్టి య
క్కపిల కవేరజం గలిసి గాటము వాలెనటఁ స్పృశించనే
నపగతకల్మషుండగుచు నాకమునం దమృతంబు గాక కా
శ్యపి స్తనదుగ్ధముల్ మఱల నానఁడు కన్గొన మర్త్యుఁ డెన్నఁడున్. ౧౩౫.

సీ. కపిలనదియును గావేరి గలసికొనిన, పదము కైలాసమునకైన వచ్చుననుచు
మునులు మానవులును సురల్ మోక్షకాంక్ష, నచటఁ గాపురంబుండెద రనుదినంబు.
పరమేష్ఠియును మఖముఖములు, విరచించె శివునిఁ గూర్చి వేడుక నట నే
నరులేని దానమాడిన, నిరయంబులఁ బడక వారు నిలిచెదరు దివిన్. ౧౩౬.

తే. మఱి తులామాసమందును మకరయుక్త, మాఘమాసమునందును మహినిఁగలుగు
నెల్లతీర్థములకన్నఁడ నెసకమెసఁగుఁ, గాననప్పుడు స్నానంబు ఘనతరంబు. ౧౩౮.

తే. పుణ్యదినములనటనాడు పురుషవర్యు, లుద్ధరింతురు నిరయమం దున్నయట్టి
వారిఁదలిఁదండ్రి మామనావంకవారిఁ, దనదుపెతరుల నేఁడుగోత్రములవారి. ౧౩౯.

వ. ఆ కపిలాసంగమంబునందు సనకసనందనాది మహామునులును, గరుడగంధర్వాది దేవ యోనులును, శేషతక్షకాది పన్నగంబులును, యాజ్ఞవల్క్య పుత్త్రులును, లోకపాలురును, సప్తమాతృకలును, అప్సరోగణంబులును, పితృదేవతాగణంబులును, అనేకదివ్యవర్షసహస్రంబులు తపంబొనరించి నీలకంఠానుగ్రహంబువడసి సిద్ధిఁబొందిరి. ౧౪౦.

చ. ధనదుఁడు తత్ప్రదేశమునఁ దాభవుఁగూర్చి తపంబుచేసి త
ద్ఘనతరమైత్రి విత్తమలకాపురియుంగొనె శక్రుఁడట్టిదై
గొనెనమరావతీ పురమకుంఠితశక్తియుఁ గామధేనుక
ల్పనగములన్ సురాంగనల భవ్యవిభుత్వము సర్వసంపదల్. ౧౪౧.

వ. ఇప్పటికిని మహానుభావులాచోటనున్న సంగమేశ్వరు నారాధింపుచుందురు. గయాప్రయాగ వారణాసీ క్షేత్రత్రయఫలంబు గలదిగాన నటఁ ద్రిమకూటంబని క్షేత్రమయ్యె. కైలాసాదులకన్నఁ ద్రిమకూటంబు ఘనతరంబు తద్దర్శనంబున నరుండు పరమేశ్వరైక్యానుసంధానంబు నొందు. అచటి కాపురం బనంతఫలదంబు. సంగమేశ్వరునకుఁ బశ్చిమతీరంబున నుండి నరసింహుఁడాత్రిమకూటంబుఁ జూచుచుండు నచట శతకోటిసహస్రతీర్థంబులు సాన్నిధ్యంబుసేయు. ౧౪౨.

క. వరదుండై యట ఘటజే, శ్వరుఁడొప్పెడు నతని నమక వాక్యములలరన్
బరమాభిషేకమొనరుప, నరుఁడందున్ యజ్ఞఫలము నాకమునందున్. ౧౪౩.

ఉ. శ్రీరమణీయమై కపిలఁజేరినచో ఘటజేశుచెంగటం
గూరలుగాయలేనపుడు గూడిన విప్రులకున్ భుజింపఁగా
నేరిడికొల్తురా మనుజులెప్పుడనంత సుఖైకభోజులై
ధారుణినొప్పి శంకరుని ధామమునొందెద రంతమీఁదటన్. ౧౪౪.

క. అలత్రిమకూటమునందున, సలలితముగలోనియూర్ప్పసడలినయేన్ భూ
తలమునమఱలన్ బుట్టరు, ఖలులైనంగాననచటఁ గాఁపురమలరున్. ౧౪౫.

వ. అటనగస్త్యేశ్వర, సోమేశ్వర, మార్కండేయేశ్వర, హనుమదీశ్వర, [illegible]రేశ్వరులు పంచాయతనంబులు సద్యోజాతాది పంచముఖంబులై తలిర్చు. ఆ పంచలింగ దర్శనం బొనరించువారికి మోక్షంబు కరతలామలకంబు. అగస్త్యేశ్వరున కుత్తరంబునఁగాళే

నాథుండు నాఁబడు జగత్సంహార భైరవుండు క్షేత్రపాలుండై యుండు. హనుమదీశ్వరుని పార్శ్వంబున ఖండరూపిణియై చాముండి యుండు. దానింగని పాతకంబులూడ నింబాడు. మఱియుం బిశాచమోచనతీర్థ, గర్గతీర్థ, విశ్వతీర్థ, శక్తీశతీర్థ, కాళతీర్థ, మహావృషతీర్థ, గౌరితీర్థ, ప్రాజాపత్యతీర్థ, గౌతమీతీర్థ, స్వర్గద్వారతీర్థ, జంబుకేశతీర్థ, స్వర్ణతీర్థ, గయాతీర్థ, మహానదీతీర్థ, నారాయణతీర్థ, వాయుతీర్థ, వరాహతీర్థ, జ్ఞానతీర్థ, యమతీర్థ, అగ్నితీర్థ, గాంగతీర్థ, సోమతీర్థ, సూర్యతీర్థ, శ్రీతీర్థ, మణికర్ణికాతీర్థ, ఘంటాకర్ణతీర్థ, పితామహతీర్థ, నాగతీర్థ, యయాతితీర్థ, కపిలాతీర్థ, సోమేశతీర్థ, బ్రహ్మతీర్థ, భూతేశతీర్థ, గంధర్వతీర్థ, వ్యాసతీర్థ, దూర్వాసతీర్థ, చిత్రాంగదతీర్థ, చిత్రతీర్థ, విద్యాధరేశ్వరతీర్థ, కాలతీర్థ, కేదారతీర్థ, సారస్వతతీర్థ, భద్రకర్ణతీర్థ, ప్రభాసతీర్థ, హిరణ్యగర్భతీర్థ, గోతీర్థ, మహాలయతీర్థ, వృషధ్వజతీర్థ, వ్యాఘ్రేశ్వరతీర్థ, త్రిలోచనతీర్థ, లోలార్కతీర్థ, ఉత్తరాలయతీర్థ, కపాలమోచనతీర్థ, బ్రహ్మహత్యావినాశనతీర్థ, శుకేశ్వరతీర్థ, సనందనాదిదివ్యతీర్థంబు లారుద్రతీర్థంబున గలసి యుండు తత్స్నానంబును మహాపాతకోప పాతకహరంబు. ౧౪౬.

శా. పీనాపీన, సమాంసమీన, సుకరన్, విఖ్యాతవిత్తోదరన్
గోనాగాంచితగోసహాహ్య, సుఖసందోహ్యన్ సువస్త్రా
హినా స్థానంబందు నలంకరించి కపిలం దానంబుగావించు వాఁ
డానాకంబుననుండు నెన్నినెలలా నప్పుడ్డకస్నేడులున్. ౧౪౭.

చ. గరితరో, మున్ను బ్రహ్మపురుకన్యడనాడఁగ దేశదేశముల్
దిసుగుచు నెందును న్గైకపలేక లసంగమునందుమున్గినా
కరమునమున్న పున్కదగి కాశ్యపిపైఁబడె దాని చిహ్న మీ
వరకును జూడనొప్పు నఁట పట్టునముట్టిన మోక్షమిచ్చుచున్. ౧౪౮.

వ. నా నివసించుటంజేసి రుద్రతీర్థంబు నాఁబడునది యష్టదళపద్మంబువలెఁ జూపట్టునఁట నశ్వత్థంబు కర్ణికయయ్యె. తూర్పున సోమగిరియు, నాగ్నేయంబున నర్కపర్వతంబును, దక్షిణంబున దేవేశపర్వతంబును, నైఋతికడఁ గనకాచలంబును, బడమర మహాబలాచలంబును, వాయవ్యంబున బిందుకాచలంబును, ఉదీచియందు శ్రీగిరియు, నీశాన్యంబునఁ గుండశైలంబును దళంబులయ్యె. ఆ పర్వతంబులయందు మల్లికార్జున మహాబలేశ్వరాగస్త్యేశ్వరాది దివ్యలింగంబులు దేదీప్యమానంబులై దర్శనమాత్రంబున నఖిలేష్టార్థంబు లొసంగుచుండు. ౧౪౯.

చ. అవనిజలార్ణవంబయిన యప్పుడు తత్త్రికూటమందుఁ బెం
పవు వటమందు నాకుపయి నాహరి, రావిసుకోటరంబునన్
శివుఁడును దమ్మికేకులయి చెన్నలరారెడు పర్వతంబులం
దవిలి మునీంద్రులు న్నిలిచితారు మెలంగెద రెంతయేనియున్. ౧౫౦.

వ. సకలదేవతలు నటకుంజని యున్నంత మీనమాసమం దుత్తరఫల్గునీనక్షత్రంబున నక్ష త్రేశ్వర కిరీటుండు పంచలింగంబులంగలసె. హైమవతియుఁ జాముండింగలసె. ఢుంఠి వినాయక నందికేశ్వరకుమారాదు లాయారూపంబులం గలసియుండిరి. కాశీగయా ప్రయాగాదులంగల తీర్థంబులెల్ల నటఁ బొలుపొందు నగస్త్యేశ్వరుని సేవించువారికి మోక్షంబరచేతిదని సనత్కుమారుండు చెప్పిన విని దర్శన లాలసుండగు వ్యాసుండు సశిష్యుండై బయలువెడలి కావేరికరిగి యా సహ్య సాగరాంతతీర్థంబులెల్ల నాడి కపిలా సంగమంబునకు వచ్చి లింగపంచకంబు సేవించి దశంబుల నీశ్వరులంగొలిచి రుద్ర తీర్థంబాడి యశ్వత్థమూలంబునఁ బితృశ్రాద్ధంబుగావించి యగస్త్యేశ్వరు నర్చించి పాపాపహారంబునకై నిలిపిన ధ్వజంబుదర్శించి యచటఁ గొంతకాలంబు నివసించియుండె నింక నయ్యగస్త్యేశ్వరాది లింగపంచక ప్రతిష్ఠాక్రమం బెట్టిదనిన. ౧౫౧.

అగస్త్యేశ్వర హనుమదీశ్వరుల వృత్తాంతము.

ఉ. మున్నొకనాఁ డగస్త్యముని ముఖ్యుఁడు శిష్యులతో నెలంతతో
మిన్నులు ముట్టువింధ్యము నిమిత్తమున న్మలయాద్రికేగు వాఁ
డన్నది సంగమంబునకు నాగతుఁడై జలమాడి సత్క్రియల్
గ్రన్ననఁదీర్చి తమ్మివలెఁ గ్రాలెడు క్షేత్రముఁ జూచిమెచ్చుచున్. ౧౫౨.

వ. నివసించియున్న యవసరంబున నాదృచ్ఛికంబుగా వాయునందనుం డెదుర నావిర్భవించినం గని కృతనమస్కృతుండై మన్నించి మునియిట్లనియె. ౧౫౩.

తే. అంజనీప్రియనందన, యాడఁబోయి
నట్టి తీర్థము దానెదురైన యట్లు
వెదుకఁబోయినతీఁగ కాళ్లఁదగిలినట్లు
లంతరములోనఁ దలపోయు నంతలోన
నెదుట సాక్షాత్కరించితి విపుడునీవు. ౧౫౪.

తే. ఎట్టికార్యములైన నీవింతలోనఁ, జేయఁజాలెదవని వేరచెప్ప నేల
ద్రోణగిరిదెచ్చి లక్ష్మణు ప్రాణమిచ్చి, నెగడు గైకొన్న నీకిలనీవసాటి. ౧౫౫.

క. తగనిపని నాక చేయుకా, ల్వగతి స్వడి దాఁటి కడలి లంకంజను నా
జగతి సుతఁదెలిసి రాముల, వగపుడిపినమూర్తి నిన్ను వర్ణింపనగున్. ౧౪౬.

వ. అని యనేకవిధంబుల నభివర్ణించి పొగడుచు. ౧౪౭.

మ. వినుమీ నాదుమనోరథం బిచటనే విశ్వేశ్వరు న్నిల్పెదన్
మను వాక్రుసస్సే విధాత యిట్లులగుటన్ ముఖ్యంబు కర్తవ్యమీ
వనుకంపం జని కాశికాపురికి గంగాంభోంతరం బందునుం
డిన లింగంబును గొంచు రమ్మికఁడు వర్ణింపంగ నీ వేగమున్. ౧౪౮.

వ. అనుటయును నతండాస్ట కాకముని వారణాసికరిగి శివలింగాన్వేషణంబు సేయుచున్నంత
నించుక విలంబంబగుట్యు నంతలోన నగస్త్యుండును. ౧౪౯.

తే. సైకతంబున లింగంబు సంతరించి, శైవశాస్త్రోక్త మార్గంబుతీవి మెరయ
నొగిఁ బ్రతిష్ఠించి మతిషోడశోపచార, ములను బూజించి యిట్లని పొగడె భక్తి ౧౫౦.

సీ. ధ్యానంబు వాఙ్మానసా గోచరునకు నావాహనంబు త్రిజగద్వ్యాపకునకు
నాసనం బమల కైలాసవాసునకు సుపాద్యం బఖిలతీర్థ పాదునకును
అర్ఘ్యంబనంత రత్నాకరేశునకు కభిషేకంబు స్వర్ణదీశీర్షునకును
ఆచమనీయం బనంత రూపునకు దివ్యాంబరద్వయము దిగంబరునకు
నవళయజ్ఞోపవీతగంధ సుమధూప, దీపనైవేద్య తాంబూల దక్షిణ
లములు సర్వేశ్వరునకంచుఁ గ్రమముతోడ, వేడ్కఁ బూజించి యిట్లని విన్నవించె.

కల్పవల్లీవృత్తము.

జయసోమనమోజయరుద్రనమోజయజయపశుపతినామనమో
జయతామ్రమనమోజయశంకరనమోజయజయఖలసమిదుగ్రనమో
జయభీమనమోజయశర్వనమోజయజయశివతరశీలనమో
జయదేవనమోజయభర్గనమోజయజయమునివరపాలనమః. ౧౫౨.

భుజంగప్రయాతము. నిరస్తోద్భవాస్తా, మునిస్వామ్యపాస్తా
స్థిరాంచత్సమస్తా, నదీగ్రస్తమస్తా
అరిత్రస్తభక్తావసాస్థాప్రశస్తా
నుమనాన్నాథశస్తా, నమస్తేనమస్తే. ౧౫౩.

క. శంకరాయనుభక్తవశంకరాయ, నంకరాయతదుష్టనాశంకరాయ
కింకరాయితకృష్ణాదిశంకరాయ, భద్రమస్తుదయాస్తుతుభ్యంనమోస్తు. ౧౫౪.

క. సర్వమయు సర్వపూజ్యుని, సర్వేశ్వరు నిన్నుఁ బూలుజలమిడి కనుటల్
శర్వా, నీయది నీకుం, జర్వితచర్వణమునువ్వె! చర్చింపంగన్. ౧౬౫.

చ. అని కొనియాడి యశ్రుముఖుఁడై మునిముఖ్యుఁడు దండదండమో
యనఁబడి సాఁగి మ్రొక్కునపుడా వరలింగమునందు దేవితోఁ
గనఁబడి లెమ్ము వత్స, యిటఁ గౌతుకమారవసింతు నెప్పుడున్
జనులకు మోక్షమిత్తునని శంకరుఁ డమ్మునిఁదేల్చె నంతటన్. ౧౬౬.

క. గిరిరాజసుతయు నాతని, శిరమునఁ గరమూపి తపము సిద్ధించె నిటం
దిరమై నిలిచెదనని య, ద్దరిఁ జండిక రూపమంది తగవసియించెన్. ౧౬౭.

ఉ. అంతట వాయునందనుఁడు నాడకు లింగముఁ గొంచువచ్చి కుం
భాంతరజప్రతిష్ఠితము నిర్చితమైతగు లింగమెన్నిలో
నెంతయుఁ గిన్కనూఁకొని మునీశ్వరు నెంతటికైనఁ జాలు వా
రింతటి మాత్రలోన నిటు లీతఁడొనర్చె నిఁకేమిసేయుదున్. ౧౬౮.

తే. కాశిపురికేగి లింగంబు గడఁకఁదెచ్చి, నట్టి యాయాసమంతయు నిట్టిరొడల
వమ్ము గాకుండ మానిలింగమ్ము వెతికి, నేనుదెచ్చిన లింగంబు నిలుపువాఁడ. ౧౬౯.

చ. అని కృతనిశ్చయుండగుచు నప్పవమానసుతుండు చుట్టునున్
ఘనతరవాలముం దిరుగఁగా నొనరించి బలంబు పెంపునన్
మునికృతలింగమున్ బెఱుకఁ బూనికడంగుడు ముజ్జగంబులుం
గనుకని గంపముం గొనియెఁగాని చలింపదు లింగమింతయున్. ౧౭౦.

ఆ. లింగమూడిరామి నంగంబు నొచ్చుట, పరులకడను నవ్వుబాటుకతనఁ
బౌడిగఁ జేయుదునని కడఁగి తామ్రమాత్రుఁడై, ముష్టినడచె లింగమూర్ధమందు. ౧౭౧.

వ. అట్లడంచియు విఫలమనోరథుండై మూర్ఛంబడి నేలఁబడియె నిప్పటికి నా లింగ
మూలాగ్రంబుల నాంజనేయకరవాలలాంఛనంబులు జూపట్టు ననంతరంబ. ౧౭౨.

చ. మునియుఁ దపఃక్రియాచరణ మున్విడిమూసిన కన్నువిచ్చి క
న్గొని సువిసంజ్ఞుఁడై ధరణిఁగూలిన గాలికుమారుగాదిలిన్
మొనసికరాంబుజంబునను ముట్టినమాత్రన లబ్ధసంజ్ఞుఁడై
కనసతఁడొప్పి మౌనిపదకంజములంబడి మ్రొక్కెఁ గ్రక్కునన్. ౧౭౩.

వ. సాష్టాంగదండప్రణామంబు గావించి యిట్లని విన్నవించె. ౧౭౪

మ. అపరాధం బొనరించినాఁడ మునివర్యా, జాతిధర్మంబునన్
గృపసైరించి త్వదీయకింకరుని నన్నేలందగుం బాలిశుం

కృపణుం బాలుని బాలభావుననుచుం గించిజ్ఞుడుంబోలెనై
కపివర్యుం డతిగద్గదస్వరమునన్ గాటంబు ప్రార్థించుడున్. ౧౭౫.

చ. యతియుఁ గృపాతరంగిత హృదంబుజుఁడై యను లెమ్ము లెమ్ము స
న్నుతమతి, నీడు మీాభయము నోదవ్వడు నీకు శుభంబు లిచ్చెదన్
క్షితిగఖ లింగమున్నిలుపు నీవరనామమునోదమఃఖ్యగం
బతిఫలదంబు ప్రాక్సృతిఁ బుత్తమైతగు నియ్యది భక్తకోటికిన్. ౧౭౬.

వ. తొలుత హనుమదీశ్వరుని సేవింపక కుంభజేశ్వరుని సేవించువారికి ఫలంబు లభింప కుండునని కారుణ్యవేష్టితుగు మునిసత్తముండు వరంబొసంగిన నతండు నాచెప్పిన చొప్పునఁ గుంభజేశునకుత్తరంబుగాఁ జాముండికి దక్షిణంబున లింగప్రతిష్ఠగావించి కృతకృత్యుండై యుత్తరదేశం బరిగె. అగస్త్యుండును మలయాచలంబునకుఁ గృతగమనుండై నిత్యనివాసంబుండె. ఇదికుంభజేశ్వర హనుమదీశ్వరుల వృత్తాంత మింక సోమనాథేశ్వర మాహాత్మ్యంబు వినుము. ౧౭౭.

సోమేశ్వరవృత్తాంతము.

తే. మున్ను జంద్రుఁడు దక్షుని పుత్త్రికలను, సర్వలక్షణ లక్షితచారుతనుల
నిరువదేడ్వురఁ గొమ్మలనింపుమిగులఁ, బెండ్లియాడెను గుహ్యాక్ష విధిదలిర్ప. ౧౭౮.

వ. పెండ్లియాడి వారిపెల్లర నొల్లక కామాత్ముండగు నతండు రోహిణీసక్తమానసుండై యుండె. తదుత్కంఠాసహిష్ణులగు తక్కునుంగల మక్కచెలులప్పతిని విడనాడి పితృసమీపంబున కరిగి రతిండును. ౧౭౯.

చ. కళలకుఁ బెన్నిధానమయి కాలెడు చంద్రున కీవు గర్మప
త్నులు తగునాపఁ బుత్రికలు నోములునోఁచి యశంబుగొన్నవా
రలతులు నాలె మీారతఁడు సంపకనేఁ బిలుపింప కిట్లు వి
చ్చలవిడి మెట్టుకొంచు నిటుజక్కఁగ వచ్చుట పోలియుండునే. ౧౮౦.

క. పిలువక వచ్చుట యడుగక, పలుకుటయు నలంతులైనవారలతోడం
జెలిమిచేయునచ్చుట నవ్వుట, చులకన కివి కారణములు సుందరులార. ౧౮౧.

తే. స్వేచ్ఛదిరుగుట విధవకుఁ జెల్లుఁగాని
భవతికినిఁ జెల్ల దత్యంతపాతకంబు
గానఁ బిప్పట్లమీారతి గర్వితంబు
కార్యమొనరించి నిందకుఁ గట్టువడితి
రనుచు పలవించి కోపించి కనలుచుండె. ౧౮౨.

వ. ఇట్లు కోపించి పలికిన పితృవాక్యంబుల కత్యంత దుఃఖాక్రాంత చిత్తలై తత్తరంపడి
దైన్యంబు దోఁప నీరెలుంగున నిట్లనిరి. ౧౨౩.

శా. తండ్రీ, మాకుఁ దటస్థమైన దురవస్థ న్వింటె చంద్రుండు ను
మ్మాండ్రంచుక్ దయఁజూడ కన్యలగతిక్ హైన్యంబుగాఁ జూచుచుక్
గండ్రల్లా శపియించి ధిక్కృతులఁ బోకార్చించుఁ దిట్టుక్ సదా
గుండ్రాడెందమువాఁడవో కరఁగి మాకు న్వేడ్క సేయండుసూ. ౧౨౪.

తే. రోహిణీసక్తచిత్తుఁడై రోసియతఁడు, వెడలఁగొంటిన నవమానపడి త్వదీయ
సవిధమును జెంచితిమి నీవు సర్వకార్య, దక్షుఁడవటంచుఁ దలఁచుచు నీ క్షణమున.

తే. నరునకు ముదిమినడిచిన నడుపకున్న, గుజ్జమునకా తపంబాప్పు శోకలకును
స్త్రీకి రతిలేకయుండినఁ జేరు ముదిమి, గాన వేఁడవచ్చినఁ గోపమూనసేల. ౧౨౬.

తే. పతిని విడనాడివచ్చుట పాడిగాదు, మరుని దాడిమికోర్వ మాతరము గాదు
తల్లిదండ్రుల కెఱిఁగింపఁ దగదటన్న, నేమి సేయుదు మెటఁ బోత్తు మేదిదిక్కు. ౧౨౭.

తే. గోఁకుమట్టుపై రోకలి జేరినట్లు, మూలిగెడు నక్కమీఁదను దాళఫలము
పడినయట్లిటుఁ గడుపాట్లు పడిపడి నిను, జేర నీవిట్లు దూరితి చిత్తగింపు ౧౨౮.

వ. అనుచు నేడ్చుచు నతని యడుగులం బడిన నతండు కొమరితలఁ గరుణించి క్రోధతామ్రాక్షుండై దక్షుండాక్షణంబ కళాహీనుండగుఁ గావుతమని రోహిణీకాంతుని శపించిన నతండు నీత్రిమకూటంబున కరుదెంచి రుద్రసరోవరంబున జలంబాడి శంకరుం బ్రార్థించిన నద్దేవుండు లింగరూపంబునం బొడసూపి పూజితుండై శాపంబుడిగించి కళలొసంగె. అదిమొదలా లింగంబు సోమేశ్వరాహ్వయంబునం బొలుపొందు. మార్కండేయుండు పూజించిన లింగంబు మార్కండేయేశ్వరాఖ్యదీపించు నిఁక గర్గేశ్వరుని కథ యొట్టిదనిన. ౧౨౯.

గర్గేశ్వరచరిత్రము.

సీ. కలఁడు గర్గుండనఁ జెలఁగెడు ముని యదుకులగురుండొక్కఁడు గుణలమందు
నతఁడవమానితుఁడై వారిమడియింపఁగలవాని నొక్కనిఁగనఁగఁగోరి
వలిమలనూరేండ్లు నిలిచి నిరాహారియై హరుఁగని వరమట్టి బొంది
మఱలి నిజోటజ మఱుగుచో ననపత్యుఁడును సభాగ్యుండు యావనుఁడు వచ్చి
పుత్త్రిదానంబు సేయు మిషాప్పలఁతియుందు, ననుచుఁ బ్రార్థింప నతఁడామెనంటె నంతఁ
గాలయవనుండు జన్మించెఁ గాలునట్టు, లా సుతు నొసంగి యవనుని నంపిపుచ్చి.

వ. గర్గుండును వ్యాకులమనస్కుండై త్రిమకూటంబునకేగి పెక్కేండ్లు తపంబొనరింప మాఘ కృష్ణచతుర్దశీదినంబున నందికేశ్వరుండు ప్రత్యక్షంబై గర్గేశ్వరాభిధానంబునంబొంది వెలుఁగొందుచుండె. ౧౯౧.

క. పరదారగామి పరధన, హరుఁడును బరవంచకుండునగు వాఁడయ్యీ
శ్వరుఁ గొల్చిశఁ బాపహరం, బరలం దెగఁగోయు లతలఁ బరశువు వోలెన్. ౧౯౨.

వ. మఱియుం గాలనాథుండు దండపాణియై కుంభజేశ్వరోదగ్భాగంబున క్షేత్రపాలకుండై నిలిచె. వ్యాసేశ్వరుండు నారుద్రసరస్తీరంబునం బొలుపొందు నచట వటపిప్పలంబులు రెండుత్పన్నంబయ్యె. తత్సమీపంబున గదాధరుండు లక్ష్మీనృసింహుండై స్వయం వ్యక్తంబయ్యె. అతని యెదుట దక్షిణామూర్తి మూలస్థానేశ్వరం డను పేరం బరఁగు. జ్యేష్ఠేశ్వర మహాకాళేశ్వరు లర్యమేశ్వరత్వంబు నొందిరి. అందు గ్రీష్మదినంబులఁ జలువలుఱుకు ప్రేతశిలయొకఁడు కలదు. దానిపై నేఁటికిని మునివికీర్ణతంబులు తిలలు చూపట్టు. ఆ చెంత వశిష్ఠేశ్వరుండుండు నట వశిష్ఠుండు సత్రయాగంబు గావించె. యాగభస్మరాసులిప్పుడును లోచనగోచరంబులగుఁ గాశియందుఁగల దేవతలెల్ల నటఁ బాషాణ తరుగుల్మాదిరూపంబులంబొంది నివసించిరి. మణికర్ణిక రుద్రతీర్థంబయ్యె. జ్ఞానవాపిసోమతీర్థంబు నాఁబడు. వైష్ణవతీర్థంబులెల్ల నరసింహతీర్థంబునంబొందె. ఆ గుంజానృసింహ వామభాగంబున నర్యమేశ్వరునకు సమీపంబున జ్ఞానతీర్థంబును హనుమదీశ్వరుని పశ్చాద్భాగంబున నస్థిక్షేపతటాకంబునుం గలదు. మార్కండేయేశపశ్చిమంబున దశాశ్వమేధతీర్థంబు వహ్నితీర్థంబు నాఁదనరు. సకల నదులును తీర్థంబులును క్షేత్రంబులును గావేరీకపిలాసంగమ మధ్యత్రిమకూటంబునం బాపాపహంబులై పరివర్తించు ననంతరంబ. ౧౯౩.

గజారణ్యమహాత్వము.

తే. అలరు సోమార్కశైల మధ్యంబునందు, నఘహరంబుగజారణ్యమందు వైద్య
నాథుఁ డను పేర శివుఁడుండు సాధుజనుల, కగు భవామయ ముడిగింపఁ జనుదినంబు.

క. వరమగు నక్కరి వనమున, నరుదుగ గోకర్ణతీర్థ మనఁనొక్క సరో
వరమది కోకనదంబులఁ, బరిపూర్తిం జెంది కనుల పండువసేయున్. ౧౯౪.

చ. కనఘున మద్యరణ్యమునఁ గ్రాలెడు సేనుఁగుతండు నొండొగిం
దన ఘనకాయ యొత్తుకొమరయఁ దెఱిచిన నీరొకపుర డుడున్ జవం
బునఁ గొనిపోయి యొక్క పాదిఁబోసి నమస్కృతి జేసి పోవఁగనుం
గొని యిటఁ జోద్య మేమగునొకో యని యద్దిటు లుబ్ధకాధముల్. ౧౯౫.

వ. పోయి పరీక్షించి యొద్దియుం గానక పరశ్వధంబుల నక్కుంజంబుఁ దెగ నఱకం జొచ్చి యమ్మధ్యంబున నున్నయున్నత శునకశాల్మలిం జూచి గొడ్డలియెత్తి వైచునంత నది యట నొకశిలాతలంబుపైఁబడి పగిలించె నటనుండి కీలాలంబు స్రవించి తత్క్షణంబ క్షీరంబయ్యె. అది గనుంగొని వెఱంగుపడి మృగవ్యాధులా పాలనంటి కృత్తోత్తమాంగం బగు కృత్తివాసోలింగంబుగని నమస్కరించి యపరాధంబు సైఁపుమని ప్రార్థించు నంతలోన. ౧౯౮.

ఆ. మృగయులార, మీర లీ పాలు ద్రావిన, చోగణాధి నాథులై గణింపఁ
బడి వసింతు రిచట భద్రాయితాంగులై, యనుచుఁ జపలపలుకు లరయునయ్యె. ౧౯౯.

వ. వారును రుద్రాదేశంబున శాల్మలీఫలపిష్టంబా లింగవ్రణంబున మెత్తి క్షీరపానంబు గావించి గణేశ్వరులైరి. ఇప్పటికిని శిలామయ లుబ్ధకవిగ్రహంబులు గానంబడు గజేంద్రుండు చెప్పటియట్లు వచ్చి శివునర్చించి ప్రాలుద్రావి కైలాసంబున కేగె. శంకరుండు తనవ్రణంబునకుఁ దానవైద్యుం డగుటం జేసి వైద్యనాథుండు నాఁబరఁగె. అక్షిరోగ శిరోరోగ జ్వరాపస్మార గుల్మశ్వాసకాస విషోన్మాద గ్రంథిశూలభగంధర వాత పిత్త శ్లేష్మజాది రోగంబులెల్ల నచటి మృత్తికాసంపర్కంబునం జేసి వినాశనంబందు. పరమపవిత్రంబగు గోకర్ణతీర్థంబు పొంతఁ బ్రాగ్భాగంబున నర్కనాథుండును దక్షిణంబునఁ బాతాళేశ్వరుండును పశ్చిమంబున సికతానాథుండు నుత్తరంబున మల్లికార్జునుండును ఆ మధ్యంబున వైద్యనాథేశ్వరుండు దేదీప్యమానంబగు. ఆ పంచలింగదర్శనంబు మహాపాతకోప పాతకహరంబు. అచటఁ బశ్చాద్భాగంబునఁ బశ్చిమవాహినియై కావేరి పొలుపొందు నచటి స్నానదానాదు లత్యంత ఫలప్రదంబులని వెండియును.

మ. పరఁగు న్మన్ను దిలీపభూపవరుఁ డిక్ష్వాకన్వవాయోద్భవుం
డురుసారుండతఁ డర్ణవావృత సమస్తోర్వీతలం బేలుచున్
సరిలేకున్నెడ నొక్కకాలమునఁ దద్జ్ఞాతుల్ మహాపాతకుల్
పురముల్ సర్వధనంబుతో నొడిచివేఁ బోద్రోలిరా భూపతిన్. ౨౦౦.

తే. అనలకల్పు లాజ్ఞాతు లాతనిసుపత్ని, కొసఁగిరంత నంతర్వత్ని కుగ్రవిషము
"శత్రుశేషం న శేషయే దత్ర" యనుచు, నెంచుకొనియేమి లేకున్న నిట్లు తగునె.

వ. దురదృష్టదుఃఖితుండగు దిలీపుండును విషంబునఁ గాలధర్మంబునొందని యిల్లాలి వెంటఁ బెట్టుకొని పాదచారియై కతిపయప్రయాణంబుల నా పశ్చిమవాహిని కేతెంచి

యొండు రెండు నాళులుండి దేహపరిత్యాగంబుచేసి తత్ప్రభావంబున స్వర్గంబునకు నిర్గమించె నంత నతని కాంతయును. ౨౦౨.

చ. అరుదుగ నెల్లవేళల దయామతిఁ గంటికి ఱెప్పవోలెఁ ద
న్నరసి సుఖింపఁజేయు విభుఁడట్టయి పోవుట కెంతయేనియున్
దురపిలి శుష్కకాష్ఠములతోఁ జితసేసి గమింప నెంచె నా
గరితల కట్టిచందమగుఁ గాదనరిత్రిఁ దలంచి చూచినన్. ౨౦౩.

వ. ఆ సమయంబున. ౨౦౪.

చ. చదలిటులాడె సాహసము సల్పకుమమ్మరొ, నీదు బొజ్జలోఁ
బొదలెడు సర్వశాత్రవులఁ బొల్పరఁజేయు ననల్పశక్తితో
మెదలెడువాఁడు సర్వమగు మేదిని నేలఁగలాఁడు నందనుం
డిది తగదన్న మాని హృదయేశు నిడెన్ జ్వలనార్పణంబుగన్. ౨౦౫.

వ. తాను నా కావేరీస్నానంబును మల్లికార్జున లింగార్చనంబునుం జేయుచు నాకలంబుల దుంపతూండ్ల దేహయాత్ర నడుపుకొనుచున్న సమయమందొక్క శుభలగ్నంబున ద్వాత్రింశల్లక్షణోపేతుండును శత్రుదత్తగరాన్వితుండు నగు కుమారుండు పుట్టి మాతృపోషణంబునం జేసి శుక్లపక్ష క్షపాకరుని చందంబున దినదినప్రవర్ధమానుండై సగరుం డనం బరఁగి హరునారాధించి తత్ప్రసాదంబున శత్రుసంహారంబు గావించి సర్వసర్వంసహా రాజ్యంబుఁ గొని పాలింపుచుం జక్రవర్తియై షష్టిసహస్ర సంఖ్యాక పుత్త్రులం బడసి సుఖంబుండెనని కొండియు. ౨౦౬.

సీ. సోమదత్తుండను భూమీసురుఁడు పూర్వ మంబికేశానుగ్రహంబు వడసి
జన్మకోటి సహస్ర సంభ్రాంతునకు నిష్ఠఁ జెడని పదంబీడఁ జెందఁగలుగు
ననిన శంకరుఁడను నల్లకావేరియుఁ గపిలయుఁ గలసినఁ గడఁగుచోటి
కర్ధయోజనమున నలరు సిద్ధాశ్రమ మొకఁడు సర్వశ్రుతి ప్రకటితంబు
ఆటకు శిష్యసమేతుఁడై యరుఁగు ముక్తి, కరతలామలకంబుగాఁ గలదు నీకు
నని తిరోధాన మొందిన నతఁడు నటకు, నరిగి ఘనుఁడయ్యెఁ దదనుగ్రహంబువలన.

వ. మునీంద్రులెల్లరు గజరూపధరులై యచట నివసించి లింగంబులఁ బ్రతిష్ఠించిరి గాన నది గజారణ్యంబు నాఁబడె నచట ద్వాత్రింశత్కోటి దేవతాసహితుండై దేవేంద్రుండును మనుష్యధర్ముండును లింగంబులం బ్రతిష్ఠించి యభీష్టంబులు వడసిరి. అర్కప్రతిష్ఠితం

డగుటను మ్మానాథుండు అర్కనాథుండనియు వాసుకి ప్రతిష్ఠితంబగుట శివుండు వాసుకీశ్వరుండనియుఁ బరఁగుదురు. అటఁ గావేరి యుత్తరవాహినియై యొప్పునని మతియును. ౨౦౮.

చ. జగముల సృష్టిఁజేయుమను స్రష్టసరస్వతి సృష్టిఁజేసి య
మ్మగువనుఁ జూచి మోహపడి మాయనిబారికిఁ జిక్కి కౌఁగిలిం
పఁగఁ జనఁ దండ్రిఁగూడ నగు బాటగునంచు భయంబు పెంపునన్
వగచుచు నామె లేడియయి పాఱె హరోంహర యంచు నార్చుచున్. ౨౦౯.

వ. అప్పు డప్పితామహుండును. ౨౧౦.

మ. వెనువెంటంబడి యిఱ్ఱియై పఱచి దేవీసన్నికృష్టంపు భూ
మిని ముట్టం జనువాని కట్టెదుటికిన్ మృత్యుంజయుండుగ్రమై
ల్లను మూర్తీభవమయ్యెనో యనఁగ భిల్లవ్యాఘ్రమై ఘర్మర
క్షను గావింపఁగ వచ్చి హుమ్మనుచు నిష్వాసంబు సారింపుచున్. ౨౧౧.

మ. ధరణిం గాలూఁకఁడూది సాఁచి శరసంధానంబు గావించి వి
ల్లరలేకుండఁగఁ జేది యోరీ, యిది యేరా! కాని మర్యాదకుం
జొరరాదన్న వివేకమేది యిటుచేఁ జూడంగ నేర్తెత్తురీ
వరయంగా నీకన్నైన మానదగుఁ గాదన్న న్ననుం జూడరా. ౨౧౨.

వ. అని రుద్రుం డతిరౌద్రంబునం బలికి వానిశిరంబుఁ దెగనటికె నది యిప్పటికిని నక్షత్ర మండలంబునం జూపట్టు. నలువయు సిగ్గుపడి దుష్టనిగ్రహశాలియగు శూలిచేఁ దిరస్కృతుండై గజారణ్యంబునకు వచ్చి సైకతంబున నొక్కలింగంబు సంతరించి పూజించి ప్రార్థించిన శివుం డతని యభిప్రాయంబెఱింగి శారదశబ్దబ్రహ్మమయంబుగావించి యతనికొసంగె. ఆ సైకతలింగం బిపుడు గురుతల్పగమనాది దోషంబులఁ దొలంగించుచుండు. ౨౧౩.

సీ. వరకార్తికిక శుద్ధపక్ష చతుర్దశి మల్లికార్జున పూజ మహిమ లెంచు
శ్రావణ శుక్లపక్ష తృతీయ చాముండిఁ గొలిచి వైధవ్యంబుఁ గొనరు చెలులు
ఆశ్వీన శుక్లపక్షాగత నవమీ దినంబు తత్సేవ కామ్యంబు లిచ్చు
వైశాఖ పూర్ణిమ వైద్యనాథునిఁ గొల్చి శివలోక మందెద రవనిజనులు
మాఘశుక్ల సప్తమి దినమందు నర్కనాథు నర్చింప మోక్షంబు నరులకబ్బు
శ్రావణంబున శుద్ధపక్షంబునందు, వాసుకీశ్వరుఁ గొలిచిన ఫలము ఘనము. ౨౧౪.

వ. మాఘకృష్ణచతుర్దశి సైకతేశ్వరుండును, గార్తికబహుళపక్షాష్టమిమల్లికార్జునుండును, దర్శనమాత్రంబున సాయుజ్యమిత్తురు. గోకర్ణ సరస్స్నానంబును, ఛండికాపూజయు, వైద్యనాథాది లింగపంచక సమర్చనంబును గావించునది. కాశీక్షేత్రంబుకంటె శతగుణాధికంబగు నాక్షేత్రమాహాత్మ్య శ్రవణంబును మహాపాతకోప పాతక హరంబు. ఇది గజారణ్య వృత్తాంతంబు. దీనికిఁ బురోభాగంబున యోజనద్వయదూరంబున హేమకూటంబు గలదు. అచటఁ గుండినేశ్వరుండు భీముండు తనపేర శివలింగంబు నిలిపి పూజించి నలాన్వేషణంబు గావించె. నలుండు నద్దేవుం గొలిచి నిజరాజ్యపదంబునొందె. కర్కోటకుండు నటఁ దపించి శాకల్యశాపవిముక్తింగనె. ఋతుపర్ణుండు నా భీమేశ్వర ప్రసాదంబునఁ గలిదోషంబులం బెడబాసె. అవ్వల శ్రీరంగనాథాస్థానంబును భుక్తిముక్తిప్రదంబునగు చంద్రపుష్కరిణీక్షేత్రంబు గలదు; అనిచెప్పుటయు.

ఆశ్వాసాంతము.

మ. రమణాంబావరసూక్తిమౌక్తికమతిప్రాంచద్గుణస్ఫూర్తిమ
త్తమతేజఃకలితంబనఘ్నము జగత్ప్రాజ్యేశ్వరామాత్యరా
జమహేంద్రాభరణాయమానమలకృష్ణస్వాతిమేఘోద్భవం
బమలాంతస్థము సుబ్బరాయబిరుదాఖ్యాతంబు వర్ధిల్లుతన్. ౨౧౬.

మాలిని. సకలరిపువిహారీ, సర్వలోకోపకారీ
ప్రకటితగుణహారీ, భవ్యమార్గానుసారీ
సుకృతిచయవిహారీ, శోభితాజ్ఞామరారీ
వికృతరహితసూరీ, వేదశాఖాప్రచారీ. ౨౧౭.

గద్యము. ఇది శ్రీమదనునాతనోభయకవిమిత్ర, వేంకటయజ్వాగ్రపుత్త్ర, సమారాధిత విబుధరాజ, శ్రీపాదకృష్ణమూర్తికవిరాజప్రణీతంబైన కావేరీచరిత్రంబనుమహాపురాణంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ

కావేరీచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీపసలపూడి నగరము, కాపురముగ నుండి సుకవికల్పక మగుచున్
దీపించుసుబ్బరాయుని, గాపాడుము కరుణతో సకలజగదీశా. ౧.

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కీశ్వరుం డీశ్వరికిం జెప్పినచొప్పునం జెప్పువాఁడై యిట్లనియె. ౨.

శా. శ్రీరంగంబనఁ జంద్రపుష్కరిణినా క్షేత్రంబు దీర్ఘంబు కా
వేరీమధ్యమున న్మహోత్సవముల న్విఖ్యాతమై ముక్తిదం
బైరంగేశ్వరవాసమై సకలదేవారాధ్యమై భుక్తిదం
బై రంజిల్లు నిల న్వికుంఠవిలయుం బంచుం బ్రశంసించఁగన్. ౩.

చ. సలిలజకుట్మలంబువలె సొరగుదివ్యవిమానమధ్యమం
దలఫణిరాజతల్పమున నచ్యుతుఁ డచ్చట యోగనిద్రమై
నలరెడుఁ దన్మహత్వముమహామును లీశ్వరు లంతవారు నేఁ
దెలుపఁగ లేరు నేఁ దెలుపఁ దెంపువహించితి నన్ను సవ్వరే. ౪.

వ. అయిన నామం దోఁచినట్లింమక విన్నవించెద సావధానచిత్తులరై యాకర్ణింపుడు. ౫.

శ్రీరంగక్షేత్రమాహాత్మ్యము.

చ. పరమపతివ్రతామణి, కృపాపరిపూరణి, దక్షపుత్త్రి, ని
ర్జరజనయిత్త్రి, కశ్యపునిసాని, మహత్వమున న్భవాని, భా
స్వరమతిఁ బొల్చునయ్యదితి వైరులఁగూల్పఁగ విష్ణునంతపో
టరి యగు పుత్త్రినిం బడయ స్వాంతమునం దలపోసి యంతటన్. ౬.

వ. తనమనోరథంబు మగని కెఱింగించి ప్రార్థించుటయును నతండును.

మ. తరుణీ, నీదుమనోరథంబు సఫలత్వం బొందఁ జేయంగ శ్రీ
హరికిం దక్కఁగఁ దక్కువారికి నసాధ్యం బందునం జంద్ర పు

ష్కరిణీతీరమునందు సన్మునులు మెచ్చంజాలునిష్ఠం దప
శ్చరణంబున్నడిపింతువే నతఁడు సాక్షాత్కారముం బొందెడున్. ౮.

వ. నీకార్యసిద్ధి యగుం బొమ్మనిన నయ్యమ్మ సమ్మనమ్మున సంతసమ్ము నొంది తదనుమత మ్మునఁ జంద్రపుష్కరిణికడకుం జని నిష్ఠాగరిష్ఠయై నిరశనవ్రతంబునఁ దపం బొనరించు చుండె. అంతఁ గొంతకాలంబునకు రమాకాంతుండు లోచనగోచరుండై "నీతపం బునకు మెచ్చి వచ్చి వరం బిచ్చెద వేఁడుకొ"మ్మనిన నచ్చకోరాక్షి యక్షీణ భక్తితా త్పర్యంబునం బ్రత్యక్షంబైనవాని రక్షించుమని ప్రార్థించి వినుతించుచు నిట్లనియె. ౯.

శా. దేవా, నన్గరుణింపఁగా మనమునం దెల్లంబుగా నెంచితే
నీవే నీవలె దైత్యులం గెలిచి నీ వెన్నంగ శౌర్యంబునన్
ఠీవిం జెన్నగువానిఁ బుత్త్రు నొకని న్వీక్షించి మాకన్న రా
జీవాత్ముండు కృపార్ద్రచిత్తుఁడగుచుం జెల్వారఁగా నిట్లనున్ ౧౦.

మత్తకోకిల. ఓమనస్విని, నేను గాక సురౌఘముం బొదలింప నో
డేమహాత్ముఁడు జాలఁ డందున నేన నీకు నపత్యమై
నీ మనోరథ మెల్లఁ దీర్చెద నెమ్మి నుందు నిటన్ సదా
కామితార్థము లిత్తు భక్తజగజ్జనాళికి నెమ్మియై. ౧౧.

వ. అని పలికి జగన్నాథుం డంతర్ధానంబు నొందె. నదితియుం గశ్యపునిచెంతకుం జని తన తపంబునకు మెచ్చి జనార్దనుండు వచ్చుటయు వరంబిచ్చుటయు నెఱుఁగం జెప్పి ముప్పిరిగొను కౌతుకంబున నొప్పించి యప్పురుషోత్తముం గలసి మెలసి మెలంగుచుండె నంతఁ గొంతకాలంబునకు. ౧౨.

క. నెలదప్పెఁ గోర్కె లొప్పెను, బలుకులు నడకలును జాల బడలిక జెప్పెన్
బలువేవి ళ్లోగిఁ గప్పెను, వెలవెలనై మొగము కళల విప్పున్ గుప్పెన్. ౧౩.

వ. ఇట్లు గర్భవతియై యదితి నీరు మోసి మాసంబులు నిండ నొక్క శుభవాసరంబున.

చ. కనియెఁ గుమారు, మారసమ కమ్రశరీరు, లసద్విహారు, భూ
జననుతధీరు, మేరుసమసారు, నుదారు, దశావతారు, స
న్మునిసహకారు, వీరు, సురపూజితహారు, గురుప్రకారు, సం
ప్రణుతమహాధికారు, సుకుమారు, కుమారు, కుమారమారునిన్. ౧౪.

ఆ. అంతఁ గశ్యపాఖ్యుఁ డంతరంగమునందుఁ, బ్రీతి భయము భక్తి పెనగొనంగ
నాత్మజాతుఁ డగుచు నావిర్భవించిన, దేవదేవు నతనిఁ దెలియ వినుచు. ౧౫.

క. సాష్టాంగనమస్కారము, లష్టోత్తరశతసహస్ర మర్పించి మదిన్
అష్టాక్షరి జపియించుచు, స్పష్టముగా నుతి యొనర్చెఁ బ్రాంజలి యగుచున్. ౧౭.

వ. ఇందిరాసుందరుండు నానందితహృదయారవిందుండై "మీకు నే నందనుండనైతి" నీ చంద్రపుష్కరిణీతటంబున నుండి కైవల్యంబు నొసంగుదునని యారూపంబు విడిచి మానుషరూపం బంది వామనమూర్తియై బలిచక్రవర్తి ప్రముఖదైత్యుల నిర్జించి నిర్జర లోకం బింద్రున కర్పించి రంగస్థాన మలంకరించె నది యొప్పిదనిన. ౧౮.

సీ. పౌలస్త్యకులజాతుఁడై లంక లోకవిద్రావణుం డొప్పెడు రావణుండు
ఘాతకుఁడగు కుంభకర్ణుండు సత్తముఁడగు విభీషణుఁడు నాయధముతమ్ము
లతఁడు లోకములెల్లనలజడి వెట్టుడు వేలుపులెల్లరు విన్నవింప
దామోదరుం డంత దశరథపుత్త్రుఁడై కపిసేనతోఁ గూడి కదలి పోయి
పంక్తికంఠునిఁ దునుమాడి వాహినీశ, మేతుఁడై చను దెంచి సాకేతమునకుఁ
బట్టభద్రుఁడై సామ్రాజ్యబహుళసౌఖ్య, మనుభవింపుచుఁ జుట్టాల నంపువేళ. ౧౯.

వ. వాయుపుత్త్రునకు బ్రహ్మత్వంబు నంగదజాంబవతులకుఁ గాలాంతరంబునఁ దనతోడి యుద్ధంబును, సుగ్రీవాదులకు వారువారుకోరినకోరిక లన్నియు నొసంగి రామచంద్రుం డెల్లర వేఱువేఱ నంపి పుచ్చుచు విభీషణుండనుదినంబునుం బూజాసమయంబుల రంగనాథునిం జూచుచుం దలయూచి మెచ్చుకొనుచుండువాఁడు గావున నతని యభిప్రాయం బెఱింగియు నెఱుంగనివాఁడ పోలె నతనిదిక్కు మొగంబై యిట్లనియె,

శా. తోడంబుట్టిననాఁడు నాక పరశాతోదర్యపస్మారరు
క్రోడీకారనిరస్తచిత్తుఁ డనుచుం గొట్టాడి మీయన్నతోఁ
గూడ న్మన్కి దొలంగఁ బెట్టి నను గన్గొనవచ్చి చుట్టంబవై
తోడు న్నీడయునై సహాయపడు నీతో సాటి యేమేటియా. ౨౧.

క. ఈయుపకారమునకుఁ బ్రతి, యేయుపకారంబు నీకు నే నిందటిలోఁ
జేయఁగలవాఁడనైన, న్నీయిష్టము దెలుపు మింత నెఱవేర్తు నొగిన్. ౨౨.

చ. అనుడు విభీషణుండు వినయంబున దోయిలి మోడ్చి రాఘవా,
నను గడుఁ బెద్దఁ జేసి యిటు నాటఁగఁ బల్కుట న్యాయమా! జగ
జ్జనులను బ్రోవఁ బొల్పెసఁగుశౌరివి ప్రాకృతున ట్లలంతిగా
ననుటలు వింత లింతయిన నన్యులప్రాపుదలంతువే! మదిన్. ౨౩.

క. నీ కే నప్పు డుపకారము, చేకొనిచేసితి నటంచుఁ జెప్పితి వది నీ
కే కాని నాకుఁ దెలియుదో, లోకమునకుఁ దెలియదోటు లోఁబొంకనుచున్. ౨౪.

క. భక్తుఁడనగువా కత్యను, రక్తిని సామ్రాజ్య మొసఁగి రక్షింపవె ముక్తి
యుక్తిప్రయుక్తు లాపఁగ, శక్తుఁడవే నీదుకొలన సకలాధారా. ౨౫.

వ. నీ యనుగ్రహంబునకుం బాత్రుండనైన నాకొండేమియుం గొఱగాదు. అయిన నిష్ట వరంబు వేఁడుకొనుమంటివి గాన నా చిత్తం బెప్పుడు నీ పాదారవిందంబుల నంటికొని యుండున ట్లనుగ్రహింపు మనిన మందహాసభాసురవదనారవిందుండై రామచంద్రుండు కరండస్థంబగు జనార్దనుం దెప్పించి యంజలిపుటంబునం జూపుచు నిట్లనియె. ౨౬.

మ. ఇతని న్మున్ను చతుర్ముఖుం డొపుఁడుఁ దా నింటం దగం గొల్చునాఁ
డతఁ డిక్ష్వాకున కిచ్చె మెచ్చి దయతో నానాఁడుగోలెం గులా
గతమై చెందెను నాకు నీతనికినిం గన్పట్టదే భేద మీ
వతిమిత్రుండవుగాన నిచ్చెద సుమీ! ప్రార్థింపఁగా నుత్తమా. ౨౭.

క. దేహప్రతిమానుండవు, నీహృదయార్థం బెఱింగి నే నిచ్చెద నీ
శ్రీహరిఁ జేకొని పొమ్మి తఁ, డూహించిన సర్వశుభము లొసఁగెడు నీకున్. ౨౮.

క. అని సజ్జతోడ రంగే, శు నొసంగిన నతఁడు భక్తి శుద్ధాత్ముండై
కొని వీడ్కొని తల నిడుకొని, చని లంకాభిముఖుఁడై ససైన్యముగాఁగన్. ౨౯.

వ. అట్లు రామచంద్రాను మతంబునం జనువాఁ డమ్మార్గ మధ్యంబున మధ్యాహ్నకాలం బగుటయుం దత్సమయ పూజాతత్పరుండై యచటి చంద్రపుష్కరిణీతటంబున శ్రీరంగధాము దివ్యవిమానంబు నిలిపి షోడశోపచారంబులు విధ్యుక్తక్రియా కలాపంబులు నిర్వర్తించుచుండె నప్పుడు. ౩౦.

ఉ. అంతకు మున్న యోగ్య పురివర్గ సుబార్చితుఁడై దలిర్చు శ్రీ
కాంతునిఁ జేర్చి నిల్పుటకుఁ గాంక్ష యొనర్చిన ధర్మవర్మ భూ
కాంతుఁడు చంద్ర పుష్కరిణి గాఢ తపం బొనరించి కేశవున్
సంతస మందఁ జేసికొని సాధువరంబది కొన్ని నాళ్లకున్. ౩౧.

తే. అదితి కిచ్చిన వరము ధర్మాత్ముఁడైన, ధర్మవర్మ కొసంగిన నిర్మలవర
మొక్కగతిగాఁ దెలంగుట నొగి నెఱింగి, భక్తపరతంత్రుఁ డచ్చటఁ బాదుకొనియె.

వ. విభీషణుండును గాల్యకృత్యంబులన్నియుం గావించి యెప్పటివలెం గొనిపోవ విమానం బెత్తఁ బూనుటయు నచలంబైయుత్తరామి నుత్తలపాటుఁ జెందుచుం దన చిత్తంబున.

మ. ఇది మా పెద్దలనాఁటనుండియును మాయింటం దిరంబుండు భ
వ్యదమై దివ్యవిమాన మచ్యుతునితో హా! నీకిడంజాల వం

చుదయామూర్తి రఘూద్వహుండిడిరెయొ దాసుం ద్రోయఁగా. లేక యి
ష్టది యేమొ పెకలింపరాక దిరమయ్యెం బ్రాప్తి లేదేమొకో. ౩౪.

వ. అని మఱియును. ౩౫.

సీ. తరతరంబులనుండి తగికులాను క్రమమునఁ బొంద నున్నట్టి తనకుఁ గాక
వైత్రు పంచుకొని జన్మించి సద్భక్తిమై మెలఁగెడు తనదు తమ్ములకుఁ గాక
పరమోపకారియై పరఁగి ప్రార్థించిన తన కులకర్త పుత్రునకుఁ గాక
తరలిపోయిన యట్టి తమ్ముని ప్రాణమిచ్చిన తన ప్రాణబంధునకుఁ గాక
పరమకరుణా సమగ్రుఁడా పద్మనాభు, డిష్ట కొని పొమ్మటంచు నాకిచ్చె నితని
నక్కటక్కట మిన్ను వడ్డట్టి చోట, నితరులకుఁ బాలుచేసితి నిట్టులోర్తు. ౩౬.

చ. అహరహ ముంద్రిసంధ్యల మహోత్సులు గొల్వ నయోధ్యఁ జూచు న
ష్టిహపర సాధనం బితని నేఁ గొని పోయెద నీశు వేఁడి నా
గృహమున కంచు గ్రుక్కిళులు మ్రింగుచు నువ్విళులూరుచు న్మదిక్
రహిజను నంత సేపయిన రంగఁడు దక్కకపోయె నక్కటా. ౩౭.

ఆ. ప్రాప్తిలేని యప్పుడు పదములకడనున్న, వస్తు వేనిఁ జేతఁ బట్టువడదు
అందరానిపండ్ల కాసించి పొందిన, పగిదిఁ గొంటి నితనిఁ బాయనుంటి. ౩౮.

వ. అని యనేకవిధంబులఁ బరిదేవనంబు సేయుచు రంగనాథు నంతరంగంబునం దిడుకొని
కడుఁదడవు వినుతించి యిట్లనియె. ౩౯.

ఉ. ఏమి యుపేక్షచేసితివి ! హీనకులుండును భ్రాతృఘాతి యం
చేమొ ! మహాపరాధి యని యేమొ ! హరింపఁ బరార్థదారలం
గామమదాదిశత్రువులు గల్గరు నాకుఁ బరాపవాద మే
నేమెయిఁ జేయ స్వప్నమున నేని వచింప నసత్యవాక్యముల్. ౪౦.

వ. అని చింతించు విభీషణునకుఁ బ్రత్యక్షంబై పుండరీకాక్షుం డిట్లనియె. ౪౧.

చ. వివిధగుణైకభూషణ, విభీషణ, వింటివె చూడ నాకు రా
ఘవునకు భేద మింతయును గల్గదు గావున నెన్న సువ్రత
ప్రవరుఁడ వీవు భక్తుఁడవు రక్తుఁడ విట్టి డొకం డొరుండు లే
డవిరళభక్తిసంపదల నస్మదరిత మాదరింపవే, ౪౨.

శా. రక్షోదూషితమైనదేశమున కే రాఁ జాల నిప్పట్లఁ బ్ర
త్యక్షంబై జనకోటి కిచ్చెదను సర్వాభీష్టసంసిద్ధు లీ

వీక్షింపఁ దగు భాస్కరాయతనములం దేపేట నేతెంచి యే
మోక్షం బిచ్చెద నీకు నీధనమునం బోనాడుమీ చింతలన్. ౪౩.

క. శ్రీరంగం బనఁగా నీ, ధారుణి నెగడొందు నిచట దర్శనమాత్రన్
గ్రూరాత్ములకైనం జే, కూరును భుక్తియును ముక్తి గుణగణశరణా. ౪౪.

వ. నీవు నీపురంబునకుం బొమ్ము సుఖంబుండుము నేను నీకు నెప్పుడుం దోడు నీడనై యుండి సర్వాభీష్టసంసిద్ధియుం జేయుచుందు ననిరంగనాథుం డంతర్ధానంబు నొందె. విభీషణుండును వీతశోకుండై లంక కరిగె. ధర్మవర్మయుం గృతకృత్యుండై యచట సప్తప్రాకారసంయుక్తంబును, మహాప్రాసాదసంయుతంబును, నవరత్నవిరాజితంబును, సువర్ణమయంబు నగు నొక్క దివ్యాలయంబు గట్టించి, వివిధాగ్రహారంబు లిచ్చి వేదపారగులగు శ్రోత్రియబ్రాహ్మణుల పూజార్థ మట నిలిపి రంగేశ్వరారాధనంబు గావించుచుండె. అదిమొదలనంతశయనుండు శ్రీరంగశాయియై స్మరణామాత్రంబునఁ బాపుల పాపంబులు దూరంబు జేయుచు నివసించియుండె నని విని శౌనకాదులు సూతుఁ జూచి చంద్రపుష్కరిణీవృత్తాంతంబును రంగనాథమాహాత్మ్యంబునుం జెప్పుమ నిన నతం డిట్లనియె. ౪౫.

ఉ. తలచినమాత్రఁ బాపములఁ దగ్గఁగఁ జేసెడు రంగనాథుఁడా
స్థలమహిమంబు దెల్పుటకుఁ జాలరు శూలిముఖాదిదేవతల్
తెలియఁగఁ జెప్ప వాఁడ ననలే వడియైన న్వచింతు నా
తెలిసినయంత నిక్కముగ దివ్యమునీంద్రులు మీర లల్పులే. ౪౬.

తే. చంద్రపుష్కరిణీజలస్నాన మల్ల, రంగనాయకదర్శనారాధనములు
పూర్వభవసంచితంబగు పుణ్యరాశి, వలనఁ గాని లభింప వెవ్వరికి నైన. ౪౭.

క. పాపాత్ములైనవారికి, నాపట్టున మోక్ష మబ్బు నని చెప్పినచో
నే నాటిఫలము గలిగెడు, నా పుణ్యుల కెలుఁగవశ మి యుల్లమునందున్. ౪౮.

వ. ఏతన్మాహాత్మ్యంబు దేఁటపడ నొక్క యితిహాసంబు గల దాకర్ణింపుడు. ౪౯.

ఉ. నెలకొలఁదుందు మానికము నీతినిదానము ధర్మసేతుఁడన్
జెలఁగెడు సేల సోఁడు మును జేసితపం బతినిష్ఠ కెన్న వే
ల్పులు వరచంద్రపుష్కరిణిపొంత ధరాదు లనేకదానముల్
సలిపి స్థలప్రభావమున సన్నతితోఁ జనె విష్ణులోకమున్. ౫౦.

శా. ఆకాలంబున యజ్ఞవత్సలశుభాఖ్యాతుండు విప్రుండు ది
వ్యాకారుం డతివిజ్ఞుఁడయ్యు నిల దుర్వ్యాపారపారీణుఁడై

వీకన్ దుష్కృతు లాచరింపఁగ జను లీక్షించిపొంక్తేయుఁడై
గాకుండ న్వెలిఁబెట్ట నాతఁ డరిగెం గాంతారమార్గంబులన్. ౫౧.

క. అతనిసతి రూపయౌవన, పతినిరత సురతరతయయి వర్తింపుచుఁ దా
నతుకుబడి యొక్క మాలను, సుతునింగనె వానివలన సుజనాహితునిన్. ౫౨.

వ. అతిక్రూరుండగు నప్పుల్కసపుత్త్రుండు. ౫౩.

చ. పురముల్గాల్చుచు గోపురంబులు గుడుల్ వ్రక్కల్చుచు న్భూతులుం
జెఱుపుల్ ద్రెంచుచుఁ దోటలున్న అఱుచున్ శిష్టాళిఁ దూలించుచుం
దెరువుల్ గొట్టుచుఁ గన్నపెట్టుచును గోధేనువాదులం బెద్దని
ద్దురఁ జెందింపుచు సాధ్వులం జెఱచుచుం దుర్వృత్తిమైవర్తిలున్. ౫౪.

తే. మధ్యమాంసరతుండును మార్గరోధ, కుండు శతలక్షకనకహరుండు పాప
రతుఁడు పరవంచకుండు నస్త్రోపజీవి, బ్రహ్మవిద్వేషణుండు నైపరఁగు వాఁడు. ౫౫.

వ. అన్నరాధముండు నాయకుండై తెఱవకాండ్రును గత్తెఱకాండ్రునుర జేవాటుకాండ్రునుర గన్నగాండ్రును లోనగు గడిదొంగల మూకలం గూర్చుకొని పట్టణంబులం బందెపోటువేయుచుం గొల్లలువెట్టుచు, గన్నపెట్టుచు బాటలంగొట్టుచు మేటిసొమ్ములార్జించుచు జూదంబులాడుచు గలుద్రావుచు వేటలాడుచు గంటఁబడిన వానినెల్ల మంటిపాలు గావించుచు సకలప్రాణిలోకాకాలమృత్యుస్వరూపుండై పాపాత్ముండై ప్రవర్తింపుచుండె నక్కాలంబున. ౫౬.

మ. పుడమిన్ రంగమహాలయంబునను సొమ్ముల్ ద్రవ్యితండంబులై
గడగుంబో యనుకింపదంతి కడువేడ్కం గర్ణపర్వంబు సే
యుడు నమ్మాలఁడు మాలమూకఁగొని చౌర్యోద్యోగ నన్నద్ధుఁడై
నడిచెన్ గాఢతరత్వరంపడు ప్రయాణంబుల్ ప్రవర్తింపఁగన్. ౫౭.

వ. ఇట్లు సర్వసాధనసమేతంబుగాఁ గావేరీమధ్యగంబగు చంద్రపుష్కరిణీతీరంబునకుం జని యటనవరత్నఖచితంబును, హేమజాలవిభూషితంబునగు దివ్యవిమానంబునందు హారకేయూరకిరీటాది నానాలంకారాలంకృతుండగు రంగనాథునింగని తదపహరణేచ్ఛ మనంబునంబొడమి యున్నయదియు గాన మహాత్ముండునుంబలె భక్తియుక్తుండై కనంబడి చంద్రపుష్కరిణీ జలంబులాడి స్వామిని సేవించి జనసమ్మర్దంబుడిగి యర్ధరాత్రేయి యగువఱకుం దొంగిల ననువుపడమి నూరకుండవలయుఁ గానఁ బురాణకాలక్షేపంబు చేయువానివలె నభినయించి యభినయించి కావేరీతలంబునం బండుకొని నిద్రపోయి నయ్యవసరంబున. ౫౮.

శా. ద్యావాపృథ్వ్యవకాశ మింతయును లేదన్నట్టు లుప్పొంగి యా
క్కావేరీనదిముంచి భృత్యసహితుం గప్పాత్ము నచ్చోరుఁ బా
రావారంబును ముట్టఁగొంచు నరిగెం బ్రాణంబులం బాసి వాఁ
డావారిం దనవారిఁ బాయు కొకచో నాగెం గడుం దెట్టగాన్. ౫౯.

వ. అట్టియెడ దేవదూతలు వచ్చి సమాంతంబుగా నతని దివ్యవిమానంబులం బెట్టుకొని దివంబునకుం గొనిపోయిరి. అతఁ డటఁ బెద్దకాలంబుండి సత్యలోకంబునకుం జని సహస్రయుగపర్యంత మచట నిచ్ఛావిహారాదిభోగంబు లనుభవించి వికుంఠంబునకుం బోయి యంతకిబ్బడికాలం బయ్యెడ నధిక విభవంబున నధివసించి తదనంతరంబ ప్రవృద్ధజ్ఞానసంపన్నుండును, ద్వాత్రింశల్లక్షణాన్వితుండును, దేవబ్రాహ్మపూజాతత్పరుండును ధర్మకాముండు నై సోమవంశంబునం బుట్టి సప్తద్వీపసముద్రముద్రిత సర్వసర్వంసహాచక్రైకనాయకుండై విఖ్యాతిం బడసె. అతనిభటులు నతనిమంత్రులై జనియించిరి. జాతిస్మృతియు విష్ణుభక్తియుం గలయతండు రంగస్వామికిఁ బ్రాకారమంటపాదులం గట్టించి పూజించుచుం గొంతకాలంబునకు ముక్తుండై పునరావృత్తిరహితశాశ్వత పరబ్రహ్మపదంబు నొందె నని మఱియు నిట్లనియె. ౬౦.

చ. తొలుత వరాహకల్పమునఁ దోయజమిత్రుఁ డుమాకళత్రునిం
గొలిచి హరిప్రసాదమునకుం దగిపొల్చెను లోకచక్షువై
చలువలఱేఁడునుం దెలిసి సాగు తపంబొనరించి తానునుం
బొలిచెదనంచు నక్కడకుఁ బోయి యతవ్రతుఁడై మెలంగుచున్. ౬౧.

చ. కనకనలాడు నిప్పులను గ్రక్కెడు వేసవిఁ బంచవహ్ని మ
ధ్యనిలిచి కాకి కాల్గదిపి తర్లఁగనీయనివానకారుకో
లొనరని బండఁ బండి హిమమొయ్యనఁజిమ్మెడు సీతువేళ నీ
టను దలబంటి మున్గి ప్రకటంబు తపించె మునీంద్రు లెన్నఁగన్. ౬౨.

వ. ఇట్లధిక నిష్ఠాగరిష్ఠుండై తపం బొనరించుచున్న యంత శ్రీవత్సలాంఛనుండు వాత్సల్యంబునం బొడసూపి వత్సా! వరంబు వేఁడుమనుటయుం బ్రసాదంబని చంద్రుం డత్యంత భక్తిసాంద్రుండై సాష్టాంగ నమస్కారంబుగావించి. ౬౩.

శా. నీవే తల్లివి నీవె తండ్రివి కడుం బ్రేమించు చుట్టంబునున్
నీవే తోడును నీడయున్ గురుఁడును న్నీవే సుమిత్రుండునున్
నీవే దైవము నీవె సర్వమనుచు న్నిన్నెక్కని న్నమ్మితిన్
నీవాఁడం జుమి యెట్లు గాంచెదవొ! రంగేశ భక్తచింతామణీ. ౬౪.

మ. వనమాలీ, వినుమా యింగోలమగుచు న్వర్తించినం బోట్లు గ
ల్గును జుమ్మీ తనునమ్మునమ్మ గనికిం గ్రూరాత్ముఁడై యీ మహా
మునియొప్పంగను జెప్ప నిప్పుడిట నీవుం బోఁడి స్త్రీచాపలం
బునఁ గాదే యిపుడిట్లు నాదు నటనంబుం జూడఁ గా నెంచెదున్. ౯౧

తే. ఎంతచెప్పినవినదు మా కాంతదీని, కీతపస్వికి నిపు డెదఁ బ్రీతి గాఁగ
నాట్య మొనరింపవలసెను నాకుఁ గాన, సాధనంబుల నెల్ల వేసంతరింపు. ౯౨

వ. అనినం దానునుం జూడఁ గుతుకపడువాఁడుగాన జనార్దనుండు విశ్వకర్మ నాహ్వానంబు గావించి వానివలన జాంబూనదమయంబును, నానారత్నోపశోభితంబును, శీతాతపవర్జితంబును, సువిశాలంబునగు నొక్క దివ్యరంగంబు నిర్మాణంబు గావించి, తాను పటకియు, శతానందుండు తాళహస్తుండును, నందికేశ్వరుండు మృదంగకారియు, వాణి వీణాపాణియు, తుంబురనారదు లుపగాయకులును, ఆశ్వినేయులు స్వరజ్ఞులును, హరిహయుండు కాహళియుం గాఁ బరమేశ్వరుండు నర్తకుండై నాట్యంబు గావించుచుండ దాక్షాయణి రంగాధ్యక్షయై శచ్యాదిమహాదేవులు సేవించుచుండ సింహాసనంబునం దధివసించి చూచుచుండె. అయ్యవసరంబున శంకరుండును వివిధంబులగు హస్తపాదవిన్యాసంబులచేతను, భుజదండచలనంబులచేతను, శీర్షోన్నమనాదులచేతను, సమవిషమంబులగు గాత్రయష్టిప్రసారంబులచేతను, విచిత్రభ్రమణంబులచేతను, దశదిగ్విహారంబులచేతను, మనోహరంబులగు నేత్రభంగంబులచేతను, స్వయంకృతగానంబుచేతను, స్వరమూర్ఛాన్వితంబగు షడ్జపంచమయోగంబుచేతను, తాళగానప్రపూరకావధానంబులచేతను, వలయనూపురశింజితంబులచేతను, ముద్రికానిక్వాణంబులచేతను, హారగతాగతరవంబులచేతను, కుండలీకృతఫణిఫణారత్నప్రభాన్వితంబులు మౌళిగంగాజలాన్వితంబులునగు శేఖరీభూతేందుకిరణంబులచేతను సర్వజనమోహనంబు మనోహరంబున దృష్టపూర్వంబునగు నృత్తంబు గావించె. అపుడు హరిపురంధరాదిబృందారకబృందంబును, పర్వతనారదాదిమునికదంబంబును, బ్రహ్మానందభరితంబై ప్రతిమాచయంబుగతిం గనుపట్టె. గిరీంద్రనందనియు నానందకందళితహృదయారవిందయై యిందుధరుని గాఢాలింగనంబు చేసికొని బహూకరించె. అతిరమణీయమగుటం జేసి యెల్లరు నటనివాసంబు గావించిరి. గంగాధరునకు నాట్యరంగమగుటచే నది శ్రీరంగంబను పేరనంకితంబయ్యెనని వెండియును. ౯౩

క. అలశ్రీరంగమునందున, నలరొందెడు జంబుకేశ్వరాహ్వయుఁడు శివుం
డిల నతని చరిత మెల్లను, దెలియఁగ వినుపింతు వినుఁడు ధీనిధులారా. ౯౪

చ. ఘనుఁ డలకశ్యపద్విజ శిఖామణి మెట్టుచు రాజమార్గమం
దున నొకసెట్టిచే మిగులఁ ద్రోపడి “కన్గినగర్వమిట్లగున్
ధనమది లేమి నాకిటులు దారసమయ్యె మదీయజీవనం
బెనయ నిరర్థకం” బనుచు నేఁగెఁ ద్యజింపఁగ రంగభూమికిన్. ౮౫.

తే. చంద్రపుష్కరిణీజలస్నానమొలమిఁ, జేసి కాష్ఠములెన్నియోఁ జేర్చి చిచ్చు
వెట్టి యురుకంగఁ దలఁచినయట్టివేళ, నటకుఁ జనుదెంచె జంబుకమగుచు వజ్రి. ౮౬.

వ. చనుదెంచి దేహపరిత్యాగంబు సేయనున్న కశ్యపునిం గని యిట్లనియె. ౮౭.

చ. మునివర! ప్రాణమేల నిటువోవిడనాడదలంపు సేసి నీ
దనువిధిసృష్టిలోన నరజన్మము శ్రేష్ఠము దానిలోన స
జ్జననము బ్రాహ్మణ్యమందుఁ బురుషత్వము దుర్లభమట్టి నీవు చా
వును మఱి పుట్టువుం గోరఁగఁ బోలునె కో! నరశాకరుండవై. ౮౮.

క. బలవన్మరణము నొందిన, ఖలునికి సమవర్తిపట్టి కాఱియఁ బెట్టున్
గలకాలమంతవాఁడీ, యిల నీచక్షేత్రజన్ములెన్నో నెత్తున్. ౮౯.

క. దేవతలు విప్రులగుటకు, భావంబులఁ గోరుచుంద్రు పరికింపంగా
దేవత్వముకంటెను భూ, దేవత్వము మేలు దానిఁ దిలకింపవొకో. ౯౦.

తే. ధనములేనట్టి పేద నేననుచు వగచి, పెట్టఁ బ్రాణంబు విడుచుట వెఱ్ఱితనము
చచ్చుతఱిఁ గూడఁ గాసైన వచ్చునయ్య, తలఁచిచూచిన నట్టిదం ధనము ధనము. ౯౧.

తే. పట్టరాని వారలకాళ్లు పట్టి ధనము, ప్రోగువట్టుట దుఃఖంబు పొందట దాని
దాచుకొనుటంత దుఃఖమ్ము తప్పిజారి, పోయెనేనియు దుఃఖంబు పోనియదియ. ౯౨.

క. ధనమధికమైన మానిసి, ఘనమదమను రోగమెత్తి కనుగానకిలన్
దనయొడలు దాన తెలియక, జననిందకుఁ బాత్రుఁడగుచుఁ జనుదుర్గతికిన్. ౯౩.

వ. కావున ధనదారాది కామ్యంబులం దగిలి లేని కారణంబు తెచ్చిపెట్టుకొని యాత్మ
హత్యచేసికొని వెనుక నీచక్షేత్రంబులం బుట్టుటకంటెఁ జచ్చి పుట్టని మోక్షంబునొం
దుట మంచిది యని జ్ఞానోపదేశంబు సేయ నంత నతండఖండవైరాగ్యయుతుండై
యతని శతక్రతునిగా నెఱింగి సాష్టాంగదండప్రణామంబు గావించి పూర్వేచ్ఛం
దొలంగఁ ద్రోచి యష్టార్థంబులం బొందె. జంబుకరూపధరుండగు నింద్రుండు నచట
నొక శివలింగంబు ప్రతిష్ఠించి స్వర్గంబునకు నిర్గమించె. అది మొదలా శివుండు జం
బుకేశ్వరుండు నాఁబడు. అతని నర్చించి కాశ్యపాదులు ముక్తిం జెంది రకాలం

బున శ్రీరంగంబు శివక్షేత్రంబై పార్వతీపరమేశ్వర భూతంబును ప్రమథగణరక్షితంబు నైయుండె నట్టి సమయంబున. ౯౪.

మ. హరివంచించి హరింపనెంచి మదిలో నా క్షేత్రముఁ వృద్ధభూ
సురవేషంబునుదాల్చి శంభుఁడెడరై చూపట్టునప్పామనో
హరరంగంబున నున్న గౌరికడకున్ హర్షంబునన్వచ్చి సు
స్వరయుక్తిం బ్రవరంబతించి యొఱఁగెన్ సాష్టాంగపాతంబుగన్. ౯౫.

చ. అటులు నమస్కరింపుచుఁ బ్రియంబులువల్కెడు నమ్మహాత్మునిన్
స్ఫుటకరుణాన్వితోక్తులఁ బ్రమోదితచిత్తునిఁగా నొనర్చి భూ
ర్జటిసతి లెమ్ము భూసురవరంబులుగొమ్ము శుభంబుచేకుర
న్గటకట! యెంతకష్టపడి నాకడకీవు దెంచినాఁడవో. ౯౬.

తే. అనిన నక్కపటాత్ముఁడా హరివచించు, శంకరార్ధాంగివినుము నేత్రాంతుఁడయితి
బుండరీకపురంబుననుండిరాక, దూరగమనంబు సేయుటఁ దొడరె నిద్ర. ౯౭.

చ. ముదుసలివాఁడ డస్సితిని ముంచుకొనెన్ దగ కూర్కు కంటికిన్
నదులకడ న్వనాంతరమునన్ శయనింపఁగరాదు క్రోల్పులుల్
వొదలెడునిందునందునను బ్రోవఁ దలంచితి వే నొసంగుమి
ప్పదమున నిద్రవోదుఁ దనవంకన మెక్కవ వచ్చునంతకున్. ౯౮

ఉ. ఏరును నన్నులేపవల దీవును నీదుమనోహరుండు నీ
వారును లేచునావరకవశ్య మొకానొకచోఁటికేగి రాఁ
దీరెడు నింతమాత్రమగు దీని నొనర్చి యనుగ్రహింపు మీ
తీరుననున్న నన్నుఁ బరదేశనివాసుని జీర్ణవాసునిన్. ౯౯.

చ. అనినఁ గృపాతరంగిత మనోంబుజయై జగదంబ శౌరికి
ట్లను ధరణీసురోత్తమ, మహత్త్వముఁగోరక నన్నునల్ప మి
మ్మననగునయ్య? నావుడతఁడమ్మరొ, నీదయఁగొన్న మాత్ర నే
ఘనుఁడనబ్రహ్మముఖ్యులకుఁ గావలియుండెడులచ్చినాకడన్. ౧౦౦.

వ. నిద్రావశంవదుండనగు నాకు శయనార్థమీరంగస్థలం బొసంగు మింతియచాలు దీన ననంతసుఖంబనుభవించెద. అనిన నాయుమయు నట్లకా! యని రంగంబతని నిద్ర కిడి తానుసపరివారంబుగా నెటయేనియుం జనియెనంత జనార్దనుండును. ౧౦౧.

చ. తలకొక కేలులీల నుపధానముగా నొనరించి యొండుకేల్
నిలువున జానువంటనిడి నీలయు నేలయు లచ్చిగొల్వఁగా

కెలఁకఁగ శంఖచక్రములు శేషునిపై శయనించిరంగ మం
దిరమున రోఁగ నిద్రగొనె నెన్నటికి న్విడకుండునట్లుగన్. ౧౦౨.

వ. అయ్యవసరంబున. ౧౦౩.

చ. హరుఁడు సమాగతుండగుచు నాశ్రమమందుభవానిలేమియుం
బురుషుఁడొకం డటన్నిదురవోవుటయుం గని దివ్యదృష్టిచేఁ
బరఁగ నెఱింగి తానగజనంచితయయ్యె నితండు రంగమం
దిరము వశంబుచేసికొని నిద్రితుఁడయ్యెడు మాయకుండయో. ౧౦౪.

వ. వీనియట్ల నేను నా కమలాలయవంచించి వీని కత్యంతప్రియంబగు పుండరీకపురంబు వశంబుచేసికొనియెద ననివృద్ధబ్రాహ్మణపుంగవుండై పుడంరీకంబున కరిగి విష్ణుపత్నిం గని నీమగండు నిన్నొంటివిడిచి తాను శ్రీరంగంబునం దధివసించె. నీవట కేగి వానిం బిలిచి తోడుకొనిరమ్ము రాకున్న నీ వటనయుండుము. నీ వచ్చుదనుక నే నిచ్చట ననీ కార్యసిద్ధి నభ్యర్థించి జపంబు సేయుచుందునని బోధించి పుచ్చి తానగజాయుక్తంబుగా వశంబుచేసికొని యచ్చోట నధివసించె. రంగనాయకియు రంగంబునకుం జని రంగనాథునిం గూడి రాదయ్యె. అది మొదలు శివక్షేత్రంబగు శ్రీరంగంబు వైష్ణవంబును విష్ణుక్షేత్రంబగు పుండరీకంబు శైవంబునునై భుక్తిముక్తిప్రదంబులయ్యె. ఈ శ్రీరంగమహాత్మ్యంబు వినువారును జదువువారును సర్వాభీష్టంబులం బడయుదు రనంతరం బుత్తమోత్తమంబగు కుంభఘోణక్షేత్రంబుగలదు దాని వృత్తాంతం బెట్టిదనిన.

కుంభఘోణవృత్తాంతము.

శా. శీతాంశుండొకవేళ శాశ్వతఘనశ్రీకాముఁడై లోకవి
ఖ్యాతంబై తగురంగభూమి నధికాహ్లాదంబునన్ మాధవుం
జేతోవీథిఁ దలంచుచుం దపముగిం జేయంగఁ బ్రత్యక్షమై
యాతం డిష్టము వేఁడుమన్న నతఁ డభ్యర్థించె నైశ్వర్యమున్. ౧౦౫.

తే. అంత హరియును మత్స్యకూర్మాదిరూప, ధరుఁడనై నేను ధరణిపైఁ దిరుగు కతన
నాదు విరహంబుసైఁప కయ్యాదిలక్ష్మి, కుంభఘోణమునందు నన్గూర్చినిలిచె. ౧౦౬.

వ. నీవటకుం బోయిన నీ కాదేవి విపులైశ్వర్యంబిడునను ద్విజరాజా క్షేత్రరాజం బిచటి కెంతదూరంబుననుండె దాని మహాత్మ్యం బెట్టిదది చెప్పుమనిన నప్పుండరీకాక్షుండు వెండియు నిట్లనియె. ౧౦౭.

ఉ. కైరవమిత్ర, నీ విపుడు గస్గొనినా నలక్షేత్రమీడకుం
దూరుపుగాఁగ యోజనచతుష్టయమందునఁ గుంభఘోణమన్
భేరునఁ బొల్చు మీరునట వెల్గెడులక్ష్మిసరోవరంబు బం
గారుపయోజకాననము గాపురముండెడు దేవి యచ్చొటన్. ౧౦౯.

క. లక్ష్మీసరోవరంబది, లక్ష్మీతపోమహిమవలన లక్షింపఁగనై
లక్ష్మీసంవర్ధనమున, లక్ష్మి నాశకరమగుచు లలిఁదనరారున్. ౧౧౦.

తే. మున్ను మంగళదేవత పుడమియందుఁ, దనగుగంగాది సర్వతీర్థములు తెచ్చి
చేసె నా సరోవరమందు జేసినట్టిఁ, స్నానసంధ్యాదికక్రియల్ స్వర్గమిచ్చు. ౧౧౧.

ఆ. కుంభఘోణమందుఁ గోరికమెయి నెవ్వఁ, డైన మూఁడునాఁడులాగ నేని
వాఁడు భూతసంప్లవంబగునందాక, బ్రహ్మలోకమందుఁ బరఁగుచుండు. ౧౧౨.

వ. అన్యక్షేత్రంబులఁ జేసినపాపంబు పుణ్యక్షేత్రంబులయందును, పుణ్యక్షేత్రంబులఁ జేసినపాపంబు వారాణసియందును, వారాణసియందుఁ జేసినపాపంబు కుంభఘోణంబునందును, కుంభఘోణంబునం జేసినపాపంబు కుంభఘోణంబునందును నశియించు. అచ్చటఁ గుంభేశ్వరుండు సర్వార్థప్రదుండైయుండు నీ వచ్చటికరుగుమని యామంత్రణంబుచేసి విష్ణుం డంతర్ధానంబు నొందె. సుధాంశుండు నా చెప్పినచొప్పునం జేసి సిద్ధివడసె. సురగురుం డచటఁ దపంబుగావించి మృతసంజీవినీవిద్యంబడసె. మంగళ బుధరాహుకేతువులును, ఇంద్రాది బృందారకులును, హరిశ్చంద్రాది రాజేంద్రులును, తత్ప్రదేశంబున నిష్టార్థంబులం గొనిరి, ఈ చెప్పినతీర్థంబులెల్లఁ గావేరీప్రభావంబునం బ్రసిద్ధంబులయ్యె. ఆసహ్యసాగరాంతంబుగా నక్కావేరి తులామాసంబునందు స్నానమొనర్చినవారికి మోక్షం బిచ్చుచుండు. అందు మూలస్థానంబగు బ్రహ్మకుండంబునందును, కనకాసంగమంబునందును, కపిలాసంగమంబునందును, హేమావతీసంగమంబునందును, త్రిమకూటంబునందును, గజారణ్యంబునందును, చంద్రపుష్కరిణీతీరంబునందును, గౌరీమయూరసంజ్ఞికంబగు కుంభఘోణంబునందును, తులాస్నానంబు విశేషఫలప్రదంబు. అచ్ఛోదంబును, మానసంబును, బదరీవనతీర్థంబును, నర్మదయు, యమునయు, సరస్వతియు, విశాలయు, జాహ్నవియు, గండకియు, చంద్రభాగయు, తాపినియు, గోదావరియు, కృష్ణవేణియు, పయోష్ణియు, సరయువును, తుంగభద్రయు, మఱియు నెల్లతీర్థంబులును దులామాసంబునం దక్కావేరిం జేరియుండు. అపుడు కావేరిస్నాతలకుఁ గామధేను కల్పకచింతామణీ తుల్యయగు. తులాస్నాయిగాని

వాని జన్మంబు సూర్యుండులేని గగనంబువలెను జంద్రుండులేని రాత్రింబలెను నిరర్థకం బని మఱియును. ౧౧౩.

తే. మధ్యదేశీయ మృగరాజమధ్యయొకత, సహ్యపర్వతమందు వాసంబుచేసి తులనురవిసేరఁ గావేరి నెలదినములు, భక్తిస్నానంబుచేసి కైవల్యమందె. ౧౧౪.

తే. తొల్లి నాఘాఖ్యుఁడును బ్రాణవల్లభయున, వద్యయును గుంభఘోణానవద్యభూమి సహ్యజానదిఁ దులయందు స్నానమాడి, యుభవుకడనిల్చిరోగి గణాధ్యక్షులగుచు.

వ. పిమ్మట మధ్యార్జునేశ్వర ప్రకీర్తితంబును సర్వపాపహరంబునగు మధ్యార్జునక్షేత్రంబు గలదు. తన్మహాత్వంబు సెప్పెద నాకర్ణింపుడు. ౧౧౬

మధ్యార్జునక్షేత్రమహాత్వము.

తే. కాశికేదారములకంటె ఘనతరంబ, యగుచుఁ దలకొత్తు నల్లమధ్యార్జునంబ నంగనవసరమిటలేదు సాంగముగను, బరఁగుకథవిన్న మీకు మీరరయనగును. ౧౧౭.

తే. దేవలోకాళనుతుఁడును దేవమాని, గణనుతుండు దిగీశాగ్రగణ్యుఁ డగుచు నధికవైభవ మేర్పడ నల్లస్వర్గ, మందు మఘవంతుఁ డలరెడు నవసరమున. ౧౧౮.

వ. మహాబలపరాక్రమసంపన్నుండగు, వృత్రాసురుం డఖిలసేనాసమేతుండై దిగ్విజయం బునకై బయలు వెడలి. ౧౧౯.

సీ. ఇంద్రలోకముఁజేరి యింద్రుని నోడించి యగ్నిలోకముఁ బోయి యగ్నిఁగెలిచి యమలోకమునకేగి యముని వినిర్జించి నిరృతిలోకముగని నిరృతినెడిచి వరుణలోకముఁజని వరుణునిఁ గెరలించి పవనలోకముఁజేరి పవనుఁద్రోలి ధనదలోకముఁజూచి ధనదునిఁదూలించి రుద్రలోకముఁబొంది రుద్రుఁగలసి మరియుఁ బ్రహ్మవిష్ణ్వాదులఁ దిరిగిగెలిచి, తనరనీరేడుజగములు తన వశంబు గాఁగఁ గొనిదివిజేంద్రుండు గండుమిగిలె, ననుచు నచటికి వెండియు నరుగుదెంచి.

వ. అమరావతీ పురద్వారంబు ముట్టడించి లగ్గలువట్టుచుండె నది యంతయునుం గని మునిగణంబు మఘవంతుని చెంతకరిగి త్రిశిరస్కానుజుండు వృత్రాసురుండు వెండి యుం గండుమిగిలి త్రిశూలధరుండును గ్రోధరక్తాంతలోచనుండును యుద్ధసన్నద్ధుం డునై వచ్చి పురద్వారంబున నపరభాస్కరుండునుంబలె నిలిచియుండె. అని విను పింప నతండును గ్రోధనుదుర్ముఖుండై యైరావణంబధిష్ఠించి ద్వాత్రింశత్కోటిగుణిత దేవతావారపరివృతుండై కదలిపోయి లోకకంటకుండగు వానినిం గనియెనిట్లయె.

సీ. పటుతాళఘనరవార్భటిఁ బ్రతిఘటియింప జెక్కులుఁ జెక్కులు నొక్కినొక్కి
కొండపైఁ బైనుండి కొండగూలినపోల్కి బొమ్మునుఁ బొమ్మును గ్రమ్మిక్రమ్మి
పెనవెట్టివేయున శ్వేటపగ్గంబనఁ గాళ్లనుంగాళ్లను గట్టికట్టి
దండిజోదులగు దెలొండొంటఁ బడినట్లు ముక్కులుఁ ముక్కులు పొడిచిపొడిచి
తెగకసవ్యాపసవ్యముల్ దిరిగితిరిగి, పైకిఁగ్రిందికిఁ బేరెము ల్వారిపారి
జట్టిమల్లులగతిఁ బోరెఁ బిట్టలపుడు, మాటిమాటికి శాఖ్వలు చెవుల్ దూటుగట్ట. ౧౩౫.

క. ఈరీతిని ఘోరంబుగఁ, బోరుచు నాకాశమందుఁ బోఁబోనవి కా
వేరీ సాగరసంగము, జేరంగావచ్చెనొడలు జెమరింపంగన్. ౧౩౬.

వ. ఆ సమయంబున గృధ్రపాతఘాతంబున ఛిద్రీభూతశరీరంబై టిట్టిభంబు కావేరీ సింధు సంగమంబున బడిరయోఁ బడునప్పుడు శిరంబు శూలప్రాయంబగు నొక్కవృక్షశాఖాగ్రంబునం దగులుకొని నిలిచియుండె. ఆటిట్టిభంబును దత్ప్రభావంబునంజేసి స్వర్గం బనుభవించి వెనుక నాదేశంబునఁ జిత్రకేతుండను రాజై జన్మించె. పూర్వజన్మ స్మృతి గల యా చిత్రకేతుండును నా క్షేత్రంబున కరుదెంచి వృక్షాగ్ర సముపస్థితంబగు పూర్వదేహశీర్షం బాకర్షించి తత్తీర్థంబులంగలిపి సర్వదేహపతనంబునంజేసి రాజదేహంబు తోడన స్వర్గంబునకు నిర్గమించి సుఖంబుండెనని వెండియును. ౧౩౭.

తే. పలుకుచేటికి వేయు నాభవ్యసింధు, సంగమంబున దేహవిసర్జనంబు
సలుపువారికి స్వశరీరకలితమైన, స్వర్గసౌఖ్యమబ్బెడు నాదివాకరముగ. ౧౩౮.

వ. ఇంద్రాది దిక్పాలకులును బ్రహ్మాదిదేవతలును, పార్వత్యాదిదేవులును, ఆశంఖముఖీ తీర్థస్నానప్రభావంబున నిష్టార్థంబులంబొందిరి. అచటి స్నానదానాదులు శతకోటి గుణితఫలప్రదంబులు. ౧౩౯.

క. ఎవ్వఁడు కన్యాదానం, బవ్వరతీర్థంబునందు నాయ్యనకిడునో
యవ్వాఁడు కులముదుర్గతి, కవ్వలఁబోఁబనిచి నిలుచు నజునిపదమునన్. ౧౪౦.

సీ. అటనున్నయిసుకలా లన్నియు నెన్నంగ శంభులింగంబులై సొరుమీఱు
నటనున్నబ్రాహ్మణు లందఱు నెన్నంగ సిద్ధమునీంద్రులై చెలఁగుచుందు
రటనున్నఫలశాఖు లన్నియు నెన్నంగ విబుధాగ్రగణ్యులై వెలయుచుందు
నటనున్నములుచెట్టు లన్నియు నెన్నంగ రాక్షసవీరులై రమణకెక్కు
అచటనున్నట్టి క్రిమికీటకాదులెల్ల, నెన్న స్వర్గనివాసులకంటె నధిక
మగుచుఁ జెలఁగు నాతీర్థమహత్వమెన్న, హరిహరాదులకైన శక్యంబుగాదు. ౧౪౧

క. పాపులకేనియు మోక్షం, బేపారెడు నచట నాడిరే ననుచో ని
ష్పాపులకుఁ గలుగుఫలమది, యీ పాటిది యనఁగవశమె యెవ్వరికైనన్. ౧౪౨.

చ. అనివచియించిన న్విని మహాముసులెంతయు సంతసించి సూ
తునిఁగని సహ్యజామహిమతోఁ గల సర్వకథావిశేషముల్
ఘనుఁడవు నీకతంబునను గాఢ వినంగలిగెన్ మనంబులుం
దనిసె ఫలంబదేమి వినినన్ ? వినురీతియు నెట్లుచెప్పుమా. ౧౪౩.

వ. అనిన సూతుండు పురాణశ్రవణఫలం బిట్లని చెప్పందొడంగె. ౧౪౪.

మ. కమలాంశన్ జనియించి భూతలమునం గావేరినాఁబొల్చు నా
విమలద్వీపవతిం దలంచినఁ దగన్వీక్షించిన న్సృష్టినన్
గమలంబాడినఁ బాపరాసులడఁగుం గామ్యార్థముల్ దీరుఁ బు
ణ్యము చేకూరుఁ ద్రివిష్టపంబు దొరకు న్మోక్షంబునుం గల్గెడున్. ౧౪౫.

క. ఏతాదృగ్విధమహిమన్, ఖ్యాతిం బొలుపొందినట్టి కావేరికథన్
ఏతతి నెవ్వఁడు వినినను, భూతలమున వాఁడు భుక్తిముక్తులనొందున్. ౧౪౬.

సీ. శ్రవణంబుసేసెడు జనులు వేఁకువలేచి స్నానసంధ్యాదులు చక్కఁబెట్టి
కుసుమక తమలంబు వడ ముకపనకరా ద్యంగ సంచనంబు నాచరింప
కాక్షేపణంబులు భ్రూక్షేపణంబులు చిత్తచాంచల్యంబు జేసికొనక
యధికప్రలాపంబు లాచరింపకచాల భక్తినెమ్మనమునఁ బాదుకొలిపి
తగిన పౌరాణికుని వేఁడి దరికిఁదెచ్చి, యున్నతాసనమందుఁ గూర్చుండఁబెట్టి
సత్పురాణంబు శ్రవణంబు సలిపిరేని, భుక్తిముక్తులు గొందురా పుణ్యులిలను. ౧౪౭.

క. ఈ నియమంబులు జేయఁగ, లేనని శ్రవణంబది మొదలే విడనాడం
గా నొప్పదెట్లులైనం, గానీ ! సత్కథలువినుట ఘనతరమకదా. ౧౪౮.

వ. ఈ కావేరీ మాహాత్మ్యంబు. ౧౪౯.

మ. శితకంఠుం డెఱిఁగించె మున్నగజకున్ శీతాద్రిపై యామె స
న్మతితోఁబల్కె వసిష్ఠమౌని కతఁడు న్వాక్రుచ్చె నాశక్తికా
గతుఁడాతండును నాపరాశరునకుం గల్పించె నాతండు స
న్నుతుఁడై వ్యాసున కొప్పఁజెప్పె నతఁడున్ బోధించె నాకిమ్ములన్. ౧౫౦.

క. మున్నే పరాశరమునిచేఁ, బన్నుగ విన్నట్టి కుంభభవుఁ డెఱిఁగింపం
గన్నట్ల వినియె షణ్ముఖుఁ, డన్నగమున నీనదీమహత్వము పేర్మిన్. ౧౫౧.